RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 356 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, ఏప్రిల్, 3, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## మాకు తాకట్టు పెట్టండి.. మీకు రుణాలు ఇస్తాం..!?

ప్రభుత్వ స్థలాలకు గ్రామీణ బ్యాంకులో రుణాలు ? - ప్రైవేటు బ్యాంకులను సైతం వదలని కేటుగాళ్లు ప్రభుత్వ స్థలము 200 గజాలు రిజిస్ట్రేషన్ 500 గజాలా ! - రిజిస్ట్రేషన్ మారే కొద్ది ప్రైవేటు భూములు? - సామాన్యుడికి ఒక న్యాయం ప్రభుత్వ ఉద్యోగికి మరో న్యాయమా? - ప్రభుత్వం భూములు కబ్జా జరిగితే పట్టించుకునే వారు లేరా!? - కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి స్వాహా వెనక ఫోర్త్ ఎస్టేటా..?

12లో..

## వక్ఫ్ బిల్లు అతిపెద్ద సంస్కరణ: అమిత్ షా



న్యూఢిల్లీ,ఏప్రిల్ 02:వక్ఫ్ బిల్లుకు మెజారిటీ వర్గాల మద్దతు ఉందని.. వక్ఫ్ బిల్ల అంశంపై విపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నాయని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. వక్ఫ్ బిల్లుపై మైనార్టీల్లో అపోహలు సృష్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. వక్ఫ్ బిల్లు అతిపెద్ద సంస్కరణ అని ఆయన పేర్కొన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగబద్ధమే అని చెప్పారు. కొన్ని పార్టీలు మైనార్టీలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నాయని దుయ్యబట్టారు. తెలంగాణ, హరియాణా, యూపి వంటి అనేక రాష్ట్రాల్లో వక్ఫ్ భూములపై కేసులు ఉన్నాయని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను ప్రార్థన, ధార్మిక కార్యక్రమాలకు వినియోగిస్తే.. ఎలాంటి ఇబ్బంది లేదు కానీ.. అక్రమాలకు ఉపయోగిస్తేనే.. చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వక్ఫ్ ఆస్తులను అడ్డుపెట్టుకొని కొందరు వందల కోట్లు సంపాదిస్తున్నారని అన్నారు. వక్ఫ్ ఉన్నది పేద ముస్లింల కోసమని.. దొంగల కోసం కాదని పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లు ముస్లింలకు మేలు చేసేదే తప్ప కీడు చేసేది కాదని అన్నారు. ఈ బిల్లులో ముస్లిమేతరులకు చోటు లేదని.. వక్ఫ్ ఆస్తుల సక్రమ వినియోగానికి తోడ్పడుతుందని.. వక్ఫ్‌లో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తుందని స్పష్టం చేశారు.

### బీసీల డిమాండ్లపై

## మీరు దిగైనా రావాలి.. లేదా దిగైనా పోవాలి

### ఢిల్లీ బీసీ గర్జనలో మోడీ సర్కార్‌ను నిలదీసిన సీయం రేవంత్



న్యూఢిల్లీ,ఏప్రిల్ 02:బీసీ రిజర్వేషన్లపైతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన గళాన్ని ఢిల్లీ గడ్డపై వినిపించారు. బీసీ గర్జన నిప్పు రవ్వల రగిలి దేశం మొత్తం వ్యాపిస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు ఢిల్లీ గద్దమీద ఎలా ఉంటారో మేము చూస్తామని మోడీప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. బీసీల డిమాండ్లకు మీరైనా దిగి రావాలి లేదా దిగైన పోవాలి అంటూ అల్టిమేట్ జారీ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఢిల్లీలో బీసీ గర్జన జరిగింది. ఇందులో కాంగ్రెస్ తో పాటు పలు ప్రతిపక్ష పార్టీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించినా... ఎన్నో చట్టాలను ప్రధాని మోడీ ప్రజల మీద రుద్దారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు అందరు మద్దతు తెలుపుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు సీఎం రేవంత్ రెడ్డి. బలహీనవర్గాల రిజర్వేషన్లు పెంచితే.. మీకు వచ్చిన బాధ ఏంటి? అంటే మోడీ ప్రభుత్వాన్ని నిలదీశారు సీఎం రేవంత్ రెడ్డి. అటు బండి సంజయ్ పై కూడా తీవ్ర విమర్శలు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. బండి సంజయ్ బీసీల కోసం ప్రాణాలు ఇస్తానని అంటున్నాడు.. తమకు ప్రాణాలు వద్దు రిజర్వేషన్లు పెంచితే చాలు అంటూ కౌంటర్ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. ఢిల్లీ గద్దే దిగి మీరు మా గల్లీలోకి రావాల్సిందే అంటూ హెచ్చరించారు. బీసీలకు న్యాయం చేస్తే ప్రధాని నరేంద్ర మోడీని సన్మానిస్తామని కూడా తెలిపారు.



### ఇరకాటంలో

## కర్ణాటక సీఎం..

### ముడా కేసులో ఈడీ పిటిషన్..!

**బెంగళూరు,ఏప్రిల్ 02:**ముడా కుంభకోణం కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు చుక్కెదురైంది. ఈ కేసులో సిద్ధరామయ్య నిర్దోషి అంటూ లోకాయుక్త ఇచ్చిన నివేదికను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తోసిపుచ్చింది. లోకాయుక్త పోలీసుల దర్యాప్తు నివేదికను ఈడీ సవాల్ చేసింది. లోకాయుక్త నివేదికను కొట్టివేయాలంటూ ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

## వక్ఫ్ సవరణ బిల్లుకు ముస్లిం మహిళల మద్దతు


న్యూఢిల్లీ,ఏప్రిల్ 02:దేశ వ్యాప్తంగా వక్ఫ్ సవరణ బిల్ల చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ బిల్లుకు కొందరు మద్దతిస్తుండగా మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. వక్ఫ్ సవరణ బిల్లకు జెడియు, టిడిపి, జెడిఎస్ వంటి పార్టీల మద్దతు ఇచ్చాయి. ప్రతిపక్ష కూటమి బిల్లుకు వ్యతిరేకించింది. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని కాంగ్రెస్ అభివర్ణించింది. బిల్లును వ్యతిరేకిస్తామని ఎస్పీ చెబుతోంది. ఇలాంటి తరుణంలో తీవ్ర నిరసనల మధ్య కేంద్రప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది.కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు బిల్లును ప్రవేశపెట్టి, ఇది ఆస్తికి సంబంధించిన విషయమని అన్నారు. మేము బిల్లును విశాల దృక్పథంతో ప్రవేశపెట్టాము. ఈ బిల్లు మత వ్యవస్థలో జోక్యం చేసుకోదని అన్నారు. ఇదిలా ఉంటే.. ఢిల్లీ, భోపాల్ లోని ముస్లిం మహిళలు వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇచ్చారు. 'మోడీ జీ మీరు పోరాడండి.. మేము మీతోనే ఉన్నాము' అంటూ నినదించారు.ప్రతిపక్షాల నిరసన మధ్య ఢిల్లీ, మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ నుంచి భిన్నమైన మద్దతు లభించింది. ఇక్కడ ముస్లిం మహిళలు వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతుగా ముందుకు వచ్చారు. భోపాల్‌లో పెద్ద సంఖ్యలో ముస్లిం మహిళలు ప్రధాని మోడీకి మద్దతుగా ప్లకార్డులు పట్టుకుని నినదించారు. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. 'మోడీజీ మీ రు పోరాడండి మేము మీతోనే ఉన్నాము' అని మహిళలు నినాదాలు చేశారు.

### 24 గంటల పాటు అన్ని

## పనులు నిలిపి వేయండి

### హెచ్సీయూ భూముల వివాదం - సర్కార్‌కు హైకోర్ట్ షాక్..!

హైదరాబాద్,ఏప్రిల్,2,తెలంగాణ పత్రిక: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్ట్ షాక్ ఇచ్చింది. రేపటి వరకు హెచ్సీయూ సమీపంలోని కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిలో చెట్లు కొట్టివేయరాదని ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చర్చ నడుస్తున్న ఈ భూమి వివాదంపై వాటా ఫౌండేషన్ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది. ఈ భూమిలో ప్రభుత్వ వేలాన్ని నిలిపివేయాలని, వన్యప్రా ణులకు ఆవాసమైన ఆ స్థలాన్ని జాతీయ పార్కుగా ప్రకటించాలని ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది.



### బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై

## కేసీఆర్ సన్నాహక సమావేశం



**హైదరాబాద్,ఏప్రిల్,2,తెలంగాణ పత్రిక:** భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై ఆపార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమవేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలతో బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్ రావు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కె. ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నేతలు కూడా హాజరయ్యారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేష్ బిగాల గుప్త, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు అశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.




## ఖద్దర్ చొక్కాకి.. సర్కారే తలొంచాల్సిందేనా..!?

- అమ్మవారి జాతరలో కాకి చొక్కాలు ఆధిపత్యం..?
- జాతరలో ప్రైవేటు భూముల్లో పన్నులు వసూలు చేసిన వైనం..!
- మీడియా లెక్కలు అడిగితే తగ్గేదిలే అంటూ సమాధానం..!
- చోద్యం చూస్తున్న ఆలయ ఈవో సూర్య ప్రకాష్..?

12లో..

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గరీబ్ కళ్యాణ్ అన్న యోజన

# పథకం ద్వారా ఉచిత బియ్యం పంపిణి

### -బీజేపి మండల పార్టీ అధ్యక్షులు వినయ్ గౌడ్




నల్లబెల్లి ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక) కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రతి పేదవాడికి కడుపు నింపే విధంగా కేంద్ర ప్రభుత్వ సహకారాలతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పతకంలో భాగంగా ప్రతి ఒక్క వ్యక్తికి 5 కిలోల బియ్యం కేంద్రప్రభుత్వం ఇస్తుందని బీజేపీ నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అన్నారు.గత ఐదు సంవత్సరాల నుండి పేద మధ్యతరగతి ప్రజలకు ఉచిత రేషన్ ఇస్తున్నటువంటి భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి రేషన్ షాప్ దగ్గర పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతు...తెలంగాణ రాష్ట్రంలో ఒక వింత రాజకీయం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని గత ఐదు సంవత్సరాలుగా ఉచితంగా బియ్యం నరేంద్ర మోడీ ఇస్తుంటే ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం ఒక్క కిలో కి 40 రూపాయలు వెచ్చించి ప్రజలకు అందిస్తున్నా నరేంద్ర మోడీ ఫోటో పెట్టకపోవడం కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే ఫోటోను మాత్రమే పెట్టడం బాధాకరం అన్నారు.ఇప్పటికైనా ప్రజలకు అర్థమయ్యే రీతిలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించాలి తప్ప అధికారం ఉంది కదా అని చెప్పి ప్రజలను మభ్య పెట్టడం కరెక్ట్ కాదన్నారు.రాబోయే రోజుల్లో అన్ని గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తున్న ప్రతి పథకంలో నరేంద్ర మోడీ గారి ఫోటో రాష్ట్ర ప్రభుత్వం,అధికారలు కేటాయించకపోతే భారతీయ జనతా పార్టీ మండల శాఖ ద్వారా అన్ని రేషన్ షాపుల ముందు ఫోటోలు నరేంద్ర మోడీ గారి పెడతామని హేచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,పార్టీ మండల నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు,వల్లే పార్వతలు,పెరుమాండ్ల కోటి,ఈర్ల నాగరాజు, నాగిరెడ్డి రాజిరెడ్డి,గుగులోతు తిరుపతి,ఊటుకూరి చిరంజీవి,భూక్యా మైభూ,మర్రి నాగరాజు,కొనుకటి సుధాకర్,మురికి మనోహర్,బత్తిని కుమారస్వామి,కక్కెర్ల సమ్మయ్య,బోట్ల ప్రతాప్, కొండ్ల రమేష్,బానోతు వెంకన్న,నాగపూరి సాగర్,నల్లబెల్లి మేఘం,కౌడగాని రాజేందర్, నవీన్,యువ మోర్చా నాయకులు సుధాగాని ప్రమోద్,తిమ్మాపురం శివ,భూక్యా బీమ్ సింగ్,దికొండ సునీల్,శ్రీకాంత్,వినయ్,భరత్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



నర్సంపేట ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక) నర్సంపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుండి పేద మధ్యతరగతి ప్రజలకు ఉచిత రేషన్ ఇస్తున్నటువంటి భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ కి రేషన్ షాప్ దగ్గర పాలాభిషేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసినారు అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఈ రేషన్ బియ్యం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద వస్తున్నట్టు లబ్ధిదారులకు వివరించి అక్కడ ఉన్న కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని క్లుప్తంగా వివరించే బోర్డును ప్రజలందరూ వీక్షించే విధంగా రేషన్ షాప్ ముందు అమర్చడం జరిగింది .అనంతరం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ప్రతి సంవత్సరం తెలంగాణకు 10,000 కోట్ల రూపాయలు ఖర్చు కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని రాష్ట్రంలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఐదు కిలోల బియ్యం చొప్పున ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కిలోకి మాత్రమే ఖర్చు భరిస్తుందని అంతేకాక రైతుల వద్ద నుండి సేకరించే బియ్యానికి, బియ్యం నింపడానికి సంచులకి, సంచులను కట్టే తాడుకి, రవాణాకి, కూలీలకి కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందని ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీతో సహా కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది అలాంటప్పుడు రేషన్ బియ్యం మొత్తం మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా చెప్పుకుంటారు అని ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని అన్నారు కాంగ్రెస్ పార్టీకి ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే అర్హులైన నిరుపేదలందరికీ వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ఆ తర్వాతనే రేషన్ షాపుల యొక్క ప్రారంభోత్సవాలుగాని ఇంకా ఇతర కార్యక్రమాలు అయినా చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.బుధవారం రోజు నర్సంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఉన్నటువంటి 182 రేషన్ షాపుల్లో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి సహాయాన్ని క్లుప్తంగా తెలిపే బోర్డ్లను అమర్చాలని పౌర సరఫరాల శాఖ అధికారులను డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి , ఓబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు , జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ ,నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ , దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ , నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ , ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్ , నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్ , జిల్లా కౌన్సిల్ మెంబర్స్ బుద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి , గంగిడి మహేందర్ రెడ్డి , పొదిల్ల రామచందర్ జల్లి మధు , జిల్లా నాయకులు ఆబోతు రాజు యాదవ్ ,కొంపల్లి రాజు, ముఖిడే ప్రభాకర్, మహిళా మోర్చ నాయకురాలు సూత్రపు సరిత , మార్త సంధ్యారాణి, యువ మోర్చ జిల్లా నాయకులు అచ్చ దయాకర్ , కొంకిస విగ్నేష్ గౌడ్ , దుగ్యల సమయ్య, జిల్లా ఎస్టీ మోర్చ నాయకులు బానోతు రాజేందర్ బానోత్ రమేష్ , నర్సంపేట పట్టణ నాయకులు ఠాకూర్ విజయ సింగ్ , కందికొండ శ్రీనివాస్, కాసుల నాగేంద్రబాబు, సామల ప్రవీణ్ కుమార్ , చిలువేరు అన్వేష్ , పురాని దేవేందర్ , కొండ బత్తుల క్రాంతికుమార్ ,చేను నరేష్, చొప్పరి రాజేష్, తౌట%శీ% నిశాంత్, వరంగంటి రాజ్ కుమార్ వివిధ మోర్చాల నాయకులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలి

### - హౌసింగ్ ఎండీ గౌతమ్- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై వీసీ ద్వారా సమీక్ష-హాజరైన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్




సిరిసిల్ల, ఏప్రిల్ 02,(తెలంగాణ పత్రిక)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన నిర్మించాలని హౌసింగ్ ఎండి గౌతమ్ ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆయా మండలాలు, మున్సిపాలిటీలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులతో హౌసింగ్ ఎండీ గౌతమ్ బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా సమీకృత కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఎండీ గౌతం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇండ్లు నిర్మించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూపకల్పన చేసిందని తెలిపారు. అర్హులైన వారందరూ పథకాన్ని నిర్ణీత గడువులోగా సద్వినియోగం చేసుకొని ఇండ్లు నిర్మించుకునేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల్లో ఇంతవరకు ఎన్ని దరఖాస్తులను అప్రూవ్ చేశారు ? ఎన్ని ఇండ్లు గ్రౌండ్ చేశారు? ఎన్ని ఇండ్లు ఎన్ని నిర్మాణాలు పూర్తయ్యాయి అని ఆరా తీశారు. బేస్ మెంట్ వరకు నిర్మాణంలో ముందంజలో ఉన్న ఖమ్మం, సూర్యాపేట ఇతర జిల్లాల అదనపు కలెక్టర్లు, ఎంపీడీవోలతో సమీక్షించారు. వేగంగా బేస్మెంట్ వరకు ఇండ్ల నిర్మాణాలు ఎలా పూర్తి చేశారు? దానికి అమలు చేసిన ప్రణాళిక ఏంటో అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ వరకు పూర్తయిన ఇండ్లకు త్వరలోనే మొదటి దశ డబ్బులు చెల్లిస్తామని వెల్లడించారు. పూర్తిగా ఇండ్ల నిర్మాణానికి డబ్బులు లేని మహిళా సంఘాల బాధ్యులకు సంబంధిత మహిళా సంఘాల నుంచి రుణాలు ఇప్పించాలని సూచించారు. ఇండ్ల నిర్మాణంలో ఏ ఇబ్బందులు ఎదురవుతున్నాయో ఆరా తీశారు. త్వరలోనే నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మాణాలను చేపట్టనున్నామని వెల్లడించారు. అర్హులైన వారందరూ ప్రభుత్వం నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం ఇండ్లను నిర్మించుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ఫోటోలను ఎప్పటికప్పుడు అప్లికేషన్లు అప్డేట్ చేయాలని హౌసింగ్ ఎండీ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద 12 మండలాల్లోని 12 గ్రామాలు, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 8 వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపట్టారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద జిల్లా వ్యాప్తంగా ఒక వెయ్యి 23 ఇండ్లు నిర్మాణానికి ఆమోదించగా, నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయనికలెక్టర్ వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పీడీ శంకర్ డి ఈ ఖాజా ముజఫరుద్దీన్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు పట్టం కట్టింది..తెలంగాణ కాంగ్రెస్ పార్టీ

### -బీసీ రిజర్వేషన్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే-యావత్ బీసీ సమాజం తరపున కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు-బీజేపీ నాయకులు బీసీల వైపా..అగ్రవర్ణాల వైపా?-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 2 (తెలంగాణ పత్రిక): తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని నెరవేర్చినటువంటి కాంగ్రెస్ పార్టీ...బీసీల దశాబ్దాల కల అయిన బీసీ రిజర్వేషన్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు యావత్ తెలంగాణ బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. బీసీల పక్షపాతి అని, దేశ ప్రధాని పీఎం నరేంద్ర మోదీ కూడా బీసీ అని బీజేపీ నాయకులు గొప్పగా చెప్పుకుంటున్నారని, మరి ఇప్పుడు తెలంగాణలో బీజేపీ నాయకులు బీసీల వైపు ఉంటారో..అగ్రవర్ణాల వైపు ఉంటారో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, ఎవరి పక్షాన నిలబడి పోరాడుతారోనని తెలంగాణ సమాజమంతా గమనిస్తుందని చెప్పారు. పేదల వైపు ఉండి న్యాయం చేస్తారా లేక పెత్తందార్ల వైపు మొగ్గు చూపుతారా చెప్పాలని ప్రశ్నించారు. దేశంలో కులగణన చేపడతామని చెప్పి మూడు సార్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ ఆ హామీని నెరవేర్చకుండా కనీసం కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేయని దుస్థితిలో ఉన్నారన్నారు. రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీర్మానం చేయడం హర్షణీయమన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసిన బిల్లును పార్లమెంటులో కూడా ఆమోదం తెలపాల్సిన బాధ్యత బీజేపీపై ఉందన్నారు. రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదని, ఇది బీసీల హక్కు అని, పార్లమెంటు మీద ఒత్తిడి పెంచి 42 శాతం బీసీ రిజర్వేషన్లకు ఆమోదం పొందేలా పోరాడాలని అన్ని పార్టీల, సంఘాల నాయకులకు మహేందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# ఏప్రిల్ 4న జరిగే బార్ అసోసియేషన్ ఎన్నికలలో పనిచేసే న్యాయవాదులను ఎన్నుకోవాలి

### ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి పిలుపు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 02: ఏప్రిల్ 4న జరిగే భువనగిరి చౌటుప్పల్ ఆలేరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం పనిచేసే న్యాయవాదులను ఎన్నుకోవాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు ) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి కోరారు.రామన్నపేట,యాదగిరి గుట్ట, లో ఏకగ్రీవం చేసినందుకు ధన్యవాదాలు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏలాంటి ప్రలోభాలకు గురికాకుండా న్యాయవాదుల సమస్యలపై పనిచేసే వారిని ఎన్నుకోవాలని ఆయన కోరారు.బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎన్నుకాబోయే వారు న్యాయవాదులు,వివిధ కోర్టులలో ఉన్నా సమస్యల పైన ఆందోళన చేసి,పని చేసే చిత్తశుద్ధి కలిగిన వారిని ఎన్నుకోవాలని ఆయన కోరారు.న్యాయవాదుల రక్షణ బోర్డు ఏర్పాటు, జిల్లాలోని వివిధ కోట్లలో సొంత భావనాలు లేక క్లైంట్లు న్యాయవాదులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వివిధ కోర్టులలో ఖాళీగా ఉన్న ఉద్యోగుల పోస్టుల భర్తీకై,2019 తర్వాత కొత్తగా ఎన్రోల్ అయిన న్యాయవాదుల వేల సంఖ్యలో ఉన్నారని వీరికి హెల్త్ కార్డులు ఇప్పటివరకు ఇవ్వలేదు,న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పాటుపడడం లేదని,ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తెలంగాణ బార్ కౌన్సిల్ కు అధిక నిధులు సాధించే దిశగా ఎన్నుకోబడ్డ బార్ అసోసియేషన్ కమిటీలు పనిచేయాలని ఆ విధంగా ఆలోచించి డబ్బు,మద్యం, ప్రలోభాలకు గురికాకుండా న్యాయవాదుల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం కోసం పనిచేసే అభ్యర్థులను ఎన్నుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువా సోమయ్య తడక మోహన్, పాల్వంచ జగతయ్య,బోల్లెపల్లి కుమార్,సీసా శ్రీనివాస్,చింతల రాజశేఖర్ రెడ్డి,కోశాధికారి బొడ్డు కిషన్,ఎండి నేహాల్,తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

# సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించింది

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక): బుధవారం సంగెం మండలంలోని గవిచర్ల గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. అంతకుముందు మహిళలు ఎమ్మెల్యే కి కోలాటం, డబ్బు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ హయంలో ఆహారభద్ర చట్టాన్ని తీసుకోవచ్చి పేదల ఆకలి తీర్చే ప్రయత్నం చేశామన్నారు. సన్న బియ్యం పథకమును తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, మంత్రివర్గానికి పరకాల నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరూపరుస్తూ గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుతూ, పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తున్నాయని, ఎన్నికలు వచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని, ఇప్పటికే సన్న వడ్లకు 500 రూ బోనస్, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గత పది సంవత్సరాల బి ఆర్ఎస్ పాలనలో భారీ అప్పులు చేసిందని, పేదల కడుపు నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ నెల నాలుగో తేదీన పరకాల పట్టణ కేంద్రంలోని లలిత కన్వెన్షన్ హాల్లో నిర్వహించే మెగా జాబ్ మేళాను పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

## వేంసూరులో ఉచిత

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం



వేంసూరు, ఏప్రిల్ 02, (తెలంగాణ పత్రిక):వేంసూరు మేజర్ గ్రామంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు బుధవారం ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నాం అన్నారు. అందులో భాగంగా ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది అని తెలిపారు. రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వారు అన్నారు. ఈ పథక ఫలాలు ప్రతి అర్హత గల కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలవ్వాలని, బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని అధికారులను ఆదేశించారు. ఈ పథకం విజయవంతంగా అమలుకావడానికి ప్రజలు భాగస్వామ్యం కావాలని వారు కోరారు. అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, భట్టి, తుమ్మల, పొంగులేటి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి ఎఎంసి వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్ప రెడ్డి, వేంసూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు పుచ్చాకాయల సోమిరెడ్డి, మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాట వెనక్కి తీసుకోవాలి:సిపిఎం



పాలకుర్తి ఏప్రిల్ 2(తెలంగాణ పత్రిక):సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని యూనివర్సిటీలో పోలీసు నిర్బంధాన్ని నిలిపివేయాలని అక్రమంగా విద్యార్థి నేతల పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు.బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాట వెనికి తీసుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని. అప్రజాస్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న యూనివర్సిటీ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ పోలీసులు లాఠీచార్జి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడిప్పుడే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, సామాజిక తరగతుల నుండి పేద మధ్యతరగతి విద్యార్థులు యూనివర్సిటీలో విద్యను అభ్యసించేందుకు వెళు తున్న క్రమంలో విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసేందుకు ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించే కుట్రలో భాగంగా ఈ చర్యలకుపాల్పడు తుందన్నారు. ఈ ప్రభుత్వ విధానాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ భూములను అమ్మాలని అనోలిచిత నిర్ణయం వెనక్కి తీసుకొని యూనివర్సిటీ భూముల్లో ఉన్న బుల్డోజర్లు, జెసిబిలను బయటికి పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, గ్రామ నాయకులు పనికర రాజు, నక్క రమేష్, కొంకటి బుచ్చయ్య, సిఐటియు నాయకులు ఏనుగతల వెంకన్న, తోట రాజు, పెండ్లి భాస్కర్, రాచర్ల రాజు, ఏ నాగరాజు, జి కరీం, ఏ సందీప్, ఎండి మైబు, ఎండి అబ్బాస్, ఏ కుమార్,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## సుంకాల యుద్ధం బలహీన పడుతున్న అమెరికా ఆధిపత్యం

ప్రపంచం మీద పెత్తనం చెలాయిస్తున్న శక్తులు తమ ప్రచార దిశను మార్చుకున్నట్టుంది. నిన్నటిదాకా అంతర్జాతీయ వాణిజ్యం మీద ఏ దేశమూ ఎటువంటి ఆంక్షలూ విధించకూడదని, ఆంక్షలు లేని వాణిజ్యం భాగస్వాము లందరికీ ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. ఇప్పుడు తమ తమ దేశాల ప్రయోజనాలను రక్షించుకోవడమే ప్రధానంగా మారినట్టు కనిపిస్తోంది. దానితోబాటు పాత కాలపు వలసాధిపత్య భావాలను కూడా మళ్ళీ ప్రకటిస్తున్నారు. ఈ ప్రపంచాన్ని శాసించే హక్కు తమకే ఉందన్నట్టు ప్రవర్తిస్తున్నారు. అమెరికా వివిధ దేశాలతో జరిపే వాణిజ్యంలో ఆ దేశాల నుండి దిగుమతి చేసుకునే సరుకులే ఎక్కువ. అమెరికా నుండి ఆ దేశాలకు జరిగే ఎగుమతులు తక్కువ. ఇప్పుడు ట్రంప్ అటువంటి దేశాల నుండి వచ్చే దిగుమతులపై అధిక సుంకాలను విధిస్తున్నాడు. ఈ చర్యల్లో ఆర్థిక హేతుబద్ధత కన్నా ప్రజలను ఆకట్టుకోవడమే ప్రధానంగా కనిపిస్తోంది. గతంలో అమెరికా చాలా ఉదారంగా ఇతర దేశాల ఎడల వ్యవహరించినట్టు, దానివలన ఆ దేశాలన్నీ ప్రయోజనాలు పొందినట్టు, ఇప్పుడు అమెరికా తన స్వంత దేశపు పరిశ్రమల రక్షణకు, తన స్వంత కార్మికుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడానికి సుంకాల పెంపు తప్పదన్నట్టు ఈ నాటకం నడుస్తోంది. పెట్టుబడి ఎప్పుడూ రంగులు మారుస్తూనే వుంటుంది. నయా ఉదారవాద శకం ప్రపంచం మీద తన విధానాలను రుద్దడానికి ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్ వంటి సంస్థలను సాధనాలుగా వాడుకోవడంతో ఆవిష్కరించబడింది. ప్రపంచంలో ఎక్కడెక్కడ చౌకగా కార్మికుల శ్రమను కొల్లగొట్టవచ్చో, అక్కడికల్లా ప్రపంచ పెట్టుబడి తరలిపోయింది. ఎక్కడ సహజ వనరులు చౌకగా దొరుకుతాయో అక్కడ వాటిని చేజిక్కించుకుంది. ఒకదాని వెంట మరొకటిగా దేశాలు ఈ నయా ఉదారవాద పెత్తనానికి లొంగిపోయాయి. పోటీ ప్రపంచం అనే పేరుతో తమ తమ దేశాల ఆర్థిక వ్యవస్థల మీద తమకున్న నియంత్రణను విడిచిపెట్టి, తమ పాలనా విధానాలను తామే రూపొందించుకునే హక్కును సైతం గాలికొదిలేశాయి. దిగుమతుల మీద ఆంక్షలు ఎప్పుడైతే సడలించడం జరిగిందో అప్పుడు ఆ యా దేశాల్లోకి పెద్దపెట్టున సరుకులు వచ్చిపడడం మొదలైంది. దాని వలన దేశీయ పరిశ్రమలు దెబ్బ తిన్నాయి. ఈ విధానాలకు లోబడి వ్యవహరించడానికి నిరాకరించిన చైనా వ్యూహాత్మకంగా తన స్వంత శక్తి సామర్థ్యాలను పెంచుకోవడం మీద కేంద్రీకరించింది. ప్రపంచ మార్కెట్‌లో పోటీ పడగల సామర్థ్యాన్ని పెంచుకుంది. చాలామంది ఆర్థిక వ్యాఖ్యాతలు చైనా బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందన్న వాస్తవాన్ని గుర్తిస్తున్నారు కాని అలా ఎదగడానికి కారణం చైనా నయా ఉదారవాద విధానాల చట్రంలో ఇమిడేందుకు తిరస్కరించి తన స్వంత విధానాలను అమలు చేయడమేనన్న వాస్తవాన్ని మాత్రం గుర్తించరు. ప్రస్తుతం జి-7 దేశాలు నమోదు చేస్తున్న ఆర్థిక వృద్ధిరేటు కన్నా ఎక్కువ వృద్ధిరేటుతో ఉన్న దేశాలు బ్రిక్స్ కూటమిలో భాగస్వాములుగా ఉన్నాయి. అమెరికా అగ్ర స్థానం క్రమంగా చేజారుతోంది. అందుకే దిక్కు తోచని స్థితిలో పడి గతంలో తాను ప్రవేశపెట్టిన స్వేచ్ఛా వాణిజ్య సూత్రాలను ఇప్పుడు తానే ఉల్లంఘిస్తోంది. అంతర్జాతీయ పెట్టుబడి ప్రయోజనాల గురించి మాట్లాడుతూ వచ్చిన అమెరికా ఇప్పుడు 'జాతీయ ప్రయోజనాల' గురించి మాట్లాడుతోంది. ఎంత గొప్పగా జాతీయ ప్రయోజనాల గురించి మాట్లాడినా, అదనంగా విధించిన సుంకాల వలన అమెరికాకు దిగుమతి అయ్యే సరుకుల ధరలు పెరుగుతాయి. దానివలన అమెరికన్ పౌరులు ఎక్కువ సొమ్ము వెచ్చించాల్సి వస్తుంది. ఇంకో పక్క ఈ కొత్త సుంకాలపై అంతర్జాతీయ పెట్టుబడి ఏ విధంగా ప్రతిస్పందిస్తుందో, ఆ యా దేశాలు అమెరికాతో తమ వాణిజ్య సంబంధాలను ఏ విధంగా మార్చుకుంటారో చూడాలి. దీని పర్యవసానాలను అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఏ విధంగా స్వీకరిస్తుందో అదీ చూడాలి. వాణిజ్య సంబంధాలలో పెరుగుతున్న అనిశ్చిత పరిస్థితులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన ఉత్పత్తి, సరఫరా చెయిన్లను ఏ విధంగా దెబ్బ తీస్తాయో అది కూడా పరిశీలించాలి. ప్రస్తుతం అమెరికా, భారత్‌ల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు రానున్న కాలంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలపై ఏ విధమైన ప్రభావాన్ని చూపుతాయో చూడాలి. భారతదేశానికి, అమెరికాకు నడుమ 125 బిలియన్ల డాలర్ల (12,500 కోట్ల డాలర్లు లేదా రూ.10, 79,500 కోట్లు) వాణిజ్యం సాగుతోంది. అమెరికాకు భారతదేశం ఎగుమతి చేసే సరుకులపై విధించే సగటు సుంకం ఇప్పుడు 2.8 శాతం ఉంది. అదే అమెరికా భారతదేశానికి ఎగుమతి చేసే సరుకుల మీద సగటు సుంకం 7.7 శాతం ఉంది. ఇప్పుడు అమెరికా కూడా భారతదేశం నుండి ఎగుమతి అయ్యే సరుకుల మీద 7.7 శాతానికి సుంకాన్ని పెంచనుంది. దీని వలన వివిధ రంగాలలో వివిధ రకాలుగా ప్రభావం పడుతుంది. ట్రంప్ కోరుతున్నట్టు అమెరికా నుండి మనకు దిగుమతి చేసుకునే సరుకులపై మనం సుంకాన్ని గనుక తగ్గిస్తే అప్పుడు అక్కడి నుండి ఎక్కువగా దిగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులు భారతీయ మార్కెట్ లో చౌకగా లభిస్తాయి. మన స్వదేశీ వ్యవసాయ ఉత్పత్తులకు రేట్లు ఇంకా తగ్గిపోతాయి. అదే మనదేశం నుండి ఎగుమతి అయే సరుకులపై అమెరికా ఎక్కువ సుంకాన్ని విధిస్తే ఇక్కడి నుండి మనం పంపే ఆటో విడి భాగాలు, మాంసం తదితర ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తులు, వజ్రాలు, బంగారు ఆభరణాలు, రసాయనాలు, ఔషధాలు వంటివి మరింత ఖరీదౌతాయి. అప్పుడు వాటికి అమెరికాలో డిమాండ్ తగ్గుతుంది. ఒక తాజా అధ్యయనం ప్రకారం మన దేశం నుండి ఎగుమతి చేసే ప్రాసెస్డ్ ఫుడ్ మీద సుంకం 32.37 శాతం పెరుగుతుంది. అదే విధంగా ఆటో విడి భాగాల మీద 23.10 శాతం, వజ్రాలు, ఆభరణాల మీద 13.32 శాతం, రసాయనాలు, ఔషధాల మీద 8.63 శాతం పెరుగుతుంది. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వస్తువుల మీద, లెదర్, పేపర్, గ్లాస్, ప్లాస్టిక్ వస్తువుల మీద, జౌళి, దుస్తుల మీద, యంత్రాల మీద, కంప్యూటర్ తయారీలో ఉపయోగించే ఖనిజాల మీద, వివిధ రకాల లోహాల మీద సుంకాలు పెరుగుతాయి. సుంకాలు పెరిగితే మనం ఎగుమతి చేసే సరుకుల ధరలు పెరుగుతాయి. దాని ఫలితంగా మన ఎగుమతులు తగ్గవచ్చు. మరోపక్క అమెరికా తాను భారతదేశానికి ఎగుమతి చేసే వ్యవసాయోత్పత్తుల మీద విధిస్తున్న సుంకాన్ని తగ్గించాలని పట్టుబడుతోంది. ప్రస్తుతం ఇండియా నుండి అమెరికాకు ఎగుమతి అయే వ్యవసాయోత్పత్తుల మీద అక్కడ 5.3 శాతం సుంకం పడుతోంది. అదే అమెరికా నుండి ఇండియాకు వచ్చే వ్యవసాయోత్పత్తుల మీద 37.7 శాతం సుంకం విధిస్తున్నాం. ఇప్పుడు గనుక అమెరికా కోరిన విధంగా అక్కడి నుండి వచ్చే దిగుమతులమీద సుంకాన్ని 5.3 శాతానికి తగ్గిస్తే అది మన భారతీయ రైతుల పాలిట వినాశనకరంగా మారుతుంది. అమెరికా తన వ్యవసాయ రంగానికి భారీగా సబ్సిడీలు ఇస్తోంది. అక్కడి అగ్రో-ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోని గుత్తాధిపతులు ఆ సబ్సిడీలను ఉపయోగించుకుని భారతీయ మార్కెట్లను తేలికగా ఆక్రమిస్తారు. దాని ఫలితంగా ఇక్కడ ఉన్న చిన్న చిన్న రైతులు, చిన్న ఉత్పత్తిదారులు చితికిపోతారు. ఇప్పటికే వినిమయ సరుకుల ఉత్పత్తి రంగంలో దిగుమతుల దాడి ఫలితంగా దేశీయ పరిశ్రమలు దారుణంగా దెబ్బ తినిపోయాయి. ఇకపైన రైతుల పరిస్థితీ అలాగే అవుతుంది.

## హెచ్ సి యు భూములను

# కార్పొరేట్ సంస్థలకు ఇవ్వద్దు

### విద్యార్థి సంఘాలు సిపిఎం నాయకులు అక్రమ అరెస్టులకు నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



కొత్తగూడెం టౌన్ మార్చి 02( తెలంగాణ పత్రిక) హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన నాలుగు వందల ఎకరాల భూమిని వేలం ప్రక్రియ చేపట్టి కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పొద్దని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ డిమాండ్ చేశారు.విద్యార్థి సంఘాలు మరియు సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వేలంపాట వేసి భూములు అమ్మడం వలన పర్యావరణం దెబ్బతిని జీవవైవిధ్యం నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ఆ భూమి పరిరక్షణ కోసం విద్యార్థులు ఆందోళన చేస్తుంటే ఆందోళన చేస్తున్న విద్యార్థులను వారికి మద్దతుగా నిలిచిన సిపిఎం నాయకులను ప్రభుత్వం నిరంకుశంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచిందని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏడవ గ్యారెంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉంటుందని చెప్పారని ఆందోళన చేస్తున్న విద్యార్థులు రాజకీయ పార్టీల నాయకులను అరెస్టు చేయడమేనా ఏడో గ్యారెంటీ అని అన్నారు. ప్రభుత్వం హెచ్ సి యు భూములపై కన్నేసిందని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పే కుట్రలు చేస్తుందని విమర్శించారు. 50 ఏళ్ల క్రితమే ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీకి ఆ భూములు కేటాయించిందని గతంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం కూడా ప్రైవేటు వ్యక్తులకు ఆ భూమిని అప్పజెప్పలనే ప్రయత్నం చేసిందని తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దాని రద్దు చేశాయని తిరిగి అదే భూమిని హెచ్ సి డి కేటాయించారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వేలం ప్రక్రియ ద్వారా ఆ భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పలనే ప్రయత్నం చేస్తుందని ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. వేలం ప్రక్రియ ద్వారా సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మాలని ప్రభుత్వ విధానాలను వెనక్కి తీసుకోవాలని విద్యార్థుల పోరాటానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణ కొరకు విద్యార్థులు చేస్తున్న పోరాటానికి భవిష్యత్తులో సిపిఎం అండగా ఉంటుందని అరెస్టులు నిర్బంధాల ద్వారా ఉద్యమాన్ని అణిచివేయలేరని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయకులు డి వీరన్న సందుకూరి లక్ష్మి కే సత్య విజయగిరి శ్రీను రామ్ చరణ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి చెక్కులు

# పంపిణీ చేసిన - ఎమ్మెల్యే రోహిత్ రావు



నార్సింగి ఏప్రిల్ 02 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలంలో బుదవారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పర్యటించారు.అనంతరము మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం స్థానిక తహశీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో నిర్వహించిన మండలం లో ఏడుగురు లబ్ధిదారుల కళ్యాణ లక్ష్మి శాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఆగం అయిన రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం గాడిలో పెట్టిందని అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు పరుస్తూ ప్రజా పాలనను కొనసాగిస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యంగా పేదలు కూడా నాణ్యమైన భోజనం అందించాలన్న సంకల్పం తో రేషన్ దుకాణాలలో కార్డు దారులకు సన్న బియ్యం సరఫరా చేస్తుందని, ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా మొదలు పెట్టామని తెలిపారు. గురువారం మండలంలోని వల్లూరు గ్రామంలో సన్న బియ్యం సరఫరా కార్యక్రమం తో మండల వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని అన్నారు. భవిష్యత్తు లో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు.జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ కాంగ్రెస్ నాయకుల తో పాటు ప్రస్తుతం శంకటంపేట మండలంలో ఉన్న కాసులాపూర్ గ్రామాన్ని నార్సింగి మండలంలో కలపాలని, మండలం లో అద్దె భవనాలలో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్,సర్వేయర్ శ్రీకాంత్,మాజీ టెలికాం బోర్డు సభ్యుడు అంచనూరి రాజేష్, మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి,పార్టీ గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా, ఎమ్ఎస్ఎస్ఓ నాయకుడు చందూ యాదవ్, మాజీ సర్పంచ్ తాళ్ళ కృష్ణా గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రుక్మొద్దిన్, బాలాజీ, లక్ష్మి నరసింహులు, శ్రీరామ్ భరత్, యెమికే రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షులుగా బండారీ సదయ్య నియామకం



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,2 (తెలంగాణ పత్రిక): . ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య రాష్ట్ర వై చైర్మన్ నత్తి కొర్నేల్ గారాల ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ రాజు మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులుగా బండారి సదయ్య కు నియామక పత్రం అందించారు.. బండారి సదయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించినట్టేటువంటి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ ప్రభుత్వం మంత్రివర్గానికి మాదిగ ప్రజలు రుణపడి ఉంటారని ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎస్సి వర్గీకరణ అమలుపరిచే విధంగా చర్యలు తీసుకొని అమలుపరుస్తారని విజ్ఞప్తి చేస్తున్నాం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశంలోని 33 రాష్ట్రాలు కేంద్ర ప్రాంత ప్రాంతాలు ఎస్సీ వర్గీకరణ కమిషన్ ఏసి పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తారని లేని పక్షంలో కేంద్రంపై దశలవారీగా ఉద్యమాలు చేసి వారికి మాదిగ లా అంటే ఏంటో చూపిస్తామని తెలిపారు నా ఎన్నికకు సహకరించిన దెబ్బేట రమేష్. మంగళపల్లి శ్రీను.బండారి అశోక్ బండారి శంకర్ బండారి వేణు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రయాణికులకు ఓఆర్ఎస్ పంపిణీ



కల్లూరు, ఏప్రిల్ 02, (తెలంగాణ పత్రిక):వేసవిలో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు కల్లూరు నూతన బస్టాండ్ లో ప్రభుత్వ అధికారి నవ్య కాంత్ ఆధ్వర్యంలో ఓ ఆర్ ఎస్ పాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులకు స్వాగతం కలిగించేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఓ ఆర్ ఎస్ పాకెట్లు నిత్యం అందుబాటులో ఉంటాయని అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బకు గురి అయినట్లయితే బస్టాండ్లో నిత్యం అందుబాటులో ఉండే ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉపయోగించుకుని ఉపశమనం పొందాలని ఆయన సూచించారు. ప్రతిరోజు మూడు నెలలపాటు ప్రయాణికులకు ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ బస్టాండ్ లో దాతల సహకారంతో ఏర్పాటు చేసినట్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రాంతీయ వైద్యాధికారి నవ్యకాంత్ మాట్లాడుతూ కల్లూరు బస్టాండ్ నందు గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంటాయని, ప్రతి ఒక్కరూ వీటిని ఉపయోగించుకొని వేసవిలో వడదెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి, ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్, విబిపో కిన్నెర ఆనందరావు, కంట్రోలర్స్ యంగల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన పాపన్న సర్దార్ పాపన్నకు ఘన నివాళులు. అర్పించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన నాయకుడు సర్దార్ పాపన్న అని బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం లక్ష్మీదేవి పల్లి.మండల పరిధిలోని కారుకొండ సమీపంలో ఉన్న సర్దార్ పాపన్న విగ్రహాన్ని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలను ఏకంచేసి, తనకున్న కొద్దిపాటి సైన్యంతో,ఆయుధ సంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి, బడుగు బల హీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. పాపన్న ఆశయాలను సాధించాలని ఆయన పిలుపు నిచ్చారు. బహు జనులకు రాజ్యధికారం సాధించిన నాడే ఆయనకు మనం ఇచ్చే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల చెరువు శ్రీనివాస్, జల్లారపు శ్రీనివాసరావు, సతీష్, సంపత్, సాగర్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, సాంబ, శ్రీను, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు,సనపా కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి



కామారెడ్డి, ఏప్రిల్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డిజిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అధ్యక్షతన జిల్లాలో గల ఎస్సీ సంఘాల నాయకులు ,బిసి వివిద విద్యార్థి సంఘాల ప్రతినిదులు తో భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి మరియు మాజీ ఉపప్రధానమంత్రి డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి మహోత్సవాల ఏర్పాటుకు సంబంధించి సన్నాహక సమావేశం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం హాల్, కామారెడ్డి నందు నిర్వహించడం జరిగినది . ఈ సమావేశంలో జయంతి ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన కార్యక్రమాలు, ఏర్పాట్లు, అధికారిక సమన్వయం, అలాగే ఎస్సీ సంఘాల భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించడం జరిగినది .కావున, జిల్లాలోని అన్ని ఎస్సీ సంఘాల నాయకులు,బిసి మరియు వివిద విద్యార్థి సంఘాల ప్రతినిదులు జయంతి మహోత్సవాల కు హాజరై ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించగలరు అని ఈ పత్రిక ప్రకటన ద్వారా ఆశిష్ సాంగ్వన్ జిల్లా మేజిస్ట్రేట్, కామారెడ్డి తెలియజేశారు .

## బియ్యం పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాంత్ రావు



గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 2,(తెలంగాణ పత్రిక): తెలంగాణ ప్రభుత్వం భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, సాహసోపేత నిర్ణయమని టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు అన్నారు. బుధవారం ఆర్అండ్ ఆర్ కాలనీ కిష్టాపూర్, జాలిగామ గ్రామాలలో ఆయన సన్న బియ్యం పంపిణి పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి,గోపాల్ రావు,తీగుల్ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు,ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా,మామిడి కృష్ణ, బుచ్చిరెడ్డి,రాజలింగం గౌడ్,జానీ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంత రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, జాలిగామా గ్రామ అధ్యక్షులు నాయకం శ్రీనివాస్,ఆర్ అండ్ ఆర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయని శ్రీనివాస్,జయాల వేణుగోపాల్,నాయిని లింగం, సంజనమైన అశోక్,అరికల స్వామి, అరికల కనకయ్య,శివంది కరుణాకర్,కూరాకుల శ్రీకాంత్, గౌరపు స్వామి,కొపిరాల భూమిరెడ్డి,నాయన స్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

## నగరంలో కత్తిపోట్ల కలకలం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్:-2 నిజామాబాద్ నగరంలోని ఆరవ టౌన్ పరిధిలో కత్తిపోట్లు జరిగాయి. బుధవారం సాయంత్రం నగరంలోని బోధన్ రోడ్ లో గల నిజాం సాగర్ కెనాల్ కట్ట ప్రాంతంలో షేక్ గౌస్ అనే వ్యక్తిపై ముగ్గురు యువకులు కత్తులతో దాడి చేశారు. పాత కక్షల నేపథ్యంలో యువకుడి పై కత్తితో దాడి చేయగా మూడు చోట్ల కత్తిపోట్లు దిగాయి. ఈ ఘటనలో షేక్ గౌస్ పేగులు బయటకు వచ్చాయి. హుటాహుటిన గౌస్ ను నిజామాబాద్ జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. కూలి పని చేసే చోట యువకులకు మధ్య విభేదాలు ఉండగా అవి కక్షలకు దారితీసాయి. ఈ మేరకు అరవ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. రంజాన్ పండగ నాటి నుంచి నిజామాబాద్ నగరంలో ప్రతిరోజు కత్తుల స్వైర విహారం కొనసాగుతోంది. ఇప్పటికీ రెండు పోలీస్ స్టేషన్లో పరిధిలో కేసులు నమోదయ్యాయి.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

డోర్నకల్ ఏప్రిల్ 02(తెలంగాణ పత్రిక) డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్ డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ రాంచందర్ నాయక్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోనే పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదల కోసం పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేస్తూ అందులో భాగంగా రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా,పంటల భీమా పథకాలకు రైతన్నలు అందుకుంటున్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి, మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నింగికెగిసిన కడవెండి ఉద్యమ తార...!!



పాలకుర్తి/దేవరుప్పుల, ఏప్రిల్02(తెలంగాణ పత్రిక): దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందన గుమ్మడివెల్లి రేణుక ఛత్తీస్ ఘడ్ లో జరిగిన పోలీస్ ల ఎన్ కౌంటర్ లో (మావోయిస్టు రేణుక) మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు , జనశాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి రేణుక స్వగ్రామమైన కడవెండి కి వెల్లి ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులార్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు..!! ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ... ఈ గడ్డ గొప్ప పోరాటాలకు అడ్డ..!ఈ ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉంది.తెలంగాణ మలి దశ ఉద్యమం లో కడవెండి గ్రామం చాలా కీలకం,చాకలి ఐలమ్మ దొడ్డి కొమరయ్య,నల్లా నరసింహులు,ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డి,షేక్ బందగీ,టాను నాయక్ ,ఫైళ్ళవెంకటరమణ,పెద్ది యాదగిరి ,నేటి గుమ్మడి వెల్లి రేణుక తో సహా చరిత్రలో చెప్పుకో దగ్గ ఉద్యమ నాయకులకు పేరుగాంచిన నేల ఈ కడవెండి ఉద్యమ గడ్డ అని చరిత్రను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు, దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , కడవెండి గ్రామ ముఖ్య నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూపాలపల్లి కలెక్టరేట్ లో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ ,2 (తెలంగాణ పత్రిక ) బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి కలెక్టరేట్ లోని ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటం వద్ద ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి, నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కులం, మతం, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని ఎమ్మెల్యే చెప్పారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..



తల్లాడ, ఏప్రిల్ 02, (తెలంగాణ పత్రిక):తల్లాడ పట్టణంలో పోలీస్ స్టేషన్ పక్క గల రైతు వేదిక ప్రాంగణంలో బుధవారం రూ. 2,302,666 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ తల్లాడ మండల లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, ఆరు గ్యారెంటీ ల హామీల లో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం మరియు గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు ప్రవేశపెట్టిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పడం జరిగింది. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు ఉపాధి పరంగా ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ లబ్ధిదారులు మరియు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఇల్లందు పట్టణ మరియు మండల కోఆర్డినేటర్ గా ఏడవల్లి క్రిష్ణ

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణం లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన జై బాపు,జై భీమ్, జై స%శీ%విధాన్,లో భాగంగా పిసిసి ఆదేశాల మేరకు.కోరం కనకయ్య అధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎడవల్లి క్రిష్ణ. విచ్చేసి.కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు, భారతదేశంలో బిజెపి ప్రభుత్వం రాజన్న రాజ్యాన్ని నిర్మాలి%శీ%చే విధంగా తీసుకుంటా విధానాన్ని ఖండిస్తున్నామని బిజెపి ప్రభుత్వం కులాల మధ్య మతాల మధ్య వర్గ విభేదాలు రేపుతూ భారత రాజ్యాంగ ని అపహేళన చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తెలియజేశారు యొక్క కార్యక్రమంలో ఎమ్మెల్యే, కోరం కనకయ్య గారు టి జి ఐ డి సి,మువ్వా విజయ్ బాబు.ఇల్లందు పట్టణ మరియు మండల కోఆర్డినేటర్ ఎడవల్లిక్రిష్ణ..మరియు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రేపు జరుగు ఏఐఎస్ఎఫ్ చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకోవాలి- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్.


కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ పట్టణ కేంద్రంలో ఏ ఐ ఎస్ ఎఫ్ ముఖ్య కార్యకర్త సమావేశం చంద్రరాజేశ్వరరావు భవన్ లో నిర్వహించాడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి అజిత్ పాల్గొని మాట్లాడుతూ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సంబంధించిన 400 ఎకరాల భూమి వేళాన్ని నిలిపివేయాలని, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రేపు జరుగు చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమించుకుని వేలం వేసేందుకు సిద్ధమైందని. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారుల దాహం తీర్చేందుకే భూముల అమ్మకానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుంది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూమిని ఎరగా చూపి ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు తాకట్టుపెట్టే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అయన అన్నారు, యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా భూములనే కొల్లగొట్టేందుకు సిద్ధమైతే భవిష్యత్తులో యూనివర్సిటీలో ఉనికి ప్రమాదకరంగా మారుతుందని అన్నారు. ప్రభుత్వాల నుండి ఎదురయ్యే ప్రమాదకర పరిస్థితిలను గమనించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు భవిష్యత్తులో ప్రయోగశాలలకు అవసరమైన భూములు చేజారిపోతే భవిష్యత్ తరాల విద్యార్థులకు యూనివర్సిటీ ఉనికికి ప్రమాదమని, న్యాయబద్ధంగా భూముల రక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కి అక్రమ అరెస్టులకు పాల్పడుతుంది.




కెసిఆర్ ను తల పించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది. ఇలాంటి నియంతృత్వ విధానాలను కొనసాగించి విద్యార్థులని అని కూడా చూడకుండా పోలీసులతో దుశ్చర్యాలను కొనసాగిస్తుంది. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టును అఖిల భారత విద్యార్థి సమైక్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి పోలీసులు వెనకకు వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. భూముల అమ్మకాన్ని విరమించుకోవాలి. లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వంశి హెచ్చరిస్తున్నామని అన్నారు, కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సుజన్, నాయకులు నితిన్ రెడ్డి,సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం.సబ్ రిజిస్ట్రేషన్. ఆఫీసులో రిజిస్ట్రేషన్ కో రేటు

## - అవినీతి మయంగా సబ్ రిజిస్టర్ ఆఫీస్.- సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది.- సిబ్బందిని డాక్యుమెంట్ రైటర్లను, ఏజెంట్లను పెట్టుకుని దందా.- అడిగినంత ఇస్తే. కానీ ఇల్లు ఇండ్ల స్థలాలు రిజిస్ట్రేషన్. ఎల్ఆర్ఎస్ ప్లాట్లు కావడం లేదు




కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం . చుంచుపల్లి మండల పరిధిలో. భద్రాద్రి జిల్లా( కొత్తగూడెం) సబ్ రిజిస్టర్ కార్యాలయంలో. అవినీతి దందా కొనసాగుతుంది. రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలు తుంది.డాక్యుమెంట్ రైటర్ లనే ఏజెంట్లుగా పెట్టుకొని ఒక్కొక్క రిజిస్ట్రేషన్ ఒక్కొక్క రేటు, నిర్ణయించి దందా చేస్తున్న సబ్ రిజిస్టర్ ఈ దందా చేయడం ఏమిటి అని నిలదీసిన విలేకరులకు మీ ఇష్టం వచ్చినట్టు రాసుకోండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న సబ్ రిజిస్టర్. ఏదో ఒక సాకు చూపుతూ. ఇబ్బందికు గురి చేస్తున్నారు. జిల్లా అయితేనే. పదివేల నుంచి 40 వేల వరకు వసూలు చేస్తున్నారు. అదే పెద్ద రిజిస్ట్రేషన్ అయితే. లక్ష పైనే దండుకుంటున్నారని సమాచారం రిజిస్ట్రేషన్ ఫీజు తో పాటు. సిబ్బంది వాటా ముట్ట చెబితేనే. రిజిస్ట్రేషన్ పని పూర్తవుతుంది, సబ్ రిజిస్టర్ కార్యాలయం అధికారులు పని తీ రూ ఎప్పటికి పలుమార్లు పట్టణవాసులు ఉన్నత అధికారులకు సైతం ఫిర్యాదులు తెలియజేశారట, ఆయన చర్య లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది,సిబ్బంది డాక్యుమెంటు రైటర్ ను ఏజెంట్గా పెట్టుకుని దందా కొనసాగిస్తారని ఆరోపణలు ఉన్నాయి,మొత్తంగా పైసలు ఇస్తేనే కానీ పని కావటం లేదట పని త్వరగా పూర్తి కావాలంటే అధికారులు చేతులు కలపాలిసింది. అసలు ఎలాంటి రిస్క్ లేకుండా పేపర్ వర్క్ స్మూత్ గా అయిపోవాలంటే మధ్యవర్తులు సంప్రదించాల్సిందే,ప్రతి పనికి రేటు ఫిక్స్ చేసి మరి కార్యాలయ అధికారులు మధ్యవర్తులు నియమించుకొని అడ్డగోలుగా దండుకుంటున్న ఆరోపణ విలువిస్తున్నాయి మొత్తంగా జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మూడు లంచాలు ఆరు అక్రమముగా కార్యములో వివిధ సేవలకు సమయపాలన అంటూ లేకపోవడం గమనహార్థం, జిల్లా కేంద్రంలో ఇబ్బడి ముబ్బడిగా వెంచర్లు వెళ్తున్నాయి, వీటికి ఎటువంటి అనుమతులు లేవు ఇది సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అధికారులను కాసులు కురిపిస్తుంది,ప్లాట్కు పదివేలు ఇస్తే చాలు అభ్యంతరాలు లేకుండా నిబంధనలు తుంగలో తొక్కి. ఏం చెక్క రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు సమాచారం,కార్యాలయం చేయి తడిపితేనే ,ఏ పని జరగటం లేదు భూములు స్థలాలు ఇల్లా రిజిస్ట్రేషన్లు వంతున రేటు. నిర్ణయించి వసూలు చేస్తున్నట్లు సమాచారం, ఇదంతా దళారుల ద్వారానే ఈ వ్యవహారం నడుస్తుందంటూ డాక్యుమెంట్లు విలువ. బట్టి వసూలు చేస్తున్నారు. ఈ సబ్ రిజిస్టర్ పైన. చర్యలు తీసుకోవాలని. ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పోరాటం ద్వారానే ప్రజా సమస్యలకు పరిష్కారం

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా




కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల కేంద్రంలోని.స్థానిక దో నెంబర్ బస్తి ఆరో వార్డులో నిర్వహించిన శాఖ మహాసభలో ముఖ్యఅతిథిగా,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పాల్గొని మాట్లాడుతూ. ప్రధానంగా భారత కమ్యూనిస్టు పార్టీ దేశ స్వతంత్రం కోసం ఆనాడు అనంతరం తెలంగాణను భారతదేశంలో విలీనం చేయడం కోసం, నేడు నిరంతరం ప్రజా సమస్యల పోరాటం నిర్వహిస్తూ పేద ప్రజల పక్షాన ఈరోజు డీజిల్ ధరలు పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిన రైతుబంధు రాకున్నా, ఎవరికి ఇక్కడ అన్యాయం జరిగిన వారి పక్షాన నిలబడి పోరాటం చేసేది భారత కమ్యూనిస్టు పార్టీని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఓట్ల ఓట్ల దగ్గరకు వచ్చే సరికి చాలామంది కమ్యూనిస్టు పార్టీకి ఓట్లేయరు ఎందుకంటే మేము డబ్బులు పంచాం కాబట్టి అయినా ఓట్ల కోసం నోట్లు పంచి ఉచిత పథకాలు అంటూ



రజకులు ప్రజలకు లేనిపోని కల్లబొల్లి మాటలు చెప్పి అప్పులు చేసుకుంటూ పోతే ఆర్థిక సంక్షోభంకు లోనై ఒక ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, దేశాలు ఎదుర్కొన్న సంక్షోభాన్ని రేపు మాకు భారతదేశం కూడా ఎదుర్కోబోతుందని ప్రశ్నించే వాళ్ళు అంటే కమ్యూనిస్టులే లేకపోతే ఈ దేశాన్ని రక్షించడం ఎవరితరం కాదని అందుకోసం నేడు భారత కమ్యూనిస్టు పార్టీని ఆదరించి ప్రజలంతా ఓట్ల అప్పుడు కూడా కమ్యూనిస్టు పార్టీ వైపు మొగ్గు చూపాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమిసభ్యులు సారయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, ఫిట్ సెక్రటరీ రాజారామ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బస శ్రీనివాసరావు, మండల సహాయ కార్యదర్శి వద్ల శ్రీను, ఆరవ వార్డు శాఖ కార్యదర్శి వల్లాల రాజమౌళి, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులకు గికూరు వెంకన్న, వలి, కొమరయ్య, అంజయ్య, దొంతర బోయిన రాము, కాశ బోయిన నగేష్, ఈర్ల శివుడు, ధర్మేందర్, మోహన్, సాయి, శాఖ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు పంపిణీ

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి

మంగపేట,ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక) ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు మంగపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల పలు గ్రామాల్లో అనారోగ్యం బాధపడుతూ చికిత్స పొంది వారి మెడికల్ బిల్లు కై సీఎంఆర్ ఫండ్ నుండి విడుదల అయినా మంగపేట మండలం లోని పలు గ్రామాలలోని 16 మంది లబ్ధిదారుల వివరాలు.ఇస్లావత్ నాగరాజు కమలాపురం 26.000 వేల రూపాయలు,మద్దిరాల చరణ్ తేజ కోమటిపల్లి 10.500 వేల రూపాయలు.ఎట్టి రాము శనగకుంట 45.000 వేల రూపాయలు.గట్టి కొప్పుల సాయికిరణ్ రాజుపేట 37.500 వేల రూపాయలు.సాకి నీలమ్మ నరసింహ సాగర్ 21.000 వేల రూపాయలు.మా%శీ%చర్ల వెంకన్న రమణక్కపేట 25.000 వేల రూపాయలు, సతీష్ తిమ్మంపేట 47.500 వేల రూపాయలు,నాగరాజు బిక్షంపేట 32.500 వేల రూపాయలు,గౌరారపు రామ్ ప్రసాద్ కట్టిగూడెం 28.000 వేల రూపాయలు,సత్యం రమణక్కపేట 32.500 వేల రూపాయలు,కంచర్ల సూరమ్మ మంగపేట 41.000 వేల రూపాయలు ,గుర్రం స్రవంతి కమలాపురం 40.000 వేల రూపాయలు ,ఎండీ ఆశీయా మంగపేట 13.500 వేల రూపాయల,ఎండీ జోయా మంగపేట, పగడాల అక్షిత్ రెడ్డి కమలాపురం 60.000 వేల రూపాయలు ఈ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈ కార్యక్రమం.జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..



# ఒక్క పూటలో 20క్వింటళ్ల బియ్యం అమ్మకం



సుజాతనగర్ మండలం ఏప్రిల్ 2 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని రేషన్ షాప్ వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం సన్న బియ్యం కోసం ప్రజలు ఒక్క గంటలోనే 20 నుంచి 30 క్వింటాళ్ల సన్న బియ్యం తీసుకున్నట్లు చౌక దుకాణం యజమాని అన్నారు వారి షాపుకు మొత్తం 173 క్వింటాల బియ్యం వస్తుందని సన్న బియ్యం ప్రభుత్వం అందించడంతో ఎక్కువ మొత్తంలో బియ్యం సరఫరా చేయడం జరిగిందని తెలిపారు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల ప్రజల కు అందాల్సిన బియ్యం పక్కదారి పోకుండా ఉంటుందని రేషన్ కార్డు దారులు అన్నారు సన్న బియ్యం పేదలకు ఒక వరమని ప్రభుత్వం ఇదే విధంగా ఎల్లప్పుడూ ఇవ్వడం వల్ల పేదవారి జీవితాల్లో మూడు పూటలా భోజనం దొరుకుతుందని సన్న బియ్యం తీసుకున్న రేషన్ కార్డ్ లబ్ధిదారులు అన్నారు

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ చంద్రుగొండ మండల కోఆర్డినేటర్ గా వీరాపురం రామ్ లక్ష్మణ్



సుజాతనగర్ మండలం ఏప్రిల్ 2 (తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లో భాగంగా పీసీసీ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శ్రీ పోదేం వీరయ్య గారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలకు ఇన్చార్జిలను నియమించగా అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండల ఇంచార్జిగా, కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మరియు ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ వీరాపురం రామ్ లక్ష్మణ్ గారిని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు.లిఏలూరి రాజేష్ కూమార్లిసోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లికొత్తగూడెం నియోజకవర్గం

## "ప్రకృతి సంరక్షణే మన నిజమైన అభివృద్ధి!": రాపాక సన్నీ కుమార్



వరంగల్ జిల్లా ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక) రాష్ట్ర ప్రభుత్వం హైదారాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లోని 400 ఎకరాలలో ఉన్న అటవీ ప్రాంతాన్ని వేలం వేసే ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలి.. ఆందోళనలో అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేసీ హుందాగా వ్యవహరించాలి...అభివృద్ధి కోసం అడవులను నరకొద్దు!వృక్ష సంపద నాశనమైతే, భవిష్యత్ తరాలకు జీవనం ప్రమాదంలో పడుతుంది. నేడు అభివృద్ధి పేరుతో ఊహించని స్థాయిలో వృక్షాలను నరికివేయడం హేయమైన చర్య ,అభివృద్ధి అర్థవంతమైనది కావాలంటే ప్రకృతిని రక్షించడం తప్పనిసరి.సన్నీ కుమార్ రాపాక – సామాజిక వేత్త, వ్యవస్థాపక అధ్యక్షులు అక్షిత ఫౌండేషన్..

## గుడుంబా స్థావరాలపై మెరుపు దాడి



పినపాక, ఏప్రిల్ 2(తెలంగాణ పత్రిక)పినపాక మండలం దుగినేపల్లి, చేగర్శల అటవీ ప్రాంతంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ రాజిరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది తో కలిసి బుధవారం దుగునేపల్లి చెగర్శల అటవీ ప్రాంతంలో గుడుంబా స్థావరాలపై దాడి చేసి 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సి ఐ రాజి రెడ్డి తెలిపారు. మండలంలో ఎవరైనా వ్యక్తులు గుడుంబాను తయారుచేసిన అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 02 యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా బుధవారం రోజు అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల నాయకుడు జైహింద్ గౌడ్,బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదగిరి గౌడ్,సర్వయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు దూడల రమేష్ గౌడ్,జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్,లక్ష్మీనారాయణ గౌడ్ రవికుమార్ గౌడ్,శ్రవణ్ కుమార్ గౌడ్,గౌడ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం ఇస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కూలి లైన్ 23, 33 వార్డు కాంగ్రెస్ నాయకులు ప్రజలు

### సన్నబియ్యం పంపిణీతో పేదల బ్రతుకుల్లో సంతోషం నింపిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.
### 10 లక్షల మందికి రేషన్ కార్డులు మూడు కోట్ల పైచిలుకు ప్రజలకు సన్నబియ్యం చారిత్రాత్మకం.
### సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి.






కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సారధ్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ప్రజలందరికీ సన్న బియ్యం పండుగ దినమని మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబులు అభివర్ణించారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కూలీ లైన్ ఏరియా 23 ,33 వార్డులు సంబంధించి రేషన్ షాప్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. చిత్రపటానికి మరియు రాష్ట్ర మంత్రులు చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వై. శ్రీనివాస్ రెడ్డి, రావి రాంబాబులు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర మంత్రులు నిరంతరం శ్రమిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకదాని వెంట ఒకటి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని ఈ నేపథ్యంలో ఒకవైపు రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్న ప్రజల ఆకలి తీర్చాలని సంకల్పంతో దేశంలోనే తెలంగాణ ప్రజలకు కొత్తగా పది లక్షల రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం ఇవ్వటం, ఐదు లక్షల మంది నిరుద్యోగులకు వికాస పథకం కింద 6 వేల కోట్ల రుణాలు ఇవ్వడం, 60 వేల మందికి నూతనంగా ఉద్యోగాలు, ఇంకా నీకు సంక్షేమ పథకాలు ఇవ్వటం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ చారిత్రక నిర్ణయం అని అభివర్ణించారు. ప్రతిపక్షాలు ఎన్ని కుటిల పన్నాగాలు విమర్శలు చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు అండగా సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని జోడెద్దులా ముందుకు తీసుకుపోవటం జరుగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో 23 ,33 వార్డుల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు చెప్పారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలి:అదనపు కలెక్టర్ వీరా రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 02:బడుగు బలహీనవర్గాల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తెలిపారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం మహాయోధుడని అన్నారు. ఎటువంటి అండదండలు లేకుండా బడుగు బలహీన వర్గాల కులాలను ఏకం చేసి భూస్వాముల నుండి శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో



వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, ఎస్సీ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వసంత కుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, కుల సంఘ నాయకులు,వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల సిపిఐ హర్షం

### -సిపిఐ నేత ధనుంజయ నాయుడు



తెలంగాణ పత్రిక,నేరేడుచర్ల ఏప్రిల్ 2: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల సిపిఐ పార్టీ హర్ష వ్యక్తం చేస్తున్నదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు తెలిపారు.బుధవారం నాడు ఆయన సూర్యాపేట పాలక వీడు మండలంలోని గుండె బోయిన గూడెం సిపిఐ గ్రామ శాఖ మహాసభకు హాజరై మాట్లాడుతూ....దశాబ్దాల కాలంగా దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వల్ల ప్రజలు తినలేకపోయారని రైస్ మిల్లర్లకు ఏటా పదివేల కోట్ల రూపాయల ప్రజాధనం లూటీ అయ్యేదని సన్న బియ్యం పథకం పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతుందని పేద ధనిక అనే తేడా లేకుండా ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం తీసుకువచ్చారని గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేక పోయిందని కానీ నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వ 30 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసిందని, ఇప్పుడు కార్డుల పంపిణీ చేయకపోయినా లిస్టులో పేరు వచ్చిన వారందరికీ కూడా ఆరు కేజీల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తామని ప్రభుత్వ ప్రకటించడం సాహసోపేతమైన నిర్ణయంఅభివర్ణించారు.గత శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలన్నింటినీ కూడా సక్రమంగా అమలు చేసేందుకు పాలకులు కృషి చేయాలని ఆయన కోరారు మహాసభ లో.. మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. లక్ష్మి మహిళా సమాఖ్య పాలకవీడు మండల కన్వీనర్ నారాయణమ్మ ముళ్ళ ప్రసంగి సప్పిడి సైదమ్మ ఎం మరియన్న పాల్గొన్నారు.

## సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం.!

### హెచ్‌సియూ విద్యార్థుల పై పోలీసుల లాఠీచార్జినీ తీవ్రంగా ఖండిస్తున్నాం.!!

### - పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి ప్రశాంత్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్న విద్యార్థులపై నేడు పోలీసులు చేసిన లాఠీచార్జిని ఖండిస్తూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఉస్మానియా యూనివర్సిటీ సబ్ క్యాంపస్ లో పీ.డీ.ఎస్.యు, ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ , ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారులకు వేలం వేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. యూనివర్సిటీలో జీవవైవిధ్యం గల అడవి ఉందని, దీనిలో వివిధ రకాల పక్షులు, జింకలు, కుందేల్ల లాంటి వన్య ప్రాణులు అనేకం ఉన్నాయని... , జీవవైవిధ్యం గల అడవిని విధ్వంసం చేయడానికి రేవంత్ ప్రభుత్వం పూకుంటుందని మండిపడ్డారు. ప్రభుత్వ చర్యను వ్యతిరేకిస్తూ గత నాలుగు రోజుల నుండి హెచ్సీయూ విద్యార్థులు ఆందోళన చేస్తుంటే నేడు వారిపై రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి




తీవ్రమైన లాఠీచార్జ్ జరిపిందని ఆవేదన వ్యక్తంచేశారు. భూములను కాపాడాలని కోరుతున్న వారందరిపైన అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన ఏడవ గ్యారంటీ ప్రజాస్వామిక పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. తక్షణమే విద్యార్థుల పైన మోపిన అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలని ,యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బత్తుల అభిషేక్ భాను, పీ.డీ.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్ మరియు నాయకులు శివకుమార్, నరేష్ ,శివ, అభి, శ్రీకాంత్, చంద్రశేఖర్, అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్ల నేపథ్యంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిది (ఏప్రిల్ 2): ఉమ్మడి మెదక్ జిల్ల ముఖ్యనేతలతో మాజి ముఖ్యమంత్రివర్యులు బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు బుధవారం ఎర్రవెల్లి నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజి మంత్రివర్యులు శాసనసభ్యులు శ్రీ కేటీఆర్ మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు హరీశ్ రావు జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ గారు ఎమ్మెల్యేలు సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కె ప్రభాకర్ రెడ్డి గారు సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్ గారు మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి గారు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి గారు సునీత లక్ష్మారెడ్డి గారు మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి గారు మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్ గారు భూపాల్ రెడ్డి గారు పార్టీ నేతలు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వికలాంగులకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలి. మట్టి తింటూ నిరసన తెలిపిన రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్

తెలంగాణ పత్రిక, మార్చి 02:ఏండ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమైన వికలాంగులకు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుంపుల గ్రామంలో మట్టి తింటూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ బృందం వినూత్న నిరసన మంత్రివర్గంలో అవకాశం కల్పించడంతోపాటు వికలాంగుల సంక్షేమానికి 3000 వేల కోట్లతో ప్రత్యేక బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని డిమాండ్.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఎడ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమైన వికలాంగులకు అవకాశం కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు బుధవారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుంపుల గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే మంత్రి వర్గ విస్తరణలో వికలాంగులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సంఘం నేతలతో కలిసి మట్టి తింటూ వినూత్న నిరసన తెలిపిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగుల సమాజానికి అనేక హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి తన 15 నెలల పాలనా కాలంలో వికలాంగుల సంక్షేమం గురించి ఆలోచన చేసింది శూన్యమని ముఖ్యంగా వికలాంగుల సామాజిక వర్గం ఓట్లతో నే అధికారంలోకి వచ్చి ఆ సామాజిక వర్గం పైనే అడుగడుగున వివక్ష ప్రదర్శించిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రకి ఏక్కుతాడని ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వికలాంగుల పింఛన్లు 6000 కు పెంచడంతోపాటు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాచికి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా కొనసాగించడంతో పాటు ప్రత్యేక అధికారులను నియమించి వికలాంగుల సంక్షేమానికి పాటుపడతామని ముఖ్యంగా రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని




తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న మాజీ పిసిసి అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని తన 15 నెలల పాలనాకారంలో నెరవేర్చకుండా వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్న ధోరణిని భారత వికలాంగుల హక్కుల ప్రదర్శన సమితి రాష్ట్ర కమిటీ పక్షాన పూర్తిస్థాయిలో ఖండిస్తున్నామని ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకొని 78 ఏళ్ల స్వతంత్ర రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు తన ప్రభుత్వం తెలంగాణలో త్వరలో చేపట్టబోయే మంత్రి వర్గ విస్తరణలో అవకాశం కల్పించి వికలాంగులను రాజ్యాధికారంలో భాగ్యస్వామ్యం చేయడంతో పాటు ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు ఏగవంతంగా చర్యలు తీసుకొని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమం కోసం 3000 కోట్లతో ప్రత్యేక బడ్జెట్ ను ప్రవేశపెట్టి వికలాంగుల సంక్షేమానికి పాటుపడాలని డిమాండ్ చేశారు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి జిల్లా నాయకులు పోతురాజు సుధీర్ జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్ నర్రా ఆవుల నరేందర్ చంద్రయ్య సుక్కయ్య వినోద్ కుమార్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి యు విద్యార్థుల పై లాఠీచార్జి అమానుషం

### - ప్రజాస్వామ్యాన్ని పరిహాసమాడుతున్న కాంగ్రెస్ సర్కార్- గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 2,(తెలంగాణ పత్రిక): తమ చుట్టూ ఉన్న ప్రకృతిని,జీవ వైవిధ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ పోరాటం నిర్వహిస్తున్న హెచ్సీయూ విద్యార్థులపై లాఠీచార్జి చేయడం అమానుషమని, ప్రజాస్వామ్యాన్ని పరిహసించే విధంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తున్నదని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు.ఇందిరాగాంధీ హయాంలో 1969 తెలంగాణ పోరాట ఫలితంగా ఏర్పాటైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కొని ప్రభుత్వం అమ్మాలనుకోవడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ప్రతి పనికి ఇందిరమ్మను గుర్తుచేసే కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎందుకు ఇందిరమ్మ చొరవతో ఏర్పాటైన హెచ్ సి యూ భూములను లాక్కోవాలని చూస్తున్నారో చెప్పాలన్నారు. అత్యంత సహజసిద్ధంగా ఏర్పాటైన అడవిని అందులో తలదాచుకున్న వన్యప్రాణులని లెక్కచేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పగలు రాత్రి తేడా లేకుండా బుల్డోజర్లను దింపి వాటిని చెల్లాచెదురు చేయడం తెలంగాణ ప్రజలందరి హృదయాలను కలిచి వేస్తుందన్నారు.చంద్రబాబు హయాంలో తన అనుచరుడు బిల్లీ రావుకు కట్టబెట్టిన ఈ 400 ఎకరాల భూమిని ఆ తర్వాత ఏర్పాటైన రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేయడంతో బిల్లీ రావు సుప్రీంకోర్టులో ఛాలెంజ్



చేస్తే ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు అప్పటి నుండి సుప్రీం కోర్టులో ఆ భూమిని కాపాడుకునేందుకు వాదనలు వినిపిస్తూ వచ్చాయన్నారు.కేసీఆర్ హయాంలో ఆ భూమి అన్యాక్రాంతం కాకుండా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కాపాడారన్నారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తుది తీర్పు రాగానే ప్రభుత్వం ఆ భూముల్ని అమ్మి సొమ్ము చేసుకోవాలనుకోవడం దారుణం అన్నారు.ప్రభుత్వం హెచ్సియు భూముల అమ్మకం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు.

## సిపిఎం అరెస్టులకు నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

### - హెచ్ సి యు భూములను కాపాడుకుందాం- అరెస్టులకు భయపడేది లేదు-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య



కొండపాక, ఏప్రిల్ 2,(తెలంగాణ పత్రిక): సిపిఎం కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడం సరైంది కాదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తూ యూనివర్సిటీ భూముల వేలం పాటను ఆపాలని నిరసన తెలియజేస్తున్న సిపిఎం నాయకులపై పెట్టిన కేసులువెత్తవేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కొండపాక మండల వెలికట్ట వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య మాట్లాడుతూ హెచ్.సి.యు భూములను అమ్ముకోవడం దుర్మార్గమని,తెలంగాణ రాష్ట్ర అధికార కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుసుకొని యూనివర్సిటీ భూములను అమ్మేసే కార్యక్రమాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అరెస్టులతో,నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని యూనివర్సిటీ భూములను అమ్ముకునే చర్యను మానుకోవాలని విజ్ఞప్తి చేస్తూ,ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో విద్యార్థి సంఘాలను,ప్రజాసంఘాలను, వామపక్ష పార్టీలను కలుపుకొని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగించి ప్రభుత్వం వెనకడుగేసే పరిస్థితులు రాష్ట్రంలో తెస్తామని యావత్ ప్రజలు,మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలను నిరసించాలన్నారు.యూనివర్సిటీ భూముల పరిరక్షణ పోరాటాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈకార్యకరం సిపిఎం నాయకులు కనకచారి, కనకయ్య,మల్లేశం,ఎల్లయ్య,సిఐ టి యు నాయకులు కొమురయ్య,శ్రీనివాస్, రాజు,వెంకటయ్య,పరుశరాములు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న స్ఫూర్తితో సామాజిక న్యాయంకై ఉద్యమిద్దాం

### తెలంగాణా కల్లు గీత కార్మిక సంఘం కేజీకేఎస్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్

చేర్యాల, ఏప్రిల్ 02, (తెలంగాణ పత్రిక): సర్వాయి పాపన్న స్ఫూర్తితో సామాజిక న్యాయంకై నేటి యువత పోరాడాలని తెలంగాణా కల్లుగీతకార్మికసంఘం సిద్ధిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ పిలుపునిచ్చారు. చేర్యాల స్థానిక పాత బస్టాండ్ వద్ద బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళుల అర్పించిన, అనంతరం అరుణ్ మాట్లాడుతు, ఒక సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన సర్వాయి పాపన్న సమాజం బాగుండాలని కోరుకున్నాడు. అందుకు సిద్ధమై కల్లుగీసే కత్తిని పక్కన పెట్టి ఖడ్గం చేతపట్టాడు. మొగలు సైన్యంపై తిరగబడ్డాడు. విజయం సాధించి మంచి పాలన అందించాడు. అందుకే వారి స్ఫూర్తితో నేడు సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలనీ ఆయన కోరారు. భారత రాజ్యాంగంలో చెప్పినట్టుగా ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం కై ఉద్యమించాలని పిలుపునిచ్చారు, పాపన్న గురించి నేటి తరానికి చెప్పడంతో పాటు కష్ట జీవుల తరపున నిలబడి పోరాటం చేయడమే వారికి నిజమైన నివాళి అన్నారు. ప్రభుత్వాలు కల్లు గీత కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు, అందుకు కల్లుగీత వృత్తి రోజు రోజుకు తగ్గిపోతుంది అన్నారు భారత రాజ్యాంగంలో అంబేద్కర్ చెప్పిన విధంగా అన్ని రంగాలలో సమానత్వం కోసం పాటుపడాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని రాష్ట్ర శాసనసభలో చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ



ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికుల కు ఇచ్చిన హామీలు అమలు చేయలేని పక్షంలో సర్వాయి కంటమయ్య, రేణుక ఎల్లమ్మ స్ఫూర్తితో ఉద్యమానికి సిద్ధమవ్వాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కేజీ కేఎస్ చేర్యాల మండల అధ్యక్ష, కార్యదర్శులు అణగోని నర్సింలు, అకుల కనకయ్య, చేర్యాల పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్దులు గౌడ్, కేజీ కేఎస్ చేర్యాల పట్టణ గౌరవాధ్యక్షులు అంబాల రాములు గౌడ్, కేజీ కె ఎస్ చేర్యాల పట్టఅధ్యక్ష, కార్యదర్శులు గుడాల గణేష్, పచ్చిమడ్ల రాములు, కేజీకేఎ స్ నాయకులు గొట్టిపర్తి రాజు, పచ్చిమడ్ల సత్తయ్య, గుడాల రాజయ్య, అంబటి గోపాల్, గుడాల ఐలయ్య, పోతుగంటి యాదగిరి, బుడిగే సత్తయ్య, నేరెళ్ళ, నరేష్ బుడిగె శ్రీనివాస్, బూడిగే చేందు, బూడిగే వెంకటేష్, రమేశ్ తాళ్ళపల్లి, పోతుగంటి రమేశ్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నకు జిల్లా కలెక్టర్ ఘన నివాళి

### - బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాపన్న వర్ధంతి

సిరిసిల్ల, ఏప్రిల్ 2,(తెలంగాణ పత్రిక)సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఘనంగా నివాళులు అర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ



అధికారి రాజ మనోహర్ రావు, ఎల్ డీ ఎం మల్లికార్జున్ రావు బీసీ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధికారుల బృందం





వేములవాడ,ఏప్రిల్,2, తెలంగాణ పత్రిక. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కు చెందిన అధికార బృందం తెలంగాణ రాష్ట్రం లోని గ్రామీణ స్వచ్ఛభారత్ మిషన్ ను పరిశీలించుట కొరకు జిల్లా కు విచ్చేసి, రాజన్న ఆలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకుని, కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు శ్రీ చంద్రగిరి శరత్ కుమార్ వీరికి వేదోక్త ఆశీర్వచనం ఇచ్చారు. వీరి వెంట ఆలయ పర్యవేక్షకులు శ్రీ వరి నర్సయ్య,ఇన్స్పెక్టర్ శ్రీ నరేందర్, మరియు ఇతర అధికారులుపాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

రాయికల్ ఏప్రిల్ 2(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘ అధ్యక్షులు మోత్కూరి చిన్న కిష్ట గౌడ్ మాట్లాడుతూ బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు ఆయన ఆశయాలను గౌడ కులస్తులు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు బత్తిని మహేష్ గౌడ్,అల్లకొండ రాజేశం గౌడ్,బత్తిని శ్రీనివాస్ గౌడ్,మోత్కూరి కృష్ణ గౌడ్, చిన్న సత్తన్న గౌడ్, అల్లకొండ శేఖర్ గౌడ్ జయానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి





### - గొప్ప నాయకత్వ లక్షణాలున్న సర్దార్ సర్వాయి పాపన్న.
### - మొగులు చక్రవర్తులతో పోరాడి విజయం సాధించారు.
### - జమ్మికుంట మండల గౌడ సంఘం.
### - నియోజకవర్గ ఇన్చార్జి ఓడితల ప్రణవ్.

హుజురాబాద్ /జమ్మికుంట ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక)బుధవారం రోజు జమ్మికుంట మున్సిపల్ పరిధిలో జమ్మికుంట మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడతల ప్రణవ్ బాబు,ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆనాడే గెరిల్లా సైన్యాన్ని తయారుచేసి మొగులు చక్రవర్తులతో పోరాడి విజయం సాధించారు. హైదరాబాద్ గోల్కొండ కోటను కైవసం చేసుకొని కొన్ని సంవత్సరాలు పరిపాలన అందించారు. గొప్ప నాయకత్వ లక్షణాలున్న సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనాల కోసం ఈనాడు మంత్రి పొన్నం ప్రభాకర్ సర్దార్ సర్వాయి పాపన్న స్వగ్రామమైన సర్వేపేటలో కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారు అని తెలియజేస్తూ ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ కి హుజురాబాద్ నియోవర్గపక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నగంటి మల్లన్న, ఎర్రం సతీష్ రెడ్డి, సుంకరి రమేష్, గూడెపు సారంగపాణి, సాయిని రవి, బొంగుని వీరన్న, శ్రీపతి నరేష్, పొనగంటి సారంగం, పొన్నగంటి రాము, ఎలగందుల శ్రీహరి, పూదరి రేణుక శివ, పంజాల అజయ్, గడ్డం దీక్షిత్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సునీల్ సూర్యా, సంఘం నాయకులు అరెల్లి మల్ల గౌడ్, రామ్మూర్తి గౌడ్, నాగపురి సాయిలు, నాగపురి ప్రభాకర్, ముఖ్యర విజయ్, శ్రీపతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నకు మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2ఈరోజు కథలాపూర్ మండల గౌడ్ కులస్థుల ఆధ్వర్యంలోసర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు బీసీ సంక్షేమ సంఘం సంఘం జిల్లా అధ్యక్షుడు యగండ్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆనాడే గెరిల్లా సైన్యాన్ని తయారుచేసి మొగులు చక్రవర్తులతో పోరాడి విజయం సాధించారు. హైదరాబాద్ గోల్కొండ కోటను కైవసం చేసుకొని కొన్ని సంవత్సరాలు పరిపాలన అందించారు అని కొనియాడారఇట్టి కార్యక్రమంలో బి.సిసంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు యాగండ్ల రమేష్ గౌడ్,జిల్లా గౌడ కార్యదర్శిఅల్లకొండ లింగ గౌడ్,మండల అధ్యక్షులు,బొంగు నడిపి సత్యనారాయణ గౌడ్,సురుగు



మహేష్ గౌడ్ ,ఏఎంసీ చైర్మన పూండ్ర నారాయణరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు కాయితి నాగరాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఎండి అజీమ్ ,సురిగి శ్రీనివాస్పల్లి గంగాధర్ ఇంకా,కాసా గౌడ్,ఉత్కం శ్రీనివాస్ గౌడ్,నరేందర్ గౌడ్,యాగండ్ల రమేష్ గౌడ్,నేరెళ్ల శంకర్,బైరగుడి దేవయ్య మండల గౌడ కులస్తులు పాల్గొనడం జరిగింది

# రేపు ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాక

సిరిసిల్ల, ఏప్రిల్ -02,(తెలంగాణ పత్రిక)ఈ నెల 3వ తేదీన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, ఐదుగురు సభ్యులు జిల్లాలో పర్యటించనున్నారు. చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుస్రం నీలా దేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట ప్రవీణ్ గురువారం జిల్లాలోని వేములవాడకు సాయంత్రం 06.00 గంటలకు చేరుకుంటారు. 4వ తేదీన శుక్రవారం ఉదయం 06.00 గంటలకు శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుంటారు. ఉదయం 11.00 గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులతో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.



# వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు సన్న బియ్యం పథకం ప్రారంభం

భీమరం- మేడిపల్లి తెలంగాణ పత్రిక ఎప్రిల్ 2.మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డీ ఆధ్వర్యంలో .. మేడిపల్లి మండలం కట్లకుంట కొండాపూర్ మరియు కల్వకోట గ్రామల్లో ప్రారంభం చేయడం జరిగింది . సన్నబియ్యం పంపిణి ద్వారా పేదలకు ఎంతో లబ్ది చేకూరుతుంది అని అన్నారు.. ఈ చరిత్రాత్మక పథకం ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ కి మరియు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు ... ఈ కార్యక్రమంలొ ..మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ మాజీ ఎంపీపీ కంటే పోచయ్య ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మేధారి లాజర్ మైనార్టీ సెల్ యం డి అన్వర్ మహిళా విభాగం అధ్యక్షురాలు మ్యాదరి లక్ష్మి రాజన్న సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య మరిపెల్లి స్వామి గౌడ్ ముస్కెం జలంధర్ దాసరి శంకర్ చిట్యాల రాజేష్ ఎదులాపురం వేణు దామెర సల్మాన్.. రేషన్ డీలర్స్ డప్పు ప్రేమ్ సాగర్ బన్న సుజాత రేగొండ సీతయ్య కబీర్ దాస్ గార్లు.. అర్ ఐ రమేష్ అన్ని రకాల చైర్మెన్లు వైస్ చైర్మన్లు అన్ని గ్రామల పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది ...





# సీసీ కెమెరాలను ప్రారంరంభించిన సిఐ రామ్ నరసింహ రెడ్డి,ఎస్.ఐ ఉమా సాగర్



### - నేర నియంత్రణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. నైనాల అజయ్

వెల్గటూర్ ఏప్రిల్ 02(తెలంగాణ పత్రిక )వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామ శివారులో ఉన్న శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం లో నూతన సీసీ కెమెరాలను ప్రారంభించిన సిఐ రామ్ నరసింహ రెడ్డి,స్థానిక వెల్గటూర్ సబ్ఇన్స్పెక్టర్ ఉమా సాగర్ కలిసి



ఈరోజు ప్రారంభించారు. నేరల నియంత్రణ, దేవస్థానం చుట్టూ ప్రక్కల మద్యం త్రాగకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు నైనాల అజయ్ వారికి ప్రత్యేక పూజలు చేయించి , శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్,క్యాషియర్ తరాళ్ల శివ కుమార్, కుమ్మరి వెంకటేష్,పాదం సురేష్, కాల్వ తిరుపతి, అర్చకులు ,తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీ.సీ రోడ్డు పనులను ప్రారంభించిన స్పెషల్ ఆఫీసర్, ఎమ్మార్వో శేఖర్

వెల్గటూర్ ఏప్రిల్ 02(తెలంగాణ పత్రిక )వెల్గటూర్ మండలం రాజక్కపల్లి గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు పనులను స్పెషల్ ఆఫీసర్, ఎమ్మార్వో శేఖర్ ప్రారంభించారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో బాగంగా పోచమ్మ గుడి వద్ద సుమారు 10 లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మెరుగు మురళి గౌడ్, బోడకుంటి రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు మేడి మల్లేష్, గుండాటి సందీప్ రెడ్డి,ఎ.ఎం.సి. డైరెక్టర్ జూపాక ప్రవీణ్, బీసీ సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, గుమ్ముల వెంకటేష్, బొడ్డు సంతోష్, మాజీ ఎ.ఎం.సి చైర్మన్ పత్తిపాక వెంకటేష్,సాయి, అజయ్, దొరిశెట్టి మల్లేశం, ఎర్రోళ్ల సతీష్ మగ్గిడి సతీష్, తాటి నాగరాజు, సంగ



రామయ్య, పత్తిపాక శ్రీను, పత్తిపాక మహేందర్, రంగు భూమయ్య, కాంపెల్లి సాయి, సైరా యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన లో పేదలకు సన్న బియ్యం కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షులు

వేములవాడ రూరల్, ఏప్రిల్,2, తెలంగాణ పత్రిక.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా పేదలు కూడా సంపన్నులతో సమానంగా సందర్భంగా సన్న బియ్యం తినాలి అనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ఈరోజు వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో ప్రారంభించడం జరిగిందని రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళ భారణం శ్రీనివాస్ అన్నారు. ఈరోజు నూకలమర్రి గ్రామంలో గత ప్రభుత్వాలు దొడ్డు బియ్యం ఇస్తే వాటిని అమ్ముకొని రీసైక్లింగ్ చేసి పక్క దారి పట్టిస్తున్నారని . ప్రభుత్వం ఆలోచించి అందుకే సన్న బియ్యం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురాములు, యూత్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్, సీనియర్ కాంగ్రెస్



నాయకులు పాలకుర్తి శంకరయ్య ,మొండి మల్లయ్య, సామల్ల రాజు ,పొట్ల మధు,గాంధీ, సుమిత్, గణేష్ ,మేడుదుల పర్శరం, మెడుదుల శ్రీను,కమలాకర్,ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బీసీల పోరు గర్జనలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్






వేములవాడ,ఏప్రిల్,2, తెలంగాణ పత్రికదేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్లో నిర్వహించిన బీసీల పోరు గర్జన లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు బీసీ సంఘం నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాజన్న గోశాలకు 5 ట్రాక్టర్ల ఎండుగడ్డి విరాళం

వేములవాడ,ఏప్రిల్,2, తెలంగాణ పత్రిక. వేములవాడ రాజన్న ఆలయ గోశాలలోని కోడెలకు నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం మైలారం వాస్తవ్యులు వంచ రవీందర్ రెడ్డి 5 ట్రాక్టర్ ల ఎండుగడ్డి ని ఈరోజు ఆలయ అధికారులు అప్పజెప్పి రశీదు లు తీసుకున్నారు.



# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు ఎస్పీ అశోక్ కుమార్

ఏప్రిల్ 2 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ గారు తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని




అన్నారు శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# నర్సింగాపూర్ లో రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 2. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు బుధవారం వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు..అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..సన్న బియ్యం.....పేదలకు నయ్యం.....ప్రతి పక్షాలకు కయ్యం.....ప్రజాపాలనలో పేదలకు జరుగుతున్న న్యాయం.....ఇదే రేవంతుకున్నధ్యేయం.....కొనసాగాలి కాంగ్రెసు ప్రభుత్వ అధ్యాయంపదేళ్ల పాలనలో అప్పుల్లో కూరుకు పోయాం.మరిన్ని మంచి పథకాలకు స్వాగతం పలుకుదాం. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శీలం సురేందర్ రెడ్డి, ఉ



పాధ్యక్షులు పోతరవేన సతీష్ కుమార్, గ్రామ నాయకులు కొండల్ రెడ్డి, సమ్మిరెడ్డి, కాజా, తిరుపతి, చంద్రమౌళి, సమ్మయ్య, సంపత్, గురువయ్య, రవీందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముల పేట అంగన్వాడి సెంటర్లో కన్నుల పండుగగా సాగిన ప్రీ స్కూల్ మేళ...

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక,ఏప్రిల్ 2 వీణవంక మండలం శ్రీరాముల పేట గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో బుధవారం ప్రీ స్కూల్ మేళ కన్నుల పండుగగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో టీచర్ స్వర్ణ రాణి మాట్లాడుతూ.. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు , బాలింతలకు, అంగన్వాడి ప్రీ స్కూల్ పిల్లల (3 నుండి 6 సంవత్సరాలు )అభివృద్ధికై అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పుట్టిన బిడ్డ నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉచిత పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని, అలాగే గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పోషకాహార లోపం లేకుండా గుడ్లు, పాలు, బాలామృతం, పోషక విలువలు కలిగిన భోజనం,కురుకురేలు అందిస్తూ, ఆరోగ్యవంతులుగా మారుస్తున్నామని, ప్రీస్కూల్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్ ఇవ్వడం జరిగిందని, ప్రత్యేకించి ప్రీస్కూల్ పిల్లలకు అసెస్మెంట్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలందరూ చురుకుగా తయారయ్యారని, పిల్లల్లో పోషకాహార నివారణకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో ఉ



పయోగపడుతున్నాయని, అనారోగ్య సమస్యలకు కూడా ఆర్ బి ఎస్ కే వారి సహకారంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రాలు గర్భిణీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు వరంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ , ఆయా సెంటర్ల ప్రీస్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ఇమ్మానుయేలు కుటుంబానికి జిల్లా క్రిస్టియన్ అసోసియేషన్ చేయూత

జగిత్యాల జిల్లా, ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక) :జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని అర్పపల్లి గ్రామానికి చెందిన పాస్టర్ ఇమ్మానుయేలు (75) అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. కాగా బుధవారం జిల్లాలోని పాస్టర్లు అందరూ అర్పపల్లిలో సమాధి కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సమాధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి జగిత్యాల జిల్లా యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పాస్టర్ బదుగు లాజరస్, ట్రెజరర్ పాస్టర్ గిద్యోన్ రూ.10000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల పాస్టర్స్ హనోక్, ప్రసాద్, తిమోతీ, బర్నబ, శ్రీనివాస్, రవి, గిద్యోన్, డేవిడ్, కే. రాజ్ కుమార్, రాజ్ కుమార్, సంతోష్, శాంతి కుమార్, అహరోను, ఐజాక్, సంఘ పెద్దలు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లారం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

వేములవాడ రూరల్, ఏప్రిల్,2 ,తెలంగాణ పత్రిక.వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో ఈరోజు ప్రజా పాలన భాగంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం ఈరోజు మల్లారం గ్రామంలో మాజీ ఎంపీటీసీ వీరారెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ ప్రారంభం చేయడం జరిగింది. ఈ విధంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. ప్రారంభోత్సవంలో మాజీ ఉప సర్పంచ్ శ్రీకాంత్, మరియు గ్రామ కార్యదర్శి, పార్టీ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఫాజుల్ నగర్‌లో చిన్నారి మృతదేహానికి పోస్టుమార్టం

**- పది రోజుల క్రితం మగ శిశువు మృతి.**
**- కరీంనగర్ లోని రెండు ప్రైవేటు ఆసుపత్రుల పై ఫిర్యాదు.**
**- నేడు రూరల్ మండల మెజిస్ట్రేట్ సమక్షంలో చిన్నారి మృతదేహం వెలికితీసి పోస్టుమార్టం.**

వేములవాడ రూరల్, ఏప్రిల్, 2, తెలంగాణ పత్రిక.వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామానికి చెందిన గండి రాజశేఖర్ గీతాంజలి దంపతులకు గత నెల 18న కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మగ బిడ్డ జన్మించారు. అయితే పుట్టిన తర్వాత శిశువు ఆరోగ్యం నిలకడగా లేకపోవడంతో వెంటనే మరో ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ కూడా చిన్నారి పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించిన తర్వాత గంటల వ్యవధిలో చిన్నారి మృతి చెందాడని దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తమ చిన్నారి మృతికి కరీంనగర్ లోని రెండు ప్రైవేటు ఆసుపత్రులే కారణమంటూ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే బాధితుల ఫిర్యాదు మేరకు ఈరోజు బుధవారం కరీంనగర్ లోని రెండవ పట్టణ ఎస్సై చంద్రశేఖర్, దీపక్ కుమార్ చిన్నారిని పూడ్చిపెట్టిన ఫాజుల్ నగర్ గ్రామానికి చేరుకుని పంచనామ నిర్వహించారు. ఖననం చేసిన చిన్నారి మృతదేహాన్ని వేములవాడ రూరల్ మండల మెజిస్ట్రేట్ అబు బాకర్ సమక్షంలో బయటకు తీసి చిన్నారి మృతదేహానికి ఏరియా ఆసుపత్రి వైద్యులు ప్రణతి రెడ్డి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభం

భీమరం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2భీమారం మండల కేంద్రంలో ప్రయాణికులకు వేసవి కాలంలో చల్లటి మంచి నీళ్లు అందించాలని ఉద్దేశంతో జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భీమరం మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద స్థానిక ఎమ్మార్వో గోలి రవి కిరణ్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఏనుగు రమేష్ రెడ్డి స్థానికులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. రోజురోజుకు ఎండ ప్రభావం ఎక్కువ అవుతున్న దృశ్య ప్రయాణికులు వడదెబ్బకు గురికాకుండా ఉండాలని ఇలాంటి చలివేంద్రాలు పెట్టడానికి ముందుకు వచ్చిన జిర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు అంగడి ఆనంద్ కుమార్ ను ఎమ్మార్వో రవి కిరణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజిరెడ్డి మరియు డైరెక్టర్ పల్లి భీమయ్య,పాక్స్ చైర్మన్, కానుగంటి శ్రీనివాస్, భీమరం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్ మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఉమ్మడి రవి,మైనారిటీ సెల్ అధ్యక్షులు



సయ్యద్,జిల్లా నాయకులు లక్ష్మణ్, ముంజ కిషన్ మాజీ సర్పంచ్ బాలసాని మారుతి, మాజీ సర్పంచ్ వెంకటేశం, మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి దాసరి శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊర్మట్ల నర్సయ్య, మార్గం నర్సారెడ్డి,అజయ్, చారి,రాజేష్, ధోనిపాలా శంకర్, గంగాధర్,మెట్టు దాస్, సాల్మన్,యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మేన ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మామిడాలపల్లిలో విద్యార్థులకు తెలుగు బాల సాహిత్యం పుస్తకాల పంపిణీ..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 2.ప్రపంచ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా మామిడాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో అదే గ్రామానికి చెందిన మురళి సింగర్ తెలుగు బాల సాహిత్యం పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు చిన్నప్పటినుండే పుస్తక పఠనంపై మక్కువ పెరిగేలా, బాల సాహిత్యం సంబంధించిన పుస్తకాలను అందజేయడం జరిగింది అన్నారు.



# ఇటిక్యాలలో సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి...

రాయికల్ ఏప్రిల్ 2 (తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి మౌనం పాటిస్తూ ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు మరిపెల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా అన్ని వర్గాలను పాపన్న గౌడ్ ఏకం చేశారని, ప్రతి ఒక్కరు సర్వాయి పాపన్న గౌడ్ ను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.. అనంతరం అందరికీ స్వీట్లు అందజేశారు.. ఈ కార్యక్రమంలో మండల గౌడ్ సంఘం అధ్యక్షులు ఉత్కం సాయగౌడ్, నాయకులు సామల్ల వేణు, కటిపెల్లి గంగారెడ్డి, కొల్లూరి వేణు, కడార్ల చంద్రశేఖర్, కోడిపెల్లి స్వామి రెడ్డి, నల్ల గంగారెడ్డి, గౌడ సంఘ




సభ్యులు, కౌండిన్య యూత్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బి.ఎన్.రావు ఫౌండేషన్

**- కోమా లో ఉన్న రోగి కుటుంబానికి ఇరవై వేలు ఆర్థిక సాయం**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2 :గత నెల 2వ తేదీన ప్రమాదానికి గురైన చట్ల సమ్మయ్య కు డాక్టర్ బి.ఎన్ రావు స్పందించి 20వేల ఆర్థిక సాయం అందించారు. మార్చ్ 2 తేదీన ప్రమాదానికి గురైన చట్ల సమ్మయ్య నెల రోజులుగా కోమాలో ఉన్నాడు, హైదరాబాదులో తలకి ఆపరేషన్ చేయించుకుని రెండు వారాల తర్వాత కరీంనగర్ ప్రముఖ ఆసుపత్రికి తరలించారు, అనంతరం అక్కడ ఒక వారం రోజులు ఉన్న తర్వాత రోగి ఆరోగ్యం కుదుట పడకపోవడంతో నగరంలోని ఒక రిహాబిడేషన్ సెంటర్లో వైద్యం పొందుతున్నాడు, నెల రోజులుగా వైద్య ఖర్చులు సుమారు పది లక్షల వరకు ఖర్చ ఖర్చు అయినాయి,కడు



నిరుపేద కుటుంబమైన సమ్మయ్య కుటుంబానికి డాక్టర్ బి.ఎన్ రావు తమ ఫౌండేషన్ ద్వారా ఇరవై వేలు ఆర్థిక సాయం చేసి వారి కుటుంబానికి అండగా నిలబడ్డారు, అంతేకాకుండా ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి పేషెంట్ కి తగిన వైద్యం అందించాలని కోరారు.

# ధర్మ సత్రంగా మారి, దయనీయంగా మారిన వీణవంక ఓల్డ్ జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్..





**- చదువుల బడి తాగుబోతులకు అడ్డాలు ...**
**- చదువు నేర్పిన బడిని కాపాడలని .. పూర్వ విద్యార్థుల ఆవేదన...**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 2. వీణవంక మండల కేంద్రంలోని పాత జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ధర్మ సత్రంగా మారి, నేడు దయనీయమైన పరిస్థితుల్లో దర్శనమిస్తుందని, అసాంఘిక కార్యక్రమాలకు తాగుబోతులకు అడ్డగా మారిందని, చదువు నేర్పిన బడిని రక్షించాలని, పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎందరో ఉత్తమమైన స్థానాలు అధిరోహించారని, టీచర్లుగా, పోలీస్ ఆఫీసర్లుగా, లాయర్లుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా, అనేక శాఖలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులుగా, ప్రవేట్ ఉద్యోగులుగా, కంప్యూటర్ రంగాలలో నిష్ణాతులైన వారిని ఎందరినో తయారుచేసిన చదువులమ్మ.. ఆనాటి గుర్తులు.. ఈనాడు కనుమరుగవుతున్నాయని, పూర్వ విద్యార్థులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. పిల్లలు ఆడుకునే ఆట స్థలంలో కొత్త బిల్డింగ్ నిర్మాణం చేసి, పాత పాఠశాలను ధర్మసత్రం చేశారని, పాఠశాలలో పి హెచ్ సి సబ్ సెంటర్, అంగన్వాడి సెంటర్, గ్రంథాలయం, 108 సిబ్బంది కి వేచి ఉండే గది, నర్సరీ, ప్రభుత్వ సంబంధమైన ట్రైనింగ్లకు, పోలింగ్ కేంద్రాలకు,స్టోర్ రూమ్లకు వాడడం జరుగుతుందని, అదికాక స్కూలు లో ప్రైవేట్ వ్యక్తుల వాహనాలు పార్కింగ్ చేయడం, సాయంత్రం సరదాల కోసం పార్టీలు చేసుకోవడం, మద్యం సీసాలు, డబ్బాలు అనేకమార్లు దర్శనమిస్తున్నాయని, పాఠశాల వాతావరణాన్ని చెత్తాచెదారంతో కలుషితం చేస్తున్నారని, ఒకవైపు విద్యా సంస్థలకు సరిపడా సదుపాయాలు లేక, వీణవంక ఎం జె పి ని హుజురాబాద్ లో అద్దె భవనంలో నడిపిస్తుంటే, ఇక్కడ మాత్రం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా.. పాత జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను అన్ని శాఖలకు వాడుకుంటూ, పాఠశాలను దుర్భర పరిస్థితి తీసుకొచ్చారని, మా పాఠశాలను కాపాడాలని పూర్వ విద్యార్థులు అధికారులను వేడుకుంటున్నారు.

# ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**- అలువాలధర్మయ్య బోయినిపల్లి మండల కాంగ్రెస్ కార్యదర్శి**



బోయినిపల్ల(తెలంగాణ పత్రిక,ఏప్రిల్, 02)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో తొమ్మిదేళ్ల పాలన కెసిఆర్ గవర్నమెంటు ఏం చేసిందంటే 100 ఎకరాల భూస్వాములకు రైతుబంధు ఇచ్చింది పేదోళ్లకు భూమి లేని వాళ్లకు ఏమి చేయలేదు ఇప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి, మరియు మరియు ఎమ్మెల్యే మేడిపల్లి సత్య%శీ%, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులు ఇవి 500 గ్యాస్ సిలిండర్ మా అక్క చెల్లెళ్లకు ఆడబిడ్డలకు బస్సు ఫ్రీ పనికహార పథకం పేదోళ్లుకు మనిషికి 12,000 ఇస్తున్నారు పతి ఇంటింటికి కరెంటు బిల్లు ఫ్రీ ప్రతి గ్రామంలో ఇల్లు లేని వాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారు. ఉగాది నుండి ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇస్తామని చెప్పారు అటువంటి ఎన్నో మంచి పథకాలు పనులు చేస్తుంది కాంగ్రెస్ గవర్నమెంటు కాబట్టి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ను గెలిపించుకుంటే చాలా అభివృద్ధి జరుగుతుందని బోయినిపల్లి మండల కాంగ్రెస్ కార్యదర్శి అలువాల ధర్మయ్య, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆకాష్ విద్యాసంస్థ పై చర్యలు తీసుకోవాలి






**- ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2: కరీంనగర్ నగరంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల వెళ్లే దారిలో ఉన్న ఆకాష్ విద్యా సంస్థ కోచింగ్ ల పేరిట వేలాది రూపాయలు దోస్తుందని దీనిని అరికట్టడంలో విద్యాశాఖ పూర్తిగా విఫల%శీ%చెందిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ విమర్శించారు. జెయియి మెయిన్స్, నీట్, ఎంసెట్ కోచింగ్ ల పేరిట విద్యార్థుల నుండి నిలువు దోపిడీకి పాల్పడుతున్నారని దేశంలో ఎక్కడో వచ్చిన వారి విద్యా సంస్థలో ర్యాంకులు ఇక్కడ చూపిస్తూ ఇక్కడి విద్యార్థులను ఆకర్షించేందుకు పలు రకాలుగా యాడ్లు ఇస్తూ ప్రచారం చేసుకుంటూ మా విద్యాసంస్థలో చదివితే మీకు ర్యాంకు తప్పకుండా వస్తుంది అని మాయ మాటలు చెబుతూ కోచింగ్ ల, పుస్తకాలు , టీ షర్ట్స్ పేరా కోట్లాది విద్యా వ్యాపారాన్ని కొనసాగించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యొక్క విద్యాసంస్థల చేరితే ర్యాంకు తక్కువ వచ్చిన మళ్లీ కోచింగ్ తీసుకుని తప్పకుండా ర్యాంకు వస్తుందని సంవత్సరాల తరబడి కోచింగ్ లు ఇస్తూ నిలువు దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. విద్యార్థులు ఇలాంటి విద్యాసంస్థల మాయమాటల ఉచ్చులో పడకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని తప్పుడు ప్రచారం చేస్తూ కోట్ల రూపాయలు విద్యార్థుల నుండి దోచుకుంటున్న ఆకాష్ విద్యా సంస్థపై విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆకాష్ విద్యాసంస్థల ఆగడాలపై ఉద్యమాలు చేస్తామని బ్రాహ్మణపల్లి యుగంధర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# కొడిమ్యాల వేంకటేశ్వర స్వామి ఆలయమునకు విరాళం



కొడిమ్యాల ఏప్రిల్ 02.( తెలంగాణ పత్రిక) కొడిమ్యాల మండల కేంద్రంలో పునఃనిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు కొడిమ్యాల వాస్తవ్యులు ఏర్రోజు మణెమ్మ (కీ"శే" బ్రహ్మయ్య ) కుటుంబ సభ్యులు కట్ట భాస్కర్-భాగ్యలక్ష్మి కుమారుడు ప్రణయ్ కూతురు ప్రవల్లిక ల కుటుంబం ఆలయానికి శాశ్వత చందా దారులుగా 25,111=00/-(ఇరువై అయిదు వేల నూట పదకొండు రూపాయలు )ఆలయ నిర్మాణకమిటీ సభ్యులకు అందజేశారు.ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామివారి మంగళ శాసనములతో ఆశీర్వదించారు.ఆలయ నిర్మాణానికి,అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ,భక్తులు,గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఆలయానికి వస్తు రూపేనా ధన రూపేనా సహకరించాలని కోరారు.ఆత్మీయ మిత్రులకు స్వామివారి అనేక అనేక మంగళ శాసనములు

# ఢిల్లీలో పోరు గర్జనలో సిరిసిల్ల బిసి శ్రేణులు

**- పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదించాల్సిందే నని గర్జించిన పర్శ హనుమాండ్లు**



సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 2(తెలంగాణ పత్రిక)న్యూఢిల్లీలో బుధవారం జంతర్ మంతర్ వద్ద బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో జరిగిన బిసి పోరు గర్జనకు రాజన్న సిరిసిల్ల నుంచి బీసీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 29% నుండి 42% రిజర్వేషన్స్ పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్ ఉభయసభల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ న్యూఢిల్లీలో బీసీ పోరు గర్జన చేపట్టారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హనుమాండ్లు హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇతర ఎమ్మెల్యేలు ఎంపీలు పాల్గొన్నారనీ, సిరిసిల్ల జిల్లా నుండి కూడా సుమారు 400 మంది బిసి శ్రేణులు పాల్గొనడం విశేషంగా పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం 42% బిసి రిజర్వేషన్ల పెంపును తక్షణమే ఆమోదించాలని ఈ సందర్భంగా నినదించినట్లు పేర్కొన్నారు. బీసీ పోరు గర్జన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పర్శ హనుమాండ్లు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీలో జరిగిన పోరులో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు వీరవేని మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు తడుక కమలాకర్, నాయకులు బచ్చు ప్రసాద్, ఇల్లంతకుంట తిరుపతి, శ్రీకాంత్, సబ్బని వేణు, కుసుమ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు మంచి పోషకాహారం...



రాయికల్ ఏప్రిల్ 2 (తెలంగాణ ప్రతిక):రాయికల్ మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడి కేంద్రం సిడిపిఓ మమత ఆధ్వర్యంలో రాయికల్ సెక్టార్ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ ఫ్రీ స్కూల్ నమోదు శాతం పెంచాలని, పిల్లల ఎదుగుదల ప్రతినెల పర్యవేక్షిస్తూ, తల్లులకు గృహ సందర్శన ద్వారా సలహాలు ,సూచనలు అందిస్తూ, తక్కువ బరువు ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలుపుతూ, అంగన్వాడి కేంద్రం నుండి అందించే సేవలు ప్రతి కుటుంబం అందుకోవాలని, ఎండాకాలం ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నందున పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని వారికి సరి అయిన పోషకాహారం అందించాలని తల్లులకు తెలపాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, రాయికల్ సెక్టర్ అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ప్రారంభించిన పురమల్ల




కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2:భారతరాజ్యాంగం పట్ల ఢిల్లీ పార్లమెంటులో.... అనుచిత వాఖ్యలను ఖండిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్.. రాజ్యాంగ పరిరక్షణ యాత్రనుబుధవారం కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం, కరీంనగర్ రూరల్ మండలంలోని జూబ్లీనగర్ గ్రామంలో కరీంనగర్ సుడా చైర్మన్ కొమటి రెడ్డి నరేందర్ రెడ్డి , %మీుజ% అభ్యర్థి వుట్కూరి నరేంధర్ రెడ్డి (ఆల్ఫోర్స్) రూరల్ మండల కో-ఆర్డినేటర్ మామిడి అనిల్ తో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురమల్ల శ్రీనివాస్ జాతీయ పతాక ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం పాదయాత్ర చేస్తూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఈ 16 నెలల్లో చేసిన, ఇచ్చిన సంక్షేమ పథకాల గురించి తెలియచేశారు.ఈ సందర్భంగా పురమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనేది నైతిక విలువలు, దేశ భద్రత ప్రజల హక్కులను కల్పించేలా నిర్మించినదని దాన్ని అవమానించేలా మాట్లాడడం సభబు కాదని, దేనికి ఉండే విలువ దానికి తప్పక ఉంటుంది అంతే కానీ ఒక్కదాన్ని తగ్గించి మరోదాన్ని చూపించడం సరియైన పద్ధతి కాదని అలాగే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పని చేసిన అది ప్రజలకు, రాష్ట్రానికి ఉపయోగపడేలాగా ఉంటుందే తప్పించి వేరే ఏ ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని, దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కరీంనగర్ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంరెడ్డి రాం రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సుదర్శన్, వివిధ గ్రామాల అధ్యక్షులు, కరీంనగర్ డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళి



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అభ్యున్నతి కోసం, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తి భవిష్యత్తు తరాలకు ఆదర్శమని అన్నారు. సామాజిక సమానత్వానికి పాటుపడిన మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, గౌడ సంఘం ప్రతినిధులు, బిసి సంఘాల నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గౌడ సంఘంగుగ్గిళ్ళ శ్రీనివాస్ గౌడ్,మాచెర్ల అంజయ్య గౌడ్, జక్కే వీరస్వామి, తాళ్ళపల్లి హరికుమార్ గౌడ్,సంపునూరి మల్లేశం గౌడ్, మునిగల సుధాకర్ గౌడ్,బుర్ర ముత్తయ్యా గౌడ్,పురుషోత్తం సుగుణకార్,ఆశిష్ గౌడ్,సాగర్ గౌడ్,అనిల్ గౌడ్ గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లో యువజన కాంగ్రెస్ ముందుండాలి..

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జి అబ్దుల్ అమీర్**




కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2: కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లో యువజన కాంగ్రెస్ ముందుండాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జిల్లా ఇంచార్జి అబ్దుల్ అమీర్ అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అబ్దుల్ అమీర్, రాష్ట్ర కార్యదర్శి ఎరంశెట్టి వినోద్ పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ కలసికట్టుగా పని చేయాలన్నారు. త్వరలో జిల్లా అంతటా పర్యటిస్తామని అన్నారు. రాష్ట్ర మరియు జాతీయ నాయకత్వం ఇచ్చే ప్రతి పిలుపు లో మండల స్థాయి నుండి రాష్ట్ర కమిటీ వరకు ఉన్న అందరూ పాలుపంచుకోవాలని అన్నారు. హెచ్ సి యూ భూముల మీద ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని, సామాజిక మాధ్యమంలో చురుకుగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు, ఫహద్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు కృపసాగర్, హుజురాబాద్ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, మానకొండూరు అధ్యక్షుడు అట్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపెల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు, నాగరాజు, కరీంనగర్ మండల అధ్యక్షుడు గట్టు ప్రశాంత్, నగర అధ్యక్షుడు ఉప్పరి విశాల్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఓరుగంటి కిషోర్, తోర్తి అరవింద్, ఎల్లపల్లి సిద్ధార్థ్, చిన్నాల శ్రీకాంత్, వెలమ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ లో విద్యుత్ సరఫరా నిలిపివేత...

రాయికల్ ఏప్రిల్ 2 (తెలంగాణ ప్రతిక):రాయికల్ 33కె.వి ఫీడర్‌లో నిర్వహణా పనులు చేపడుతున్న కారణంగా 03/04/2025 (గురువారం) ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నాం 02:00 గంటల వరకు 33/11 కె.వి రాయికల్ ఉపకేంద్రం మరియు దీని పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయడంతో వ్యవసాయదారులు మరియు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని అసిస్టెంట్ ఇంజనీర్ తుమ్మల నవీన్ కోరారు.

# పేదవాడి కడుపు నిండడానికి సన్నబియ్యం పథకం



ఎలిగేడు, ఏప్రిల్ 02, (తెలంగాణ పత్రిక) – ఎలిగేడు మండల్, ధూళికట్ట గ్రామంలో, ఏ ప్రభుత్వం చెయ్యని మంచి పనిని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రమే చేశామని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి వేస్తే ఉరి అని చెప్పిన మాటల నుండి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టే స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తీసుకోవచ్చామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా, సీఎం పథకాలు రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని, ధనిక పేద తేడా లేకుండా ప్రతి రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారునికి సన్న బియ్యాన్ని అందజేస్తామని భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు, రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, ఎమ్మార్వో బషీరుద్దీన్, ఎంపీడీవో భాస్కరరావు, ఎంపీఓ ఆరిఫ్, ఆర్ ఐ జయలక్ష్మి, చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు సంతోష్ రావు, సామ రాజేశ్వర్ రెడ్డి, పరశురాములు గౌడ్, వెంకటేశ్వర్ రావు, వామన్ రావు, రమేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్గి తెగులు నివారణకై డ్రోన్ తో పిచికారి



కొడిమ్యాల ఏప్రిల్ 2. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలోని పూడూరు గ్రామంలో ఈరోజు బండ రమణారెడ్డి నాలుగు ఎకరాల 10 గుంటల పొలంలో జె.జి.ఎల్.– 24423 సాగు చేయగా ప్రస్తుతం 130 రోజుల పంట కాలంలో అగ్గి తెగులు మరియు మెడవిరుపును గమనించిన పూడూరు రావేప్ విద్యార్థినులు కౌలుదారులు బండ మహేందర్ రెడ్డి కి సూచించగా 12 లీటర్ల సామర్థ్యం గల డ్రోన్ తో ఈసో ప్రొతొలెన్ ఒక లీటరు మరియు సెన్సా ఒక లీటరు పిచికారి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రావేప్ విద్యార్థినులు స్రవంతి, స్పందన, సోనీ ,సత్య ,జోష్ణ మరియు అభ్యుదయ రైతు వెలుముల రామిరెడ్డి. పాల్గొన్నారు.

# నూతన ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరం



మెట్టుపల్లి, ఏప్రిల్, 02, ( తెలంగాణ పత్రిక) మెట్టుపల్లి పట్టణంలో నూతనంగా షణ్ముఖ హాస్పిటల్ అండ్ హెర్ కేర్ సెంటర్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి కరం, ఐఎంఏ పట్టణ అధ్యక్షులు డాక్టర గంగాసాగర్ ప్రారంభించారు.షణ్ముఖ హాస్పిటల్ ప్రోప్రైటర్ కొమిరెడ్డి శేషు దంపతులు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొమిరెడ్డి కరమ్ ని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగసాగర్ ని మరియు ముఖ్య అతిథిగా వచ్చిన డాక్టర్లను శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కొమిరెడ్డి శేషు ,డాక్టర్ గడ్డం రమేష్ రెడ్డి, డాక్టర్ పద్మా రెడ్డి ,డాక్టర్ నిర్మల్ రెడ్డి, డాక్టర్ సాగర్ ,మాజీ కౌన్సిలర్ రాజయ్య , ఎర్రోళ్ల హనుమాన్లు ,ఆకుల ప్రవీణ్, ఎండి రైస్ ,సురభి అశోక్, కోరుట్ల రాజు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పెంపు 42 శాతం ఆమోదించకపోతే మోదీ పై యుద్ధం తప్పదు

**- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరు గర్జన జిల్లా నుంచి భారీగా తరలి వచ్చిన బీసీ శ్రేణులు**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రం లో విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికలలో పెంచిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల ను కేంద్రం ఆమోదించక పోతే ప్రధాన మంత్రి మోదీ పై యుద్ధం చేయక తప్పదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై హెచ్చరిస్తు తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో బీసీలకు 29 శాతం నుండి 42 శాతం రిజర్వేషన్స్ పెంచుతూ బీసీ బిల్లును ఆమోదించి దాన్ని కేంద్రంకు పంపిన సందర్భంగా ప్రధాన మంత్రి మోదీ పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రవేశపెట్టి ఆమోదించి రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిది లో చేర్చాలని బుధవారం రోజున న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ పోరు గర్జన చేపట్టామని హన్మాండ్లు తెలిపారు,ఒక బీసీ సంక్షేమ సంఘం చేపట్టిన సభకు ఒక ముఖ్యమంత్రి తో పాటు 13 రాష్ట్రాల ఎంపీలు 16 రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనడం దేశం లోనే తీవ్ర చర్చనీయాంశం అయిందని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు పేర్కొన్నారు,భవిష్యత్ లో బీసీ ల హక్కుల సాధనకు మార్గం కనబడుతున్నదని బీసీల ఐక్యతకు ఇదే నిదర్శనం అని పర్ష హన్మాండ్లు అన్నారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ ,వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మరి ఇతర ఎమ్మెల్యేలు ఎంపీలు పాల్గొన్నారని పర్ష హన్మాండ్లు అన్నారు పోరు గర్జన పేరిట న్యూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి భారీ ఎత్తున దాదాపు 400 మంది బీసీ శ్రేణులు పాల్గొనడం ఇక్కడ విశేషం అని పర్శ హన్మాండ్లు అన్నారు,బీసీ పోరు గర్జన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పర్ష హన్మాండ్లు కృతజ్ఞతలు తెలిపారు,ఢిల్లీ లో ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు వీరవేణి మల్లేశ్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు తడుక కమలాకర్ నాయకులు బచ్చు ప్రసాద్,ఇల్లంతకుంట తిరుపతి,శ్రీకాంత్,సబ్బని వేణు,కుసుమ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు,

# రేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం పంపిణీ

**- గత ప్రభుత్వాలు చేయలేని ఒక చరిత్రాత్మకమైనది.**

**- ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ.**

**- కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల సురేష్.**

హుజరాబాద్ ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక)ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల సురేష్ ఆధ్వర్యంలో చౌకధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు.హౌదారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నామనిహౌతెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నేరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని ఒక చరిత్రాత్మకమైన పనిని కేవలం సంవత్సరంన్నర కాలంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని ఆయన స్పష్టం చేశారు.హౌ గత పది సంవత్సరాలలోహౌ రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తుందని పేర్కొన్నారు. పేద ప్రజలకు పోషకాలతో కూడిన నాణ్యమైన బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ చారిత్రక పథకాన్ని ప్రారంభించిందనిహౌన్నారు. ఈ పథకం చారిత్రకమని, ఇది రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తుందని తద్వారా పేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని పేర్కొన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్నిహౌపట్టినట్లు తెలిపారు. ఈ పథకం అమలుతో నిరుపేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని తెలిపారు.రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ అనేది నిరంతరాయంగా కొనసాగుతుందని అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ చేస్తామనిహౌఆయన స్పష్టం చేశారు.సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారాహౌపేద కుటుంబాలకు



భారం తగ్గుతుందని తెలిపారు.హౌషన్ కార్డులు పంపిణీ చేపట్టి ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గుత్తికొండ రవికుమార్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గైకోడి రాజు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ గొడుగు శైలజ, కాంగ్రెస్ నాయకులు మేకల రామస్వామి,ఎల్లయ్య సంజీవ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ,అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని పరిరక్షిస్తాం

**- రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం ఖూనీ చేస్తుంది.**

**- బాపు చూపిన బాటలో,అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం.**

**- వాడ,వాడలా గ్రామ,గ్రామాన రాష్ట్రీయ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభం.**

**- త్వరలోనే మూడు రంగుల రేషన్ కార్డుల పంపిణీ.ప్రణవ్.**

దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి,రాజ్యాంగ ఉల్లంఘనకు బీజేపీ ప్రభుత్వం పాల్పడుతుందని ఇది దేశ సమగ్రతకు భంగం వాటిల్లుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున జమ్మికుంట పట్టణ పరిధిలోని 15వ వార్డులోని కేశవాపూర్ లో ఏఐసీసీ ఇచ్చిన పిలుపుమేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాష్ట్రీయ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఘనంగా ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా బీజేపీ నాయకులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరిచారని దీనికి క్షమాపణ చెప్పి,మంత్రి పదవి నుండి



వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ పాదయాత్రతో గ్రామ,గ్రామాన వాడ,వాడలా బీజేపీ అవలంభిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు.దేశ సమగ్రతకు తామందరం పాల్పడతమని ప్రతిజ్ఞ చేశారు.డప్పు చప్పుళ్ళతో వాడ,వాడలా తిరుగుతూ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించారు.సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రణవ్..దేశంలో ఏ ప్రభుత్వం చేయనట్టుగా రేషన్ కార్డు లబ్దిదారులకు సన్నబియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందజేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున జమ్మికుంట



పట్టణ పరిధిలోని 15 వార్డులో,జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల,మడిపల్లి గ్రామాల్లో ఉచిత సన్నబియ్యం కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు.ఉచిత సన్నబియ్యం పథకం ద్వారా ప్రభుత్వంపై ఏటా 2300కోట్ల పై చిలుకు భారం పడుతున్న పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఒక్కొక్కటిగా పనులు చేస్తూ వస్తున్నామని రాబోయే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# రియల్ ఎస్టేట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

**- హైదరాబాద్ లో గల సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ ను పెట్టుకున్నారా అని బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి లోక బాపు రెడ్డి అన్నారు...**

**- సెంట్రల్ యూనివర్సిటీకి సంబందించిన 400 ఎకరాల భూములను వేలం ద్వారా అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు....**

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2 %ఎజఖ% విద్యార్థులపై విచక్షణ రహితంగా పోలీసులు జరిపిన లాఠీ చార్జిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు...రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు అంటే భయమని ఉగాది పండుగ రోజున,కోర్టులకు సెలవు ఉన్న రోజులు విద్యార్థులను అరెస్టు చేయడం అరాచకం అన్నారు. ఉగాది పండుగ రోజున విద్యార్థులపై పోలీసులు దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు ఇచ్చిన గిఫ్ట్ అని అన్నారు..విద్యార్థుల భవిష్యత్తును బలి తీసుకొని 400 ఎకరాలు అమ్మేందుకు ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు విద్యార్థుల గలాన్ని అణిచివేయడం ప్రజాస్వామ్యానికి వెన్నుపోటుగా పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతులను అణగదొక్కడమే కాంగ్రెస్ విధానమా అని ఆయన ప్రశ్నించారు. యూనివర్సిటీల భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.దొంగ రాత్రి బుల్డోజర్ లను దింపి భూమి చదును చేయించడం దుర్మార్గం చర్య అని ఆ రాత్రి వేళలో పక్షులు,జంతువులు మూగ జీవులు కేకలు పెడుతున్న కానికరం లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు..ప్రజలు అన్ని గమనిస్తున్నారని ,విద్యార్థులు రాబోయే రోజుల్లో మంచి గుణపాటం కాంగ్రెస్ ప్రభుత్వం నకు చెప్తారని అన్నారు..ఈ కార్యక్రమం లో వారి వెంట భూషన్ రావు పేట్ మాజీ ఎంపీటీసీ కొండ



ఆంజనేయులు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిట్ల శంకర్,పురుకుటపు గంగారెడ్డి, సూర్నేని వినోద రావు, గడ్డం శేఖర్ రెడ్డి, బద్దం మహేందర్, ముసుకు భాస్కర్ రెడ్డి,కరిపెల్లి అంజయ్య,జావిడి తిరుపతి,ముస్క శ్రీనివాస్,ముసుకు కృష్ణారెడ్డి, కారంగుల రాజారెడ్డి తదితరులు ఉన్నారు

## గ్రూప్-4 నుంచి గ్రూప్-1 అధికారిగా..




హుజూర్ నగర్,ఏప్రిల్2,(తెలంగాణ పత్రిక) ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో హుజూర్ నగర్ కు చెందిన యరగాని నవీన్ గౌడ్ 472 మార్కుల తో రాష్ట్రస్థాయిలో 210వ ర్యాంక్ సాధించారు. ప్రస్తుతం గ్రూప్-4 ఉద్యోగం చేస్తూనే ఆయన గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికయ్యారు. నవీన్ గౌడ్ 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు హుజూర్ న గర్ లో, నాగార్జునసాగర్ గురుకుల పాఠశాలలో 8, 9, 10 వరకు విద్యనభ్యసించారు.. ఇంటర్ విజయవాడలో, ఐఐటీ బాంబేలో ఇంజనీరింగ్ చదివారు. నవీన్ గౌడ్ గ్రూప్-1 ఉద్యోగం సాధించడంతో అతడి తల్లిదండ్రులు యరగాని జయలక్ష్మి, గురవయ్య హర్షం వ్యక్తం చేశారు. అభినందనలు తెలిపిన వారిలో వట్టికూటి మధు, సమత , యరగాని ప్రశాంత్, స్పందన, వట్టికూటి గురవయ్య ,నరసమ్మ ప్రసాద్ ,సుజాత, పరాషర్ ,స్వాతి, కాసాని రాంబాబు,శ్రీను ,సత్యం, శ్రీపతి, సాయి తదితరులుపాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి..







### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-2 జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నగరంలోని శివాజీనగర్ లో గల 21వ నెంబర్ రేషన్ షాపును కలెక్టర్ బుధవారం సందర్శించి, లబ్ధిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తన వెంట ఉన్న అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఏ ఒక్క దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వలు లేవు అనే ఫిర్యాదులు రాకూడదని అన్నారు. జిల్లాలో రేషన్ కార్డులు కలిగిన 4,02,154 కుటుంబాలలోని 13,10,012 మంది సభ్యులకు ప్రతీ నెల 8248.076 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మంగళవారం నుండి సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, బుధవారం మధ్యాహ్నం నాటికి 3183.095 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ పూర్తయ్యిందని, మొత్తం కోటాలో 38 శాతం పంపిణీ జరిగిందని కలెక్టర్ వివరించారు. కాగా, జాప్యానికి తావు లేకుండా సకాలంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సహాయ అధికారి రవి రాథోడ్, రేషన్ డీలర్ హిమబిందు, రేషన్ డీలర్ల సంఘం జిల్లా కార్యదర్శి పార్థసారథి, నగర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి విక్కీ యాదవ్ తదితరులు ఉన్నారు.

## టిఫిన్ సెంటర్లపై ఇన్స్పెక్షన్ సానిటరీ ఇన్స్పెక్టర్ 3 జోన్ మహిపాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-2మున్సిపల్ కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్ సానిటరీ సూపర్వైజర్ తదితరుల ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో3వ జోన్ పరిధిలోని పెద్ద బజార్, శివాజీ నగర్ నందు పలు టిఫిన్ సెంటర్లు తనిఖీలు చేయడం జరిగింది పరిశుభ్రత పాటించని టిఫిన్ సెంటర్లకు జరిమానాలువిధించడం జరిగిందని సానిటరీ ఇన్స్పెక్టర్ మహిపాల్ తెలిపారు. పరిశుభ్రత పాటించకుంటే తప్పకుండా జరిమానాలు విధిస్తామని దానినే రిపీట్ చేస్తే లైసెన్సులు క్యాన్సల్ చేస్తామని ఇడ్లీ సెంటర్ మూసేపిస్తామని నిర్వాహకులకు హెచ్చరించారు.

# సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండించిన ఏఐఎఫ్డిఎస్...

కామారెడ్డి, ఏప్రిల్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం కు వ్యతిరేకంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో భూముల వేలాన్ని ఆపాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు జేసీబీని అడ్డుకుంటూ విద్యార్థులు చేస్తున్న ఆందోళనను విచ్ఛిన్నం చేసి అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్య అని రెస్ట్ చేసిన విద్యార్థి సంఘం నాయకులను తక్షణమే వెటర్నరీ విడుదల చేయాలని ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కార్యదర్శి జబ్బర్ కార్మిక సంఘం నాయకులు సదానందం డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమించుకొని వేలం వేసేందుకు సిద్ధమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారుల దాహం తీర్చేందుకే భూముల అమ్మకానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుంది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూమిని ఎరగా చూపి ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు తాకట్టుపెట్టే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా భూములనే కొల్లగొట్టేందుకు సిద్ధమైతే భవిష్యత్తులో యూనివర్సిటీలో ఉనికి ప్రమాదకరంగా మారునుంది. ప్రభుత్వాల నుండి ఎదురయ్యే ప్రమాదకర పరిస్థితిలను గమనించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు భవిష్యత్తులో ప్రయోగశాలలకు అవసరమైన భూములు చేజారిపోతే భవిష్యత్ తరాల విద్యార్థులకు యూనివర్సిటీ ఉనికికి ప్రమాదమని న్యాయబద్ధంగా భూముల రక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కి అక్రమ అరెస్టులకు పాల్పడుతుంది. కెసిఆర్ ను తరిపించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది. ఇలాంటి నియంతృత్వ విధానాలను కొనసాగించిన కేసీఆర్ ను గద్దె దింపి కాంగ్రెస్ ను అధికార పీఠాన్ని ఎక్కిస్తే విద్యార్థులని చూడకుండా పోలీసులతో దుశ్చర్యాలను కొనసాగిస్తుంది. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి పోలీసులు వెనకకు వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. భూముల అమ్మకాన్ని విరమించుకోవాలి. లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను విడుదల చెయ్యాలి. లేనిపక్షంలో పార్టీ విద్యార్థి యువజన ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## రేషన్ షాపులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-2 జిల్లా కేంద్రంలోని చంద్రశేఖర్ కాలనీలో గల పలు రేషన్ దుకాణాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన నేపథ్యంలో, లబ్ధిదారులకు సజావుగా బియ్యం పంపిణీ చేస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. 23, 31 నెంబర్ రేషన్ షాపులను సందర్శించి, బియ్యం పంపిణీ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలలోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా బియ్యం నిల్వలు కేటాయించబడ్డాయా అని ఆరా తీశారు. ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో బియ్యం పంపిణీ జరిగింది, ఇంకా ఎంత మందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంతరాలు తావులేకుండా సజావుగా బియ్యం పంపిణీ జరిగేలా చూడాలని రేషన్ డీలర్లు సంధ్యారాణి, గంగామణిలను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

### - బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్:-2 సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తి అందరికీ అనుసరణీయమని వక్తలు పేర్కొన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉ ందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ కనబర్చిన పోరాట తెగువ అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి రాచరిక వ్యవస్థలోని దౌర్జన్యాలను ఎండగడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ వేలాది మందితో సైన్యాన్ని సమీకరించుకుని పన్నులు లేని వ్యవస్థను నెలకొల్పి గొప్ప పరిపాలనను అందించారని కొనియాడారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గీత కార్మికులు ఐకమత్యంగా ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి స్రవంతి, సహాయ అధికారి నర్సయ్య, సి.గంగాధర్, గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ గౌడ్, గౌడ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారయ్య గౌడ్, నాయకులు చెరకు లక్ష్మణ్ గౌడ్, రత్నాకర్ గౌడ్, తాళ్లపల్లి రాజా గౌడ్, సేపూరి సుమన్ గౌడ్, నాగరాజు గౌడ్ బండి సాయా గౌడ్ మాజీ కార్పొరేటర్ ఉమా శ్రీనివాస్ గౌడ్, అధిక సంఖ్యలో గీత వృత్తిదారులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ ను వెంబడించి పట్టుకున్న పోలీసులు..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-2 నగరానికి చెందిన ఓ రౌడీ షీటర్ ను నవీపేట్ పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే..నిజామాబాద్ నాగారంకు చెందిన సిద్దు అలియాస్ మైమూద్ బేగ్ ను నవీపేట్, నిజామాబాద్ ఐదో టౌన్ పరిధిలో కార్లను తగలబెట్టిన కేసులో నిందితుడిగా ఉన్నాడు. సదరు వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తుండగా బోధన్ లో తప్పించుకునే ప్రయత్నం చేశాడు.కానీ ఎట్టకేలకు అక్బర్ నగర్ వద్ద కారుతో పరారీ అవుతూ కల్వర్టును ఢీ కొట్టి బోల్తా పడగా పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# బోనస్ స్కాంపై విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలి

### - సిపిఐ డిమాండ్.

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2.కోటగిరి మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ, రైతుల ఆధ్వర్యంలో సహకార సంఘం కోటగిరి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్.రాములు మాట్లాడుతూ.... కోటగిరి గ్రామ సొసైటీకి గత ఖరీఫ్ లో వరి ధాన్యం అమ్మిన రైతుల జాబితాను బహిర్గతం చేయాలని, వారు డిమాండ్ చేశారు. సంఘ చైర్మన్ సిద్ధూ, కార్యదర్శి విట్టల్ ను వేంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కోటగిరి గ్రామ మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, కాపుగాండ్ల శ్రీనివాస్, ఎండి. ఇస్మాయిల్, శ్రీహరిలతోపాటు పలువురు అవినీతికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి నుండి బోనస్ డబ్బులు రికవరీ చేయాలన్నారు. సహకార సంఘంలో బోనస్ డబ్బులు స్వాహా చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కోటగిరి సహకార సంఘం నుండి శ్రీ సాయి అగ్రో ఇండస్ట్రీస్, ఓం సాయి ట్రేడర్స్, ఎస్.ఏ. ట్రేడర్స్ , జిఎంకె. రైస్ మిల్లులకు ద్వారా ట్రక్ షిట్ తో రైతుల పేర్లతో ఎన్ని క్వింటాల వడ్లు పంపారు. అనే విషయాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రంలో వడ్లు అమ్మకుండానే దొంగ పేపర్లు సృష్టించి కౌలునామా పేర్లతో ఎంఎస్ పి రేట్ల డబ్బులు అక్రమార్కుల ఖాతాలోకి జమ అయిన వెంటనే బోనస్ డబ్బులు మింగేశారాని ఆయన తెలిపారు. దీనిపై పూర్తిస్థాయిలో విజిలెన్స్ శాఖ అధికారులతో విచారణ జరిపి బోనస్ డబ్బులు కాజేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు. సొసైటీ చైర్మన్ సొసైటీ కార్యదర్శి ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్ సిబ్బందిపై కొనుగోలు కేంద్ర ఇన్చార్జ లతోపాటు కోటగిరి గ్రామంలో ఉన్న రైస్ మిల్ యజమానులపై అగ్రికల్చర్ అధికారిపై న్యాయ విచారణ చేసి బోనస్ డబ్బుల స్కామును పూర్తిస్థాయిలో బయటకు తీయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి ఏ విటల్ గౌడ్ మాట్లాడుతూ.... వర్షాకాలంలో చాలామంది రైతులు ప్రైవేటు వ్యాపారస్తులకు రైస్ మిల్లులకు వడ్లను 2060 రూపాయలకు అమ్ముకున్నారన్నారు. వాటిని ఆసరా చేసుకొని సొసైటీ చైర్మన్ ఆయన అనుచరులు రైస్ మిల్ యజమానులతో మిలాఖత్ అయి బోనస్ డబ్బులు 500రూపాయలు మద్దతు ధరలో 300 రూపాయలు మొత్తం క్వింటాలకు 800 రూపాయలు స్కామ్ చేశారన్నారు. సీఎంఆర్ పేరుతో ఈ వడ్లనురైస్ మిల్లులకు కట్టబెట్టారన్నారు.రైస్ మిల్లులపై చట్టరీత్య చర్యలు తీసుకొని సీఎంఆర్ సంబంధించిన అలాట్మెంట్ నిలిపివేయాలని రైస్ మిల్లులను సీజ్ చేయాలన్నారు... రైతులకు సంబంధించి బోనస్



పైన ఇంత అవినీతి జరిగినా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అనుచరుల పైన ఎందుకు చర్యలు తీసుకుంటా లేరని మండి పడ్డారు. రైతు సంక్షేమం కొరకే పార్టీ మారనని చెప్పి మోసం చేస్తున్న వ్యక్తులను ఎందుకు కాపాడుతున్నారని ఆయన విమర్శించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్ల గంగాధర్, బు డాల రాములు, కోటగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్, మాజీ ఎంపీటీసీ సలీం, కూచి సాయిబాబు, నజీర్, నల్ల నరసయ్య, బూడాల శివరాజు, హనుమాన్లు, సో హెల్, వాజిద్, పాకాల సాయిలు, ఆకుల లక్ష్మణ్, ఎర్ర సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మాకు తాకట్టు పెట్టండి..

# మీకు రుణాలు ఇస్తాం..!?


తెలంగాణ పత్రిక
www.telanganapatrika.in
29 Mar 2025 - Page 17

అయ్యా ఈ భవంతు అక్రమ! సక్రమ!


ప్రభుత్వ అధికారికి అసైన్మెంట్ పట్టా చేసిన ఘనులు?

- చేసింది 200 గజాలు అయితే 300 గజాలు ఎట్లా అయ్యాను!- ప్రస్తుతం 500 గజాలలో బహుళ అంతస్తులు నిర్మాణాల - 58 59 జీవో ఉద్దేశం బహుళ భవంతులను నిర్మించవచ్చా! - ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ చేసిన గనులు ఎవరు? - కోట్ల రూపాయల ప్రభుత్వం భూమి కబ్జా వెనుక ఫోర్త్ఎస్టేటా! - అయ్యా కలెక్టర్ గారు ప్రభుత్వ భూములను కాపాడండి!



**మొదటి పేజీ తరువాయి**

**అశ్వరావుపేట ఏప్రిల్ 2(తెలంగాణ పత్రిక)** ఆయన ఒక ప్రభుత్వ ఉద్యోగి అయితే ఉద్యోగరీత్యా రెవెన్యూ కార్యాలయంలో పరిచయాలు ఏర్పాటు చేసుకుని హైవే రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వం భూమిపై కన్నేసి దానిని కబ్జా చేయాలని నిర్ణయించుకొని 1984 సంవత్సరంలోని సత్తుపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంటేషన్ నెంబర్. 34/1984.తో రిజిస్ట్రేషన్ కార్యక్రమాలను రహస్యంగా పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు ద్వారా కొనుగోలు చేశామని ప్రభుత్వ భూమిని తప్పుడు దిక్కులు నమూనాలను చూపించి రిజిస్ట్రేషన్ జరిపించినట్లు తేటతెల్లమవుతుంది అంతేకాకుండా ప్రభుత్వపరమైన బ్యాంకులను సైతం బురిడీ కొట్టించి రుణాలు సైతం పొందినట్టు తెలుస్తుంది కొనుగోలు చేసిన ప్రభుత్వం భూమి కేవలం 200 గజాలు ఉండగా మరో 300 గజాల స్థలాన్ని కబ్జా చేసివేరువేరు వ్యక్తులు ద్వారా కొనుగోలు చేసినట్లు నమ్మించి ప్రైవేట్ బ్యాంకులలో సైతం లక్షల్లో రూపాయలను రుణాలను తీసుకొని దర్జాగా బహుళ అంతస్తుల భవంతులను సైతం నిర్మించడం జరిగింది. ఇటువంటి ప్రభుత్వ స్థలాలను రిజిస్ట్రేషన్ జరిపే సందర్భంలో అధికారులు సైతం ఎలాంటి అభ్యంతరాలు పెట్టకుండానే చక చక పనులు ముగించి వారిని ఇంటికి తరలించడంలో అధికారుల వాహనాలను సైతం వాడినట్లు విశ్వసనీయ సమాచారం దీనికి ప్రధాన కారణం భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారటమే ప్రధానంసం నిజానికి ప్రభుత్వ సెక్టార్ బ్యాంకులకు నిబంధనలను ఎక్కువే కానీ నిరుపేద కుటుంబాలకు మాత్రమే అటువంటి నిబంధనలను వర్తిస్తా యని ఈ భవంతుపై రుణాలు ఇచ్చిన బ్యాంకులో మే నేజర్లను చూస్తే ప్రతి ఒక్కరికి అర్థమవుతుంది బడా బాబులకు షరతులు వర్తించవని నిజానికి స్థలాన్ని ఒకరి నుండి ఆరుగురు మేరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమా లు జరిపితే అది ఎలాంటి భూములు అయినప్పటికీ ప్రైవేటు భూమిలే అన్న ధ్యేమాతోనే కొందరు ఫోర్త్ ఎస్టేట్ ముసుగులో బ్యాంక్ మేనేజర్లను కాకా పట్టి లక్షల రూపాయలను రుణాలు తీసుకొని బహుళ అంతస్తులు నిర్మాణాలు కట్టి యదేచ్ఛగా డాక్యుమెంటేషన్ నెంబర్. 986/2025 కొత్తగూడెం సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ప్రమీల క్యాపిటల్ ఫైనల్స్ కార్పొరేషన్ సంస్థకు చేరుకోవటం తో ఇది ప్రభుత్వం భూమి కాదు ప్రైవేట్ భూములే అంటూ కొందరు భీమా వ్యక్తం చేయడం వెనక అంతర్గత రహస్యం ఏమిటో వివరించుకుందాం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న 1165 సర్వే నెంబర్ లో 34/1984 సత్తుపల్లి సబ్ రిజిస్టార్ కార్యాలయం నందు ఎస్.కె మేర అనే ప్రభుత్వ ఉద్యోగి పేరుమీద 200 గజాల స్థలం రిజిస్ట్రేషన్ జరిగినట్లు తెలుస్తుంది ఇటువంటి స్థలాన్ని మరల రిజిస్ట్రేషన్ నెంబర్. 6377/2018 సంవత్సరంలో మరొక వ్యక్తికి ఎస్ కే మీరా అనే వ్యక్తి విక్రయం చేస్తూ రిజిస్ట్రేషన్ అయినట్లు ధ్రువీకరిం చబడింది ఈ సందర్భంలో 1165 సర్వే నెంబర్లు కేవలం 200 గజాల స్థలం వెక్కిరించే సందర్భంలో రిజిస్ట్రేషన్ దస్తావేజులు నందు 310 గజాల స్థలాన్ని వేరే వ్యక్తికి విక్రయాలు జరిపించినట్లు ధృవీకరించబడింది ఇటువంటి విక్రయాల సందర్భంలో ఎస్ కే మేర అనే ప్రభుత్వ ఉద్యోగికొనుగోలు చేసిన 200 గజాల ప్రభుత్వం భూమిని 310 గజాల భూమిగా మార్చటం దీనికి ప్రభుత్వ అధికారులు సైతం సహకరించటం పలు అనుమానాలకు సందేహాలు వినిపిస్తున్నాయి



నిజానికి ఎస్సైన్మెంట్ యాక్ట్ 1977 ప్రకారం ప్రభుత్వం భూమి ప్రభుత్వ ఉద్యోగికి చెల్లుబాటు కాదని అప్పట ప్రభుత్వం ఆదేశాలు ఉన్నప్పటికీ కొనుగోలు చేయటం నేరం అయినప్పటికీ ప్రధాన రహదారి అంచున ఉన్న ప్రభుత్వం భూమిపై ఉన్న మోజుతో భూమిని కొనుగోలు చేసి దానిని రిజిస్ట్రేషన్ జరిపించడం నేరమైనప్పటికీ సబ్ రిజిస్టార్ కూడా ఎటువంటి అభ్యంతరాలు తెలుపకుండానే రిజిస్ట్రేషన్ జరిపించడం దానికి లక్షల రూపాయలను ప్రభుత్వ అధికారికి అందించినట్లు విశ్వసనీయ సమాచారం

### హద్దులను తప్పుడు ధృవీకరణ పత్రాలు చూపించి రిజిస్ట్రేషన్ జరిపిన వైనం

ప్రభుత్వం భూమి అయినా 1165 సర్వే నెంబర్లు ప్రభుత్వ ఉద్యోగి రిజిస్ట్రేషన్ జరిపించుకున్న స్థలము కేవలం 200 గజాలు స్థలమే అయినప్పటికీ డాక్యుమెంటరీ నెంబర్ 6377/2018 నెంబర్లు ఎస్కే మేర అనే వ్యక్తి నుండి ఇరువురికి కొత్తగూడెం సబ్ రిజిస్టార్ కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ జరిపించినట్లు తెలుస్తుంది. అప్పటి ఏపీజీవీబీ బ్యాంకు తనక రిజిస్ట్రేషన్ కు. 310. భూమి రిజిస్ట్రేషన్ పట్టణానికి అతి సమీపంలో ప్రభుత్వ భూమి అయిన 1165 సర్వే నెంబర్లు 4ఎకరాల 13 కుంటలభూమి పై కన్నేసిన ప్రభుత్వ ఉద్యోగి పుత్రరత్న ఫోర్త్ ఎస్టేట్ సంబంధించిన వ్యక్తి అని పరిచయాలను ఏర్పాటు చేసుకొని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు కు డాక్యుమెంటేషన్ నెంబర్. 4712/2022. కొత్తగూడెం నందు రిజిస్ట్రేషన్ జరిపించి .147.34. భూమిని రిజిస్ట్రేషన్ జరిపించి లక్షల రూపాయల రుణాలను పొందినట్లు తెలుస్తుంది. ఆక్రమించుకొని కొనుగోలు చేశామని ప్రచారం చేసుకుంటున్నా వ్యక్తి 200 గజాల స్థలమే ప్రభుత్వం భూమిని కబ్జా చేసిన వ్యక్తి పుత్రరత్న ఫోర్త్ ఎస్టేట్ అంటూ చలామణి చేస్తూ దర్జాగా ప్రభుత్వం భూమిని తాకట్టు పెడుతుంటే అధికారులు సైతం గాఢ నిద్ర పోయారే తప్ప ప్రశ్నించేతత్వం లేకపోవడం దీనికి ప్రధాన కారణం భారీ స్థాయిలో లక్షల రూపాయలు కొత్తగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అప్పటి రిజిస్టార్ కు లక్షల రూపాయలను ముడుపులు అందించినట్లు విశసనీయ సమాచారం ఇంతవరకు తప్పుడు ధృవీకరణ పత్రాలను చూపించి రిజిస్ట్రేషన్ జరిపించినప్పటి కీ తండ్రి నుండి కొడుకు గా రిజిస్ట్రేషన్ ను ఎప్పుడు జరిగిందో వివరాలు లెక్కల్లో లేకపోవడంతో పలు అనుమానాలకు దారితీస్తుంది వారసత్వంగా వీలునామాను సైతం పొందుపరిచారా! లేదన్న సందేహాలు సైతం ప్రజల్లో అనుమానం వ్యక్తం అవుతుంది.

### ప్రైవేట్ బ్యాంకులో సైతం రుణాలే !

ప్రభుత్వం భూమైన 1165 సర్వే నెంబర్ లో మొదట వ్యక్తికి చూపించిన విధంగా 200 గజాల భూమిని ప్రైవేట్ వ్యక్తుల ద్వారా రిజిస్ట్రేషన్ జరిపించుకున్నామని చెబుతున్న మాట నిజమే ! అయితే ప్రభుత్వ సెక్టార్ అయిన ప్రస్తుత తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రిజిస్ట్రేషన్ జరిపించిన స్థలము. 147.34 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ జరిపించినట్లు తెలుస్తుంది అంతేకాకుండా ఇటువంటి స్థలాన్ని ప్రైవేటు సెక్టార్ అయినా సి ఎస్ బి బ్యాంక్ అశ్వరావుపేట బ్రాంచ్ కు డాక్యుమెంటేషన్ నెంబర్. 4712/22 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ జరిపించినట్లు ధ్రువీకరణాలు చేయడం జరిగింది

ఇది ఇంతటితో కాకుండా క్రమేపి కొనసాగుతూ తప్పుడు ధ్రువీకరణ పత్రాలు ఏ కాకుండా భూమి యొక్క దిశలను పూర్తిగా మార్చి డాక్యుమెంటరీ నెంబర్. 968/2025 మరల200 గజాల స్థలాన్ని పట్టణానికి చెందిన ఫోర్త్ ఎస్టేట్ సంస్థ నాయకుడికి విక్రయాలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం 1984 సంవత్సరంలో కేవలం రెండు వందల గజాలు మాత్రమే కొనుగోలు చేశామని ప్రభుత్వ ఉద్యోగి చెబుతున్న ప్రస్తుతం క్రమేపి పెరుగుతూ పెరుగుతూ 500 గజాల వరకు స్థలాన్ని పెంచుకుంటూ కబ్జాలు చేసి బహులాంతస్తుల నిర్మాణాలను నిర్మించి నట్లు తేటతెల్లమవుతుంది

ఇటువంటి బ్యాంక్ సెక్టార్లు రుణాలు పొందటానికి తప్పుడు ధృవీకరణ పత్రాలు ఏ కాకుండా దిశలను కూడా ఎప్పటికప్పుడు మారుస్తూ భూమిని కబ్జా చేశారంటూ పట్టణంలో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి 1984 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు 1165 సర్వే నెంబర్లు ప్రభుత్వ ఉద్యోగి కొనుగోలు చేసిన భూమి పై సిబిఐ విచారణ కొనసాగితే కచ్చితంగా అక్రమాలకు పాల్పడిన ఫోర్త్ ఎస్టేట్ సభ్యులతో పాటు సత్తుపల్లి సబ్ రిజిస్టార్ తో పాటు మరికొంతమంది కబ్జా రాయుడు అలాగే బ్యాంకు సిబ్బంది తో పాటుకొత్తగూడెం రిజిస్టార్ కూడా అక్రమాలకు పాల్పడినట్లు కనిపిస్తుందని ఇటువంటి దానిపై జిల్లా కలెక్టర్ కూడా చర్యలు చేపట్టినందుకు ఆదేశాలను జారీ చేయాలని కోట్ల రూపాయల ప్రభుత్వం భూమిని యదేచిగా రిజిస్ట్రేషన్ జరిపించుకుంటూ

కోట్లు గడిస్తున్న మాఫియా పై నిగా పెడితే సుమారు 50 నుండి 100 మంది అధికారులు సైతం అక్రమార్కుల ముద్ర వేసుకుంటారని పట్టణం వాసులు ఖండిస్తున్నారు అంతేకాకుండా బ్యాంకుల్లో రుణాలు తీసుకునే సందర్భంలో రెవెన్యూ శాఖతో సంబంధాలు ఏర్పాటు చేసుకుంటే పేట పట్టణాలలో సర్వే నెంబర్లుపై పూర్తి అవగాహన బ్యాంక్ మేనేజర్లకు కలిగి అవకాశం ఉంటుందని గతంలో రెవెన్యూ కార్యాలయాల్లో భూములకు సంబంధించిన నక్ష లేకపోవడంతో ఇలాంటి అక్రమాలకు పాల్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందువల్ల ఇటువంటి అగత్యాలకు పాల్పడ్డారని దీనిపై తక్షణమే స్పందించాలని అక్రమ భవంతులను కూల్చేందుకు ప్రభుత్వం చర్య చేపట్టాలని పట్టణం వాసులు కోరుకుంటున్నారు..

## రోగ నిర్ధారణకు కొత్తగా రక్త పరీక్షలు



స్కానింగ్‌లు, చర్మాన్ని కత్తిరించి చేసే ఇన్వేసివ్ పరీక్షలు వంటివి లేకుండానే సులువుగా రోగ నిర్ధారణ జరిగే రోజులు మరెంతో దూరంలో లేవు. పేగులకు సంబంధించిన కొలరెక్టల్ క్యాన్సర్ నిర్ధారణకు చేసే రక్త పరీక్షకు అమెరికాకు చెందిన ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) ఆమోదం తెలిపింది. ఈ పరీక్షతో 83 శాతం కచ్చితత్వంతో రోగ నిర్ధారణ జరిగిందని న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ వెల్లడించింది. అయితే ఇప్పటికీ పేగు క్యాన్సర్ నిర్ధారణకు కొలనోస్కోపీయే ఉత్తమమైన పరీక్ష. అయినప్పటికీ కొత్తగా అభివృద్ధి చేసిన రక్త పరీక్ష కూడా ఉపయోగకరమైనదే అం టున్నారు పరిశోధకులు. ఇక వృద్ధాప్యానికి సంబంధించిన అల్జీమర్స్ వ్యాధి నిర్ధారణకు 'ప్రెసివిటీ ఏడీ2' అనే రక్త పరీక్షను స్వీడన్‌కు చెందిన పరిశోధకులు అభివృద్ధి చేశారు. అల్జీమర్స్ నిర్ధారణలో ఇది దాదాపు 90 శాతం కచ్చితత్వంతో ఉంటుందట. దీనిద్వారా అల్జీమర్స్‌కు వీలైనంత త్వరగా చికిత్స మొదలుపెట్టొచ్చని అధ్యయనం తెలిపింది. అంతేకాదు రక్తంలో ప్రవహించే ప్రొటీన్ల విధానాన్ని బట్టి డజన్ల కొద్ది వ్యాధుల గుట్టు తెలుసుకోవచ్చని ప్రముఖ ఫార్మాసూటికల్ కంపెనీ గ్లాక్సో స్మిత్‌క్లైన్‌కు చెందిన శాస్త్రవేత్తలు, యునైటెడ్ కింగ్‌డమ్, జర్మనీకి చెందిన పరిశోధకులు కనుక్కొన్నారు. ఈ వ్యాధుల్లో మల్టిపుల్ మైలోమా, నాన్ హాడ్కిన్ లింఫోమా, సీలియాక్ డిసీజ్ వంటివి కూడా ఉన్నాయి.

# ఖద్దర్ చొక్కా కి సర్కారే తలొంచాల్సిందేనా..!?

**మొదటి పేజీ తరువాయి**

**అశ్వారావుపేట ఏప్రిల్ 2 (తెలంగాణ పత్రిక):**
అది ఏజెన్సీ ప్రాంతం అడవి గిరిజన కొలవ దైవం వెలిసిన అమ్మవారు శ్రీశ్రీశ్రీ చిలకల గండే ముత్యాలమ్మ ఆలయం కొలువుతీరిన ప్రాంతం ఇటువంటి ఆలయ జాతరకి కమిటీ నాన్ ట్రైబల్ వారి చేత నిర్వహించబడే ఉత్సవాలు ఇటువంటి కార్యక్రమాలకు ఖద్దరు చొక్కాకి సర్కారీ తలదించేలా ఆధిపత్యం చెలాయిస్తూ అమ్మవారి జాతరలో ప్రైవేటు వ్యక్తుల భూములలో వాహనాలు పార్కింగ్ ఏర్పాట్లు చేసి భారీస్థాయిలో పన్నులు కట్టించుకొని లక్షల గడిస్తున్నారు తోపుడు బండి నుండి భారీ రెడ్ వీల్ వరకు బండిని బట్టి రేటు నిర్ణయించి తోపుడు బండికి వంద రూపాయలు జాతర ఐదు రోజులు నిర్వహణలో భాగంగా ఉంటే 80 వేల రూపాయల వరకువసూలు చేసిన సర్దార్ చొక్కాలు ఆలయ ఉత్సవాలలో మీడియా లెక్కలు అడిగితే సమాధానం చెప్పేది లేదు అంటూ మొహం చాటేసిన ఆలయ ఈవో సూర్య ప్రకాష్ ఇటువంటి జాతర్ల పేరుతో అమాయక చిరు వ్యాపారస్తుల నుండి భారీ నుండి అతి భారీ స్థాయిలో పన్నులు వేసి వసూలు చేసిన ఘటనపై తీవ్ర విమర్శలను చోటు చేసుకుంటున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని వినాయకపురం గ్రామ సమీపాన వెలసిన శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ ఆలయం ఉత్సవాలు గత ఐదు రోజులు నుండి నిర్వహించడం జరుగుతుంది.

ఇటువంటి ఉత్సవాలలో చుట్టుపక్కల సుమారు 100 కి.మీరకు భారీ నుండి అతి భారీగా తరలిరావడంతో ఒక్కొక్క సందర్భంలో కిలోమీటర్ల దూరం పరిధిలో ట్రాఫిక్ జామ్ కూడా కావడంతో పోలీస్ శాఖకు పెద్ద తలనొప్పికిందే మారింది మండల పరిధిలోని పెద్ద ఉత్సవాలు కావడంతో కనీవినీ ఎరగని జన సమూహంతో కిటకిటలాడుతూ అమ్మవారికి కానుకలతో పాటు ముక్కులను చెల్లించుకుంటూ ఉత్సవాలను ఆస్వాదించే విధంగా కొనసాగించడం జరుగుతుంది ఇటువంటి ఉత్సవాలను కమిటీ సభ్యులు క్యాష్ చేసుకోవడం ఆనవాయితీగా మారింది ముఖ్యంగా ఉత్సవాలలో చిరు వ్యాపారస్తు లు వివిధ రకాల తిరుబండారాలతో పాటు ఐస్ క్రీములు డ్రింక్స్ బొమ్మలు ఆడపడుచులకు ఇంటి వంట సామగ్రి తో పాటు అనేక రకాల పిల్లల ఆట వస్తువులకు సంబంధించిన పరికరాలను చిరు వ్యాపారస్తులు విక్రయాలు జరుపుకునేందుకు ఆలయ సమీపంలోని సుమారు 400 నుండి 500 మేరకు విక్రయ స్థలాలుగా ఏర్పాట్లు చేసి వారి వద్ద నుండి ఐదు రోజులు వస్తువులను విక్రయించుకునే సందర్భంలో ఆలయానికి పన్నులు కట్టాల్సిందంటూ నిబంధనలను వర్తించే విధంగా ఆలయ కమిటీతో పాటు ప్రభుత్వ అధికారి ఈవో సూర్య ప్రకాష్ కూడా ఆధిపత్యం చలాయించటం కొసమెరుపు కింద మారింది.

### తోపుడు బండికి 100 ఐస్ క్రీమ్ బండికి 85 వేల రూపాయలు

వినాయకపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ చిలకల గండి ముత్యాలమ్మ ఆలయం ఉత్సవాలు ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుంది ఇటువంటి ఉత్సవాలలో ముందుగా ఆలయ ఈవో ఉత్సవాలలో తినుబండారాలు ఆట వస్తువులు తోపాటు రకరకాల విక్రయాలు జరుపుకునేందుకు వేలంపాట నిర్వహించటం అది కూడా ప్రభుత్వపరంగా ప్రకటించటం గత ప్రభుత్వం స్వాధీనం పరుచుకున్న నాటి నుండి నేటి వరకు అమల్లో ఉన్న విధానం ఇటువంటి దానికి ఆలయ కమిటీ సభ్యులు సమక్షంలోనే వాటి ధరలను నిర్ణయించి ప్రకటించటం అందరికీ తెలిసిన విషయమే ఇటువంటి సందర్భంలో కేవలం ఉత్సవాలు జరిగే ఐదు రోజులు మాత్రమే అర్హులుగా ప్రకటించడం జరుగుతుంది ఇటువంటి సందర్భంలో చిరు వ్యాపారస్తులు ఆలయం సమీపంలోనే విక్రయాలు జరుపుకునేందుకు ఆలయ కమిటీ సభ్యులు విద్యుత్తు మరియు చిరు వ్యాపారస్తులకు కావలసిన త్రాగునీరు లేవటం బాత్రూమ్స్ అలాగే వంటావార్పిడి చేసుకొనుటకు ఖాళీ స్థలాలనుసైతంఏర్పాటు చేయటం నిబంధనలో ఒక భాగం ఇటువంటి సందర్భంలో ఆలయానికి భారీ నుండి అతి భారీ వరకు ఆదాయం సమకూర్తుంది ఇదంతా ప్రభుత్వ ఉద్యోగి అయిన ఆలయ ఈవో ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నప్పటికీ కమిటీ సభ్యులు మాత్రం వసూళ్లకు పాల్పడతారే తప్ప చిరు వ్యాపారస్తులకు కనీస అవసరాలను తీర్చే పరిస్థితి కూడా ఉండదని వారి అవసరాల కోసం అనేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే పరిస్థితి ఉండదని ఆలయానికి కేవలం ఒకే ఒక మంచినీటి విద్యుత్ మోటర్ కలిగి ఉండటం సుమారు 400 షాపుల నుండి 500 షాపుల వరకు ఉన్న చిరు వ్యాపారస్తులు తో పాటు వేలాదిమంది ప్రజలను దాహం తీర్చే సందర్భంలో విద్యుత్ మోటార్ మొరాయించిన ఘటన లేకపోలేదని ఇటువంటి సమస్యను ఆలయ కమిటీకి చేరవేసేందుకు ప్రయత్నించిన ఫలితం మాత్రం శూన్యమేనని షాపులు పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్న పనులు కడుతున్న చిరు వ్యాపారస్తులకు సన్ని కనీస అవసరాలను తీర్చే పరిస్థితి లేకుండా పోతుందని మండిపడుతున్నారు

### ప్రైవేటు వ్యక్తుల భూముల్లో పార్కింగ్ బోర్డులు

శ్రీశ్రీశ్రీ చిలకల గండి ముత్యాలమ్మ ఆలయ రహదారికి పక్కనే ఉండటంతో ప్రజలు రాకపోకలు సమస్య కూడా రావటం పోలీస్ శాఖ అనేక నివారణ చర్యలు తీసుకున్నప్పటికీ ఆలయ కమిటీ సభ్యులు మాత్రం సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు వ్యక్తి ఆలయంలోని పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేసి పన్నులు విధించడం అశ్వరావుపేట మండలంలో విమర్శలు దారితీస్తున్నాయి దైవ దర్శనానికి వచ్చే అమాయక భక్తుల నుండి వాహనాలకు గ్రామానికి చెందిన వికలాంగుడు అయిన భూక్య బిక్ష, మోతి దంపతుల ఆలయం భూమిలో కమిటీ సభ్యులు టు వీలర్ నుండి కారు పార్కింగ్ వరకు సుమారు 5 ఎకరాల భూమిలో వాహనాలను నిలుపుదల చేసి ఒక్కొక్క వాహనం నుండి వంద రూపాయలు నుండి 500 రూపాయలు వసూలు చేసి కనీసం ఆలయ స్థలాన్ని శుభ్రం కూడా చేయకుండా శ్రీశ్రీశ్రీ చిలకల గండి ముత్యాలమ్మ ఆలయం ఈవో సూర్యప్రకాష్ సమాధానం కూడా చెప్పటం లేదంటూ దంపతులు అధికారి తీరును తప్పుపడుతున్నారు. అమ్మవారి జాతర పేరుతో లక్షల రూపాయలు వసూలు చేసిన ఆలయ ఈవో ప్రజలకు లెక్కలు సమాధానం చెబుతారా ! లేక గోదారిలో వేసిన పన్నీరు లాగా మౌనంగా ఉంటారా ! లక్షల రూపాయలు వసూళ్లకు పాల్పడిన కమిటీ సభ్యులు సైతం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నప్పటికీ వేలంపాటలో పాల్గొన్న చిరు వ్యాపారస్తుల నుండి వసూళ్లు చేసిన ధనాన్ని లెక్కల్లో చూపుతారా! అన్న సందేహాలు సైతం అశ్వారావుపేట మండల ప్రజల్లో ప్రశ్న.




**ఈ విషయంపై శ్రీశ్రీశ్రీ చిలకల గండి ముత్యాలమ్మ ఆలయం ఈవో సూర్యప్రకాష్ వివరణకు క్యూ న్యూస్ ప్రతినిధి ప్రయత్నించగా మాట్లాడేది లేదు లెక్కలు చెప్పేది లేదు ఏమి రాసుకుంటారో రాసుకోండి ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ సమాధానం చెప్పడం కోసమెరుపు**

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# ప్రశాంత వాతావరణంలో ఒడసిన పదవ తరగతి పరీక్షలు

నార్సింగి: ఏప్రిల్ 02 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలం లో పదవ తరగతి పరీక్షలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగగా నార్సింగి పాఠశాల నుంచి 105, శేరిపల్లి నుంచి 10 మొత్తం 115 మంది విద్యార్థులు వంద శాతం హాజరు తో ప్రశాంతంగా పరీక్షలు రాశారు.బుధవారం చివరి పరీక్ష రాసిన విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (నార్సింగి) ఉపాధ్యాయుడు,మండల నోడల్ అధికారి రామకృష్ణ ఈ సందర్భంగా పరీక్షల అనంతరం భవిష్యత్తు పై పలు సూచనలు చేశారు. ఇంటర్మీడియట్ లో వారు తీసుకోబోయే కోర్సుల కు సంబంధించి పరిజ్ఞానం, కంప్యూటర్ శిక్షణ, ఇంగ్లీష్ స్పీకింగ్ లాంటి వాటి పై దృష్టి సారించాలని, వీలైతే తమ పాఠశాల లోనే ఈ అంశాల పై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ఎండలు విపరీతంగా ఉన్నందువల్ల పిల్లలు తగిన ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, చెరువులలో, కుంటలలో ఈత కు వెళ్లవద్దని, జరగరానిది జరిగితే కుటుంబ సభ్యులకు తీరని శోకం మిగులుతుందని అన్నారు. విద్యార్థులకు ఇంటర్, ఐటిఐ లాంటి చదువులకు కావల్సిన సలహాలు సూచనలు ఇవ్వడానికి తమ ఉపాద్యాయ బృందం అందుబాటులో ఉంటుందని అన్నారు. వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.



పరీక్ష రాసిన విద్యార్థి ఒకవేళ ఫెయిల్ అయినా నిరాశ చెందవద్దని, సప్లిమెంటరీ లో మళ్ళీ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించవచ్చని, ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని అన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు కలగాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ శాంతి కుమార్, పాఠశాల ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు. పరీక్షలు ముగిసిన సందర్భంగా చివరి పరీక్ష కావడం తో పిల్లలు కేరింతలు కొడుతూ ఉత్సాహంగా పరీక్ష కేంద్రం నుంచి బయటకు వెళ్లడం కనిపించింది.

# తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న - నంగునూరులో ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి



నంగునూరు, ఏప్రిల్ 2(తెలంగాణ పత్రిక): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలుగు తొలి బహుజన చక్రవర్తి అని గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని నిర్వహించారు. సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నంగునూరు గౌడ సంఘం అధ్యక్షుడు జాగీరు ఎల్లా గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నంగునూరు పీ ఏ సీ ఎస్ చైర్మన్ కోల రమేశ్, నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ ఛైర్మన్ కోల మహేందర్ గౌడ్, నాయకులు అనగోని పర్శరాములు గౌడ్, బూరుగు నర్సింలు గౌడ్, గోనెపల్లి సిద్దేశ్వర్ గౌడ్, ఉమాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల కోసం బహుజన సామ్రాజ్యాన్ని నిర్మించడం కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజల కోసం సైన్యాన్ని తయారు చేశారన్నారు. ప్రజలందరికీ న్యాయం జరిగే వరకు పోరాటం చేయడమే కాక 21 కోటలు నిర్మించి, 30 ఏండ్లు పాలించిన తొలి తెలుగు బహుజన భారత మాత ముద్దు బిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని నివాళులు అర్పించారు. బహుజనులు అందరికీ తగిన న్యాయం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన బహుజన చక్రవర్తిగా పేరు పొందారని తెలిపారు. ప్రపంచంలో అత్యంత కీర్తి ప్రతిష్టలు కలిగిన బహుజన నాయకత్వం వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఏడున్నర నెలలు గోల్కొండను ఏలిన పోరాట యోధుడని కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్‌హొఆశయాల సాధన కోసం ఆయన అడుగు జాడల్లో నడుస్తామని చెప్పారు.

# శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి శివపార్వతుల 40వ వార్షిక కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు

వెల్దుర్తి మండలం ఏప్రిల్ 02తెలంగాణ పత్రిక: మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి, శివపార్వతుల దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం 40వ వార్షికోత్సవం సందర్భంగా మూలమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గణపతి హోమం పుణ్యాహవచనం ఖండ దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో. ఆలయ ధర్మకర్తలు కొమిశెట్టి కృష్ణమూర్తి గుప్తా సురేష్ గుప్తా ఆధ్వర్యంలో హోమం కళ్యాణం అన్నదన కార్యక్రమం నిర్వహిస్తున్నారు కార్యనిర్వాహకులు జగ్గా అశోక్ గౌడ్, పొన్నం రవీందర్ గౌడ్, జగ్గ శ్రీనివాస్ గౌడ్, టైలర్ పోచయ్య, కైలాస సంతోష్, కోదండ శేఖర్ గౌడ్,ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు మోహన్ రెడ్డి భూమయ్య మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ తోట నరసింహులు మాజీ సింగల్ విండో



ఛైర్మన్ శేఖర్ గౌడ్ సింగల్ విండో డైరెక్టర్ కిష్టా గౌడ్ సీతయ్య గారి కృష్ణ హస్తాల్పూర్ పెంటా రెడ్డి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విద్యార్థి దశ చాలా కీలకమైనది, సమయాన్ని వృథా చేయొద్దు: గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 2,(తెలంగాణ పత్రిక): విద్యార్థి దశ చాలా కీలకమని గజ్వేల్ సీఐ బానోతు సైదా అన్నారు.బుధవారం గజ్వేల్ పట్టణంలో ని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి,ర్యాగింగ్,ఇవిటీజింగ్,ప క్సో,షీ టీమ్స్,యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి అవగాహనా కల్పించారు.అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దని,సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు.మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉ ంటామన్నారు. మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత న్నారు చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దన్నారు.ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు.చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు.పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధవహించాలని,సామాజిక రుగ్మతల గురించి చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకం ఈ సమయం పోతే మళ్ళీ తిరిగి రాదు సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లో సమయం వృధా చేయవద్దని,ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా ఒక గోల్ ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ,మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష

## -12 మందికి రూ. 8700 జరిమానా -ట్రాఫిక్ సీఐ మురళి

గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 02,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 12 మందికి రూ. 8,700 జరిమానా, ఒక వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష పడినట్లు గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి పేర్కొన్నారు. తమ సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలలో వాహనాలను తనిఖీ చేస్తుండగా 12 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 12 మందికి రూ. 8,700 జరిమాన, ఒక వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు. షామీర్ పేట మండలం బొమ్మరాసిపేట గ్రామానికి చెందిన బాలన్నగారి కరుణాకర్ రెడ్డికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు.



# సన్న బియ్యంతో పేదల ఇళ్లలో ప్రతి రోజు పండుగ సంబురం...

## - టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నంగునూరు, ఏప్రిల్ 02(తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీతో పేదల ఇళ్ళలో ప్రతి రోజు పండుగ సంబురం ఉంటుందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాంపూర్ గ్రామంలో బుధవారం ఉచిత సన్న బియ్యం పంపిణి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది, రంజాన్ శుభ సందర్భంగా రాష్ట్రంలోని చౌక ధరల దుకాణాల్లో సన్నబియ్యం అందించే ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీతో నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని చెప్పారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్కో హామీని నెరవేరుస్తోందని అన్నారు. పేదలందరూ తృప్తిగా భోజనం చేసేలా దేశంలోనే తొలిసారిగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్రంలో 40 లక్షల మంది నిరుపేదలకు ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియ చేపట్టిందని చెప్పారు. దీంతో రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారుల సంఖ్య 3.10 కోట్లకు చేరుతుందన్నారు. వీరందరికీ సన్నబియ్యం అందించాలని కాంగ్రెస్ విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై రూ.2,858 కోట్ల అదనపు భారం పడుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నాటికి మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో భారీ అప్పులతో దివాలా తీసినా పేదల కడుపు నింపేందుకు ఉద్దేశించిన కార్యక్రమాలకు ఎంత ఖర్చు అయినా వెనకడుగు వేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రాష్ట్రంలో ఉన్న 84 శాతం మంది పేద ప్రజలకు ప్రత్యేక లబ్ధి కలగనుందన్నారు. ప్రతి లబ్ధి దారుడికి ఉచితంగా 6 కిలోల బియ్యంతో పాటు సరసమైన ధరలకు ఉప్పు, పప్పు, చింతపండు వంటి ఇతర నిత్యావసర సరుకులు కూడా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ నుంచైనా రేషన్ తీసుకొనే వెసులుబాటును ప్రభుత్వం కల్పించడంతో ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ ఎనగందుల నితిన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎనగందుల యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు బొడిగె శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ బొల్లు శ్రీశైలం యాదవ్, మోటం యాదగిరి, ఎనగందుల లింగం, మహేష్, నరేష్, శివాజి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన వెంకట్ గౌడ్ అన్నా అంటే నేను ఉన్న అంటూ ముందుకు వస్తున్న వెంకట్ గౌడ్



తెలంగాణ పత్రిక/ కొల్చారం/ మానవసేవయే మాధవసేవ అంటూ... ప్రార్థించే చేతుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్నట్లుగా ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ మానవత్వాన్ని చాటుతున్నాడు మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామానికి చెందిన గజిని వెంకట్ గౌడ్. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం పోతాంశెట్టిపల్లి కాలానికి చెందిన సోమన్నగారి సరస్వతి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు . ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలుపుతూ అంత్యక్రియల నిమిత్తం తనవంతుగా 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల రాజాగౌడ్, చింతకుంట ఏగొండ, ఆంజనేయులు, జంగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వెంకటాపూర్ గ్రామానికి చెందిన నెల్లి రాములు గత 12 రోజుల క్రితం గాలి వాన బీభత్సవానికి కరెంటు స్తంభం విరిగి మీద పడడంతో రెండు కాలు విరిపోయి చికిత్స పొందుతూ సోమవారం రోజు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) బుధవారం వెంకటాపూర్ లో మృతుని ఇంటికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలుపుతూ రాములు ప్రకృతి వైపరీత్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని మృతుని కుటుంబ సభ్యులకు తనవంతుగా 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది నర్సింలు, పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, కొమ్ముల రాజాగౌడ్, నెల్లి కిష్టయ్య, శేకులు, నగేష్ తదితరులు ఉన్నారు.

# పొగుల్లపల్లి లో సన్నబియ్యం పంపిణీ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 2. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం పొగుళ్ళపల్లి గ్రామంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని, తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశానుసరం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు డ్యాగల భద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పథకం నిరుపేదలకు ఒక వరమ్మన్నారు. ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందాలని, ఆ బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వజ్జ పుల్లయ్య, నూనవత్ వీరన్న, హంస నారాయణ, చొప్పరి కుమార్, కిరణ్, పంజ రాజు, గుంటుక శ్రీను, మెరుగు ఐలయ్య, యూత్ నాయకులు బొజ్జ నవీన్, మహిళలు పాల్గొన్నారు.



# మైనర్లకు సరదా కోసం బైక్ లు ఇస్తే మీ జీవితలో కొత్త ప్రాబ్లమ్స్ కొని తెచ్చుకునట్లే ..

## పిల్లల ఈత సరదా తల్లిదండ్రులకు తీరని దుఃఖన్ని మిగిలించవద్దు ఎస్పీ శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్



మెదక్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2,, (తెలంగాణ పత్రిక):: మెదక్ జిల్లా పోలీసు కార్యలయంలో ఎస్పీ శ్రీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ వెసవి సెలవులు సమీపిస్తుడడంతో పిల్లలు బావులలో, చెరువులలో, వాగులో, ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలన్నారు. లేదంటే ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశం ఉందని తెలిపారు. పిల్లలకు నీటి లోతు తెలవనందున అందులోకి జారీ చనిపోవడం జరుగుతుందన్నారు. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందుకు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. అదేవిదంగా చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వకూడదని మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పాటుకొని వాహన యజమానుల పై కేసు నామోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పిల్లలు మీ సరదా కోసం తలిదండ్రులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చవద్దు అని అన్నారు. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని ఏమైనా కొత్త విషయాలు నేర్పించాలని సూచించారు. వేసవిలో క్రీడా శిక్షణ కేంద్రాలకు పంపి మీ పిల్లలలో క్రీడా స్పూర్తి ని పెంపొంధిచలన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లలు అర్థాంతంగా చనిపోతే తల్లిదండ్రుల మనోవేదన ఎవ్వరూ తీర్చలేనిదని పేర్కొన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు.

# అంబులెన్స్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు పాటించి అంబులెన్స్ నడపాలి: ట్రాఫిక్ సీఐ మురళి

గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 02,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అంబులెన్స్ అసోసియేషన్,వాహన డ్రైవర్లతో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి బుధవారం అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ అంబులెన్స్ నడిపే వ్యక్తి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగిఉండాలని,అంబులెన్స్ వాహనం ఏ కండిషన్లో ఉందో ప్రతిరోజు చెక్ చేసుకోవాలన్నారు. అంబులెన్స్ లో పేషెంట్స్ లేకుండా రోడ్డుపై వెళ్లేటప్పుడు సైరన్ ఉపయోగించవద్దని తెలిపారు. అంబులెన్స్ కు సంబంధించిన డాక్యుమెంట్స్ సరిగా ఉన్నాయో, లేవో చూసుకోవాలని తెలిపారు. ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ యూనిఫాం వేసుకోవాలని సూచించారు. ఆసుపత్రికి ఎదురుగా ఉన్న రెండు గేట్ల ముందు అంబులెన్సును పార్కింగ్ చేయకూడదని సూచించారు.



అంబులెన్సులు పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే పార్కు చేసుకోవాలని తెలిపారు.అంబులెన్స్ డ్రైవర్ క్రమశిక్షణతో విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

# ఇబ్రహీంనగర్ లో సన్న బియ్యం పంపిణీ



చిన్న కోడూరు, ఏప్రిల్ 02, (తెలంగాణ పత్రిక):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సిద్దిపేట జిల్లా ఇన్చార్జి పూజల హరికృష్ణ చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆదేశానుసారం ఇబ్రహీం నగర్ బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా నాయకులు పంతం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీలర్ సురేష్, డాక్టర్ యాదగిరి, పొన్నాల యాదగిరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణి ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



కొండపాక, ఏప్రిల్ 2,(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం లో భాగంగా,బుధవారం విశ్వనాథ్ పల్లి రవీంద్ర నగర్ గ్రామపంచాయతీ రేషన్ షాప్ లో కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షులు వాసవి లింగారావు, యూత్ కాంగ్రెస్ కొండపాక మండల ఉపాధ్యక్షులు కుంచం రవి,కాంగ్రెస్ పార్టీ విశ్వనాథ్ పల్లి రవీంద్రనాథ్ గ్రామ శాఖ అధ్యక్షులు మంద కొమరయ్య,మూడోజు సిద్ధులు, నాల్గం కనకయ్య,కుంచం పోచయ్య, లక్ష్మణ్,కుంచం కనకయ్య,కుంచం నర్సింలు,కనుకయ్య,మహేం దర్,శేఖర్, రమేష్,తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్ మీలాప్ వేడుకలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఏప్రిల్ 2)సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ గ్రామంలోని అభిషేక్ గార్డెన్ లో పవిత్ర రంజాన్ పండుగ ను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఈద్ మిలాప్ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారుఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గం లోని ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మండల నాయకులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం:కాంగ్రెస్



తెలంగాణ పత్రిక రేగోడు ఏప్రిల్ 2, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిగంబరావన్నారు. బుధవారం రేగోడు లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యా%శీ% పథకాన్ని తాసిల్దార్ దత్తు రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. పేదలందరూ సన్న బియ్యం తినాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చోటు బాయ్, వట్టిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, మాజీ జెడ్పిటిసి యాదగిరి డీలర్లు ప్రభాకర్, మాణిక్యం, విట్టల్, సంతోష్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, సీపీ లను కలిసిన శ్రీకాంత్ రావు

గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 02,(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, సీపీ అనురాధ లను బుధవారం టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరు మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోపాల్ రావు, భానుప్రకాష్, హనుమంత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, సయ్యద్ బాబా, మామిడి కృష్ణ ఉన్నారు.



# సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి: .కలెక్టర్ రాహుల్ రాజ్..

మెదక్ జిల్లా ప్రతినిధి.. ఏప్రిల్ 2,, (తెలంగాణ పత్రిక):: మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో . మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని తెలుసుకున్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఏ ఒక్క దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వలు లేవు అనే ఫిర్యాదులు రాకూడదని అన్నారు. జిల్లాలో రేషన్ కార్డులు కలిగిన 2,13,820 , వారికి ప్రతీ నెల 4430.496 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కాగా, జాప్యానికి తావు లేకుండా సకాలంలో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేసి అండగా నిలుస్తోందని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు...





# ఏజెన్సీ ప్రాంతంలో పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 2 పీసా నిబంధనలు ఉల్లంఘించిన గిరిజన ఇసుక సొసైటీ వీరభద్రవరం గ్రామసభను రద్దు చేయాలి. పీసా నిబంధన 242(డి) ఉల్లంఘించిన మండల ఎంపీడీఓ ఎంపీఓ ప్రభుత్వ అధికారులను సస్పెండ్ చేయాలి. గిరిజన ఇసుక సొసైటీలో గిరిజనేతరుల అధికార పార్టీ నాయకుల పెత్తనం ఏంటి? లిపీసా చట్టంపై ప్రజలందరికీ అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం? పిసా హాబిటేషన్ పరిధిలో ఓటర్లందరితో గ్రామసభ నిర్వహించాలి. వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 1996 స్వయం పాలన గ్రామసభ చట్టం స్వర్గీయ డాక్టర్ బి.డి శర్మ ఐఏఎస్ గారి ఆలోచనతో రూపొందించబడింది. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల ఉపాధి అభివృద్ధి అవకాశాల కోసం ఏర్పాటు చేసిన గిరిజన ఇసుక సొసైటీల చాటున దాగి రాజకీయ దళారులుగా బినామీలుగా మారిపోయి ఆదివాసి చట్టాలను ఇసుకలో పాతేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో అధికార పార్టీ నాయకులు జిల్లా మంత్రి అండదండలు పుష్కలంగా ఉన్నాయని మంత్రి అనుచరులమంటూ ఏజెన్సీలో హల్చల్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేసి ఆదివాసి సంక్షేమ చట్టాలకు విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదని అన్నారు. వెంకటాపురం గిరిజన ఇసుక సొసైటీల కొరకు ఏర్పాటుచేసిన పీసా గ్రామసభలు 242(డి) నిబంధనలు పాటించ లేదన్నారు. పిసా నిబంధనలు ఉల్లంఘించిన గిరిజన ఇసుక సొసైటీల గ్రామసభలను రద్దు పరిచి మళ్లీ ఏర్పాటు చేయాలని కోరారు. పిసా చట్టం నిబంధనలను ఉల్లంఘించిన వెంకటాపురం ఎంపీడీఓ, ఎంపీఓ, ప్రభుత్వ అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందాలంటే అధికార పార్టీ నాయకుల హస్తం ఆశీస్సులు ఉండాలని ఆరోపించారు.ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ గులాంగిరి చేస్తున్నారని తక్షణమే వీరభద్రవరం పిసా గ్రామసభను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్సకృష్ణ బాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,సందీప్, బొగ్గుల మల్లయ్య,గోపి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిది దుగ్గొండిలో ఎర్రబెల్లి స్వర్ణ కు ఘన స్వాగతం





నర్సంపేట ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక): దుగ్గొండి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జై బాపు ,జై భీమ్ ,జై సంవిధాన్ అభియన్ రాజ్యాంగ పరిరక్షణ సమావేశ,పాదయాత్రలో ముఖ్యఅతిగా పాల్గొన్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ నర్సంపేట నియోజక వర్గ రాజ్యాంగ పరిరక్షణ కో ఆర్డినేటర్ కూచన రవళి రెడ్డి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి దుగ్గొండి మండల రాజ్యాంగ పరిరక్షణ కో ఆర్డినేటర్ రాజు , ఈ సమావేశంలో ముఖ్య అతిథులు ఎర్రబెల్లి స్వర్ణ కూచన రవళి రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమం దేశమంతా చేపట్టామని ప్రతీ ఊరు,గడపకు బాపూజీ,జై భీమ్ లు చేసిన కృషి కనుమరుగవకుండా భవిష్యత్తు తరాలు గుర్తుంచుకునే విదంగా స్వతంత్ర సమరయోధుల త్యాగ ఫలితం ప్రతి ఊరు,గడపకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు,మన కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హింగే రామారావు,దంజ్య నాయక్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్,ఒలిగే నర్సింగరావు,క్లస్టర్ ఇంచార్జిలు చుక్కా రమేష్,హింగోలి రాజేశ్వర్ రావు,రాము,ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి,రొట్టె రమేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాదాసి సాంబయ్య,ఎస్టి,బీసీ సెల్ అధ్యక్షులు,మండల పార్టీ ఉపాధ్యక్షులు లోనే శ్రీనివాస్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు వెండి సక్కుబాయి,జిల్లా పార్టీ మహిళా కో ఆర్డినేటర్ కోతి మమత,మండల ఉపాధ్యక్షురాలు మునుకుంట్ల సుజాత,తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసీ లు,సొసైటీ ఛైర్మెన్లు,డైరెక్టర్లు,వరంగల్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్,నర్సంపేట బ్లాక్ యూత్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ ,మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,వర్కింగ్ ప్రెసిడెంట్ సుకినె నాగరాజు గ్రామ పార్టీ అధ్యక్షులు కొలిపాక బుచ్చయ్య,పొగాకు వెంకటేశ్వర్లు,రాజాబాబు,జంగిలి నగేష్,గడ్డే కృష్ణంరాజు,గాదం రమేష్ ,యూత్ అధ్యక్షులు మండల నాయకులు,కార్యకర్తలు,యువజన నాయకులు బండారి ప్రకాష్,మట్ట స్వామి,ఎర్రల్ల కమలాకర్,గోరుకుంట్ల నవీన్,పెండ్లి లింగారెడ్డి,కూరతోట సురేష్,అమ్మ రోహిత్,కూచన నాగరాజు,అల్లాపురం ప్రదీప్,నేతాజీ,వివేక్,మంద అనిల్,భూక్య గోపి,కోలుగూరి సుమంత్,ప్రశాంత్,విక్రమ్,వెంకటేశ్వర్లు, నాగరాజు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లికుదురులో "ప్రగతి సేవ"కంటి వైద్య శిబిరం.. ప్రారంభించిన ఎస్సై రమేష్ బాబు,డా.రమ్య

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్ 2: శరీరానికి కండ్లు ప్రధానమైనవని వాటి చికిత్స కోసం'ప్రగతి సేవా సమితి'వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు.ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మెడికల్ ఆఫీసర్ డా,రమ్య,ప్రగతి సేవా సమితి వ్యవస్థాపక చైర్మన్ గద్దల జాన్,తొర్రూర్ క్లస్టర్ మేనేజర్ చెదుపాక వెంకన్న ల తో కలిసి ఎస్సై బుధవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.పేదలు ఆర్థికంగా,ఆరోగ్యంగా ఉండటానికి ప్రగతి సేవ సమితి చేస్తున్న కృషిని ఎస్సై శ్లాగించారు. కాగా శిబిరంలో 105 మందికి పరీక్షలు నిర్వహించి 50 మందిని హైదరాబాద్ శంకర కమిటీ ఆసుపత్రికి శస్త్ర చికిత్స కోసం సిఫారసు చేశారు. కార్యక్రమంలో ప్రగతి ప్రోగ్రాం మేనేజర్ గద్దల రామ్మూర్తి,తొర్రూరు క్లస్టర్ మేనేజర్ చెదుపాక వెంకన్న,వంగాల రవీందర్,డి సుస్మిత మండల,విలేజ్ కోఆర్డినేటర్స్ చెదుపాక కవిత,సంధ్య, మహేశ్వరి,రాధిక,మహేంద్ర ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# బియ్యం కేంద్రానివి,ప్రచారం రాష్ట్ర ప్రభుత్వానిది



మెదక్ జిల్లా ప్రతినిధి,,ఏప్రిల్ 2,,(తెలంగాణ పత్రిక):: .అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన విధంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు..భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గునుకుంట్ల కమలాకర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నరేంద్ర మోడీ గారు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా పేదల ఆకలి తీర్చేందుకు ఉచితంగా ప్రభుత్వ చౌక ధరల దుకాణాల్లో రేషన్ బియ్యం అందిస్తున్నాడు కరోనా కష్టకాలం నుంచి 5 కిలోల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఇస్తుండగా అదనంగా ఒక కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తూ ఒకరికి ఆరు కిలోల చొప్పున ఇస్తూ మొత్తం తామే ఇస్తున్నామని మంత్రుల చేత నిరాడంబరంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నట్టుగా ప్రజల్ని నమ్మించి మభ్య పెట్టే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తుందని తీవ్రస్థాయిలో విమర్శించారు ఈ పథకం 2028 వరకు కొనసాగుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు..

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి...

### .జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ...



మెదక్ ప్రతినిధి ,ఏప్రిల్, 02 ,, (తెలంగాణ పత్రిక):: జిల్లా కేంద్రంలో ఐడిఓసి కార్యాలయంలో బుదవారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, బీసీ సంఘం నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్వాయి పాపన్న గౌడ్, చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు.సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నూతన పనులను ప్రారంభం

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 02 రాయికోడ్ మండల పరిధిలోని ఔరంగానగర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా ఉపాధి హామీ నూతన పనులను ప్రారంభించిన ఔరంగానగర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ దండు నాగార్జున ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పీజీ నవీన్ పంచాయతీ కార్యదర్శి సునీల్ సుధాకర్ కృష్ణ రవి గుండయ్య బాబులు శంకరప్ప బసవయ్య స్వామి కాశయ్య రాజు నాగరాజు నవీన్ రాములు విటల్ అంజయ్య కాశీనాథ్ దుర్గయ్య తదితర ఉపాధి కూలీలు పాల్గొనడం జరిగింది తదితర ఉపాధి కూలీలు పాల్గొనడం జరిగింది

## పాడిపంటలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు

తెలంగాణ పత్రిక/కొల్చారం/పాడిపంటలతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కాళికామాతను కోరుకున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మనోబ్రహ్మ శ్రీనివాసచారి, ఉపాధ్యక్షులు ప్రభాకరాచార్య అన్నారు. మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంలో శ్రీ కాళికామాత చావా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఉగాది పండుగ పురస్కరించుకొని మనుమయ విశ్వబ్రాహ్మణులు తమ పనిముట్లను కాళికాదేవి దేవాలయ సన్నిధిలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం అమ్మవారిని గ్రామంలోని వీధుల గుండా ఊరేగించి స్థానిక కోతుల చెరువులో స్నానమాచరింప జేశారు. ఈ కార్యక్రమంలో పాండురంగా చారి, నర్సింలు చారి ఈశ్వర్ చారి, సిద్దయ్య చారి, రాజు చారి, కరుణాకరచారి తదితరులు పాల్గొన్నారు.

## బొల్లం మల్లయ్య జ్ఞాపకార్థం చలివేంద్ర ప్రారంభం

చిన్నకోడూరు, ఏప్రిల్ 02, (తెలంగాణ పత్రిక): చిన్నకోడూరు మండల పరిధిలోని రామునిపట్ల గ్రామంలో బొల్లం మల్లయ్య జ్ఞాపకార్థం చలివేంద్ర కేంద్రంను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కవిత మాట్లాడుతూ అన్ని దానంలకన్నా నీళ్ల దానం చాలా విలువైనదన్నారు. చలివేంద్రం వచ్చే పోయే వాహనదారులకు, ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కావున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లం చంద్రం, శెట్టిపల్లి బాలచందర్, పంతం శ్రీనివాస్, భానుచందర్ చక్రపాణి, శ్రీనివాస్, జన వికాస కోఆర్డినేటర్లు అన్నవేరి, సుజాత, లక్ష్మి, సునీత, సీఏ సునీత, యాదయ్య, రమేష్, కుటుంబ సభ్యులు పంతం సంతోష్, శ్రీలత, మంజుల, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు కడుపునిండా తిండి పెట్టడమే ప్రభుత్వ ధ్యేయం:మంత్రి సీతక్క

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్ 2 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: అన్నమో రామచంద్ర అనే కాలం పోయింది.దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం. పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం. పేదలు సన్న బియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలి. త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తాం. ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వందే. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు చేస్తున్నామని, రానున్న రోజులలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి తీరుతామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. పేదలకు కడుపునిండా తిండి పెట్టాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, 2013 సంవత్సరంలో ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వంనికే దక్కుతుందని అన్నారు. బుధవారం మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్, గోవిందరావు పేట , మండలంలలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, అదనపు కలెక్టర్ మహేందర్ జి లతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ అన్నమో రామచంద్ర అనే కాలం పోయిందని, ధనవంతుడు ఎలాంటి అన్నం తింటున్నాడో పేదవాడు సైతం అదే అన్నం తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి ఒక్కరికి బియ్యం పంపిణీ చేయాలన్న తరహాలోనే ప్రతి వ్యక్తికి పని కల్పించాలని ఉద్దేశంతో పని కోసం హక్కు చట్టం తెచ్చిందని వివరించారు. బ్రిటిష్ వారు మన దేశాన్ని విడిచి వెళుతున్న సమయంలో దేశవ్యాప్తంగా మూడు కోట్ల ఎకరాల్లోనే వరి పంట పండిందని, ఆ సమయంలో తిండి దొరకక గడక, గంజి తాగి జీవించేవారమని అన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో దేశంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో అనేక ప్రాజెక్టులను ఏర్పాటు చేశారని, వారు ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల నీటితోనే రాష్ట్రంలోని రైతులు రికార్డు స్థాయిలో వరి పంట పండిస్తున్నారని అన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో గరిబి హటావో అనే నినాదంతో ప్రతి పేదవాడికి గూడు, గుడ్డతో పాటు బియ్యాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టారని, వారిని ఆదర్శంగా తీసుకొని నేటి ప్రజా ప్రభుత్వం పాలను కొనసాగిస్తుందని అన్నారు. గతంలో ఇతర దేశాల నుండి మన దేశానికి బియ్యం దిగుమతి చేసుకునే వారమని, నేడు రికార్డు స్థాయిలో పంట పండడం వలన మనమే ఇతర దేశాలకు బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ అందించడం జరిగిందని, జిల్లాలో ఒక్క రైతుకు కూడా బోనస్ డబ్బులు బాకీ లేమని అన్నారు. గత పాలకులు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడంతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికీ ఒకవైపు అప్పులకు వడ్డీలు కడుతూనే మరోవైపు ఇచ్చిన హామీలనునెరవేరుస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మహిళా గ్రూపులకు ఇచ్చిన హామీ మేరకు వడ్డీ రూపాయలను బ్యాంకులలో జమ చేశామని వివరించారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు. ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు. సన్న బియ్యాన్ని పక్కదోవ పట్టించేందుకు డీలర్లు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని మంత్రి హెచ్చరించారు. తెల్ల రేషన్



కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన ప్రజలు తిండి తినలేకపోయారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం అర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరు వాడకం చేసుకోవాలని, వాటిని అమ్ముకోకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ధనవంతుడు ఎలాంటి ఆహారం తీసుకుంటున్నారో అలాంటి ఆహారమే పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, ప్రభుత్వం అందిస్తున్న బియ్యంతో ఆహారం తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేని, డిసిఎస్ఓ డిఎం రాంపతి, తహసిల్దారులు విజయ భాస్కర్, గిరిబాబు, సృజన కుమార్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఈనెల 6న ప్రశ్నించే గొంతులు పాలకుల అణచివేతపైనిరసన సభ

### - డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్02 (తెలంగాణ పత్రిక): ప్రజా యుద్ధనౌక గద్దరన్న పైన కాల్పులు జరిగినా ఏప్రిల్ 6న హైదరాబాద్ లో ప్రశ్నించే గొంతులు పాలకుల అణచితపై నిరసన సభ నిర్వహిస్తున్నట్లు బుదవారం దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండలం లింగుపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ సభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్ పై కాల్పులు జరిపిన వారిని శిక్షించడంలో పాలకుల నిర్లక్ష్యం తగదన్నారు. ఇకనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దర్ అన్న పై కాల్పులు జరిపిన దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 6 న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగుపల్లి అంబేద్కర్ సంఘం నాయకులు జోగ్గారి బాల్ నర్సు, నర్సింలు, మహేష్, రాజు, బిక్షపతి బాలరాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు పేదలకు అందాలి

### -మరిపెడ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర



డోర్నకల్ ఏప్రిల్ 02(తెలంగాణ పత్రిక): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రతి పేదవాడికి అందాలి మరిపెడ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర డీలర్లకు సూచించారు. బుధవారం మరిపెడ మండలం వీరారం, భూక్యతండ రేషన్ దుకాణాలను ఆర్ఐ ముందుగా సందర్శించారు. కోటాకు అనుగుణంగా బియ్యం నిలువలపై ఆరా తీశారు. ఆయా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్ల తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ వివరాలను పరిశీలించారు. అనంతరం స్థానిక నాయకులు, డీలర్లతో కలిసి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా అర్హులైన ప్రతి కార్డుదారుడికి సన్నబియ్యం అందించాలన్నారు. ప్రభుత్వ అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొల్లం కొమరయ్య, ఏర్పుల లింగయ్య, రేషన్ డీలర్ బుర్ర యాదగిరి, నల్లాల వెంకన్న, వీఆర్ఏ వినయ్ పాల్గొన్నారు.

## నల్లబెల్లి మండలం లోసన్న బియ్యం పంపిణి



నల్లబెల్లి ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ఆర్డిఓ .ఉమరాణి నల్లబెల్లి. రుద్రగూడెం గ్రామాల్లో ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో తాహ సిల్దార్కృష్ణ. ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి . మండల నాయకులు శివారెడ్డి మహేష్. కృష్ణ. రాజిరెడ్డి. మునిందర్ గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన

### -టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక) నర్సంపేట పట్టణానికి చెందిన వడ్డెర కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపోలు వెంకట్ స్వామి, 16వ వార్డు బిఆర్ ఎస్ మాజీ కౌన్సిలర్ భర్త వేల్పుగొండ రాజు, నర్సంపేట ప్రముఖ వ్యాపారి మల్లాది శ్యాంసుందర్ రెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ వరంగల్ జిల్లా ఓబీసీ ఓర్సు తిరుపతి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ములుకల సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దూడేల సాంబయ్య, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, మాజీ వార్డ్ మెంబర్ గాజుల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల చరణ్ గౌడ్, బీరం భరత్ రెడ్డి, 16వ వార్డు ఇంచార్జ్ బాణాల శ్రీనివాస్, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, 23వ వార్డు అధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, ఓర్సు సాంబయ్య, ఓర్సు శ్రీనివాస్, గోపు మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు..



## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

### అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఏప్రిల్ 02. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలో, దేశవ్యాప్తంగా పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ, 2004 ఏప్రిల్ 1 నుండి ప్రవేశపెట్టిన, నేషనల్ పెన్షన్ సిస్టం (ఎన్ పి ఎస్) ని గత 20 సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తుండగా, ఎన్ పి ఎస్/సీపీఎస్ కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీమ్ చేసిన, చేస్తున్న నష్టాలను మార్పు చేస్తామంటూ మభ్యపెట్టిన, కేంద్ర ప్రభుత్వం సోమనాథన్ కమిటీని వేసి రెండు సంవత్సరాల అధ్యయన అనంతరం, మరొక కొత్త విధానాన్ని యూనిఫాడ్ పెన్షన్ స్కీం (యుపిఎస్) అంటూ ఈరోజు ఉద్యోగుల ముందుకు తీసుకొని వచ్చింది. దానిని ఏప్రిల్ ఒకటి, 2025 నుంచి అమలు చేస్తున్నది.

ఈ విధానం గతంలో ఉన్న ఎన్ పి ఎస్. విధానం కంటే ఇంకా నష్టదాయకంగా ఉన్నది. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలిక పోయింది అన్న చందంగా తయారయ్యింది. ఈరోజు దేశ వ్యాప్తంగా సుమారు కోటి మంది ఉద్యోగ ఉపాధ్యాయులందరూ ఎన్పీఎస్ లేదా సిపిఎస్ విధానాన్ని ముక్త కంఠంతో వ్యతిరేకిస్తుంటే పాత పెన్షన్ విధానాన్ని తీసుకురాకపోగా, యుపిఎస్ విధానాన్ని తీసుకురావడం మరింత బాధాకరం. 40 సంవత్సరాల పాటు ఉద్యోగ జీతంలో ప్రతినెల 10 శాతం సొమ్మును ఉద్యోగి దగ్గర నుండి తీసుకొని, బలవంతంగా షేర్ మార్కెట్లో పెట్టి, రిటైర్డ్ అయిన తర్వాత అంటే 60 సంవత్సరాలు నిండిన తర్వాత కూడబెట్టిన సొమ్మును ఒక్క రూపాయి ఇవ్వకపోగా, బ్రతికి ఉండే పది సంవత్సరాలు మాత్రం పెన్షన్ ఇస్తామంటూ కొత్త విధానాన్ని తీసుకోవడం, ఉద్యోగి సొమ్మును, ప్రభుత్వ సొమ్మును రెండింటిని కార్పొరేట్లకు, షేర్ మార్కెట్లకు అందించి ఉద్యోగుల



భవిష్యత్తు జీవితాలను కార్పొరేట్ బడా బాబులకు తాకట్టు పెట్టుతున్నటువంటి, ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ, బుధవారం రోజున గూడూరు మండల కేంద్రం లోని అన్ని కార్యాలయాలు, పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలను తెలియజేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ విధానాన్ని వెనక్కి తీసుకొని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. అదేవిధంగా గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా పాత పెన్షన్ ని సాధ్యమైనంత తొందరగా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ గూడూరు మండల అధ్యక్షుడు సోనబోయిన రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు, టి పి టి ఎఫ్ మండల అధ్యక్షుడు ఆదినారాయణ, డిటిఎఫ్ అధ్యక్షుడు దూప్ సింగ్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ చాందా, టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు డి. రమేష్, టి యు టి ఎఫ్ అధ్యక్షుడు బి. రమేష్, సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మయ్య, లక్ష్మీపతి, నీల రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల సేవలను మరిచిపోవద్దు వారి ఆశయాలను కొనసాగించాలి: మంత్రి సీతక్క

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్2 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్ . దేశం కోసం పేద పీడిత వర్గాల కోసం అహర్నిశలు పోరాటం చేసిన మహనీయుల సేవలను మర్చిపోవద్దని, వారి ఆశయ సాధనను కొనసాగించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి కార్యక్రమమునకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ పేద పీడిత అన్ని వర్గాల పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసిన మహా గొప్ప వ్యక్తి సర్దార్ పాపన్న అని కొనియాడారు. మహనీయుల చరిత్రను భావితరాల వారికి అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రాజకీయ, ఉద్యోగలలో రిజర్వేషన్ కల్పించేందుకు శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర



ప్రభుత్వానికి పంపించారని, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఢిల్లీలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. మొగులు సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వారిలో సర్దార్ పాపన్న ముందుండి పోరాటం చేశారని, పోరాటాలు చేసిన మహనీయులను నేటి యువతరం మర్చిపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పాపన్న ఆశయాలను కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ పూనుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి సి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, గౌడ సంఘం సభ్యులు రాజేందర్ గౌడ్, ముజ్యల భిక్షపతి, గౌడ కుల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు ఉద్యోగాలు సాధించిన యువకునికి సన్మానం



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్2 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: జూనియర్ లెక్చరర్ తో పాటు 4 ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించిన అజారుద్దీన్ కు చిరు సత్కారం. ఇటీవల విడుదలైన జూనియర్ లెక్చరర్ ఫలితాలలో జె ఎల్ గా ఎంపికైన ఏటూర్ నాగారం చిన్న బోయినపల్లి కి చెందిన అజారుద్దీన్ ను స్థానిక ఆశయం గ్రంథాలయం నిర్వహకులు అయిన లైబ్రరీ మూమెంట్స్ సభ్యులు ధూపాటి సతీష్ , యూనూస్, లయీమ్, చాంద్ పాషా, కవిత, రాజేష్, ఘనంగా సన్మానించారు. దూపాటి సతీష్ మాట్లాడుతూ నా మిత్రుడు అజారుద్దీన్ పోటీ పరీక్షలకు సన్నద్ధమైన క్రమంలో తను ఎదుర్కొన్న సమస్యల గురించి మీతో పంచుకోవాలని అనుకుంటున్నాను.ల్ 2022 వరకు కూడా కనీసం చిన్న గవర్నమెంట్ ఉద్యోగానికి కూడా ఎంపిక కాలేదు తన తోటి మిత్రులు గవర్నమెంట్ ఉద్యోగాలు మరియు ప్రైవేట్ సెక్టార్లలో సెటిల్ అయ్యారు అయినా తను నమ్ముకున్న అక్షరం అనే ఆయుధాన్ని విడవకుండా తను ఎంతో ఇష్టపడే టీచర్ వృత్తి కోసం ఆరాటపడుతూ ప్రైవేటు టీచర్ గా పని చేస్తూ తన ప్రిపరేషన్ కొనసాగించి నేడు అందరిని ఆశ్చర్యపరిచేలా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు అందులో రెండు గెజిటెడ్ స్థాయి ఉద్యోగాలు సాధించాడు తనను ఆదర్శంగా తీసుకొని ఎంతోమంది యువతకు మార్గ నిర్దేశకుడుగా నిలవాలని మా కోరిక.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ "సిపిఎం"దహనం..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్ 2: హైదరాబాద్ రంగారెడ్డి సర్వే నెం.25 లోని 400 ఎకరాల భూమిని వేలం వేయవద్దని కోరుతూ.. సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని మునిగల వీడు లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థి సంఘాలు ప్రజాసంఘాలు విపక్షాలు వద్దని కోరినా వినకపోవడం హేయమన్నారు. ఉపసంహరించుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నీలమ్మ అనసూర్య సంగీత ఎల్లమ్మ సమ్మక్క పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీడీవో



నర్సంపేట ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి స్వీకరిస్తున్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. మీ సేవ దరఖాస్తుతో పాటుగా మండల పరిషత్ కార్యాలయంలో అందజేస్తున్న తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులో, దరఖాస్తుదారుని సంబంధిత వివరాలను రాసి, అట్టి దరఖాస్తు ఫామ్ కు, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, కులం, ఆదాయం, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ లను జతచేసి ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని డాక్టర్ లెక్కల అరుంధతి తెలిపారు. ఇందులో భాగంగా మందపల్లి గ్రామానికి చెందిన రౌతు సాయిజగత్ ఎంపీడీవో కు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు ఫారంను అందజేశారు.

## అడవిలోని చెట్ల ను నరకాకుండా రక్షించాలి:మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్02 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్థాపర్: అడవిలోని చెట్ల ను నరకాకుండా రక్షించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు. బుదవారం తాడ్వాయి మండలం కేంద్రం లోని సమ్మక్క సారక్క కల్యాణ మండపంలో గుత్తి కోయ గిరిజనులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క గుత్తి కోయ గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు, కరెంట్ సమస్య, వాటర్ సమస్య, రేషన్ కార్డ్స్ మంజూరు చేయాలని గుత్తి కోయ గిరిజనులు కోరారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్రాగు నీటి సమస్య రాకుండా వాటర్ మీకు ట్యాంకర్ లతో మీ గ్రామాలకు పంపిస్తానని, త్వరలో బోర్లు వేయిస్తానని, అడవులను నరకకుండా కాపాడాలని సూచించారు. అనంతరం మంత్రి సీతక్క గుత్తి కోయ గిరిజన కుటుంబాలకు రేషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ,ఎఫ్ డి ఓ, డి ఎస్ పి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల ప్రత్యేక అధికారి రాంపతి, మండలాధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లాలోని 84 గుత్తికొయ గ్రామాల ముఖ్యమైన పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగడానికే వడ్డీ లేని రుణాల మంజూరు:మంత్రి సీతక్క

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్2 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్నదని, నేడు స్వయం సహాయక సంఘాలు 10 మందికి సహాయపడే విధంగా ఎదిగాయని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రతి ఇంట్లోని మహిళా చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబంతో పాటు ఆ గ్రామం బాగుంటుందని అభిప్రాయపడ్డారు. బుధవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే నిర్వహించిన సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్, డి ఆర్ డి ఓ సంపత్ రావు అధ్యక్షతన జరిగే ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సెర్ఫ్ సీ ఈ ఓ దివ్య, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇప్పటివరకు 250 వందల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని, రాష్ట్రంలో 67 లక్షల మంది డ్వాక్రా గ్రూప్ మహిళలు ఉన్నారని తెలిపారు. గత 30 సంవత్సరాల క్రితం పది రూపాయల పొదుపుతో ఏర్పడిన స్వయం సహాయక బృందాలు నేడు క్రమ శిక్షణతో మెలుగుతూ కోట్లాది రూపాయలను పొదుపు చేసుకొని అవసరాల కోసం వాడుకుంటు, పది మందికి ఉపాధి కల్పన కోసం తీసుకున్న రుణాలకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని వివరించారు. ఆర్థిక స్వాలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని, వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మహిళల పేరుపైనే అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంట్లో నీ ప్రతి మహిళ చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబానికి ఎంతగానో దోహద పడతాయని,



గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారడంతో రామప్ప, లక్నవరం, భోగత జలపాతం, సమ్మక్క సారలమ్మ జాతర, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లాంటి ప్రాంతాలలో మహిళలు పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించిందని దీంతో మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలంతా ఒకే జాతి అని, 15 సంవత్సరాలు నిండిన యువతులను సంఘాలలో చేర్పించిన పక్షంలో వారు సైతం ఆర్థికంగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ మహిళ సైతం కన్నీరు పెట్టకుండా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడిలా మహిళలకు చేయూత అందిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని కోరారు. అనంతరం మంత్రి సీతక్క మహిళ సంఘాలకు చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు పి డి, ఎంపిడిఓ, డి పి ఎం, మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మూడు నెలలు అధిక ఉష్ణోగ్రత ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో

## - ఏజెన్సీ గిరిజన ప్రాంతాల లో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ చేపట్టాలి. - భూక్యా శ్రీనివాస్ తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభుత్వానికి విజ్ఞప్తి

కొత్తగూడెం టౌన్ మార్చి02( తెలంగాణ పత్రిక) మార్చి నెల నుండి ఉష్ణోగ్రత రాష్ట్రవ్యాప్తంగా అధికంగా పెరగడం వల్ల రాబోయే మూడు నెలలు ఏజెన్సీ ప్రాంతాల్లో మరియు మైదాన గిరిజన ప్రాంతాలలో తాగునీరు కోసం ఆదివాసి గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఏజెన్సీ మరియు మైదాన ప్రాంతాలలో తాగునీటి కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా సమితి రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతుంది. ఆదివాసీ గిరిజనులు పట్టణాలకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఏజెన్సీ ప్రాంతాల్లో మైదాన ప్రాంతాలలో నీటి వనరులకు దూరంగా వారి గుడాలు తాండాలు ఉన్నటువంటి విషయం అందరికీ తెలుసు వేసవి ప్రారంభానికి ముందే ఏజెన్సీలో నీటిమట్టం తీవ్రంగా పడిపోవడం త్రాగునీటి కోసం గిరిజనులు, ఇప్పటికే కొన్ని కిలోమీటర్ల దూరంలో. చెలిమెల, ద్వారా ఊట బావుల ద్వారా నీటి కోసం గంటల తరబడి ఎదురు చూడాల్సినటువంటి పరిస్థితి నెలకొంది కావున రాష్ట్ర ప్రభుత్వం గిరిజన తండాల్లో గుడాలలో నీటి సౌకర్యం కల్పించాలని తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక ప్రణాళికలో గిరిజనులకు కేటాయించినటువంటి బడ్జెట్ గత కేటాయింపులు గిరిజన గుడాలకు తాండాలకు ఖర్చు చేయకపోవటం వల్లనే నేడు వీరి యొక్క తాండాలో, గుడాలలో. ఈ దుర్భర పరిస్థితి నెలకొనే పరిస్థితి దాపురించ్చింది, కాగితాలకె పరిమితమైన



కేంద్ర రాష్ట్ర బడ్జెట్లు. గిరిజన ఆవాసాలకు ఖర్చు పెట్టాల్సినటువంటి అవసరం ఉంది వారి కోసం ప్రత్యేకమైనటువంటి ఐటీడీఏ లను ఏర్పాటు చేసినప్పటికీ ఆ సంక్షేమ ఫలాలు నేటికీ వారికి అందటంలో గిరిజన సంక్షేమ శాఖ నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్టుగా ప్రదర్శిస్తా ఉంది కావున రక్షిత మంచినీటి కోసం ఎండాకాలం ప్రారంభమై ఏప్రిల్ నెలలో ప్రవేశించినప్పటికీ ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణలో తీసుకొని వారి గుడాల్లో తండాల్లో మంచినీటి సౌకర్యం అందేవిధంగా గిరిజనుల మరియు. వయోవృద్ధులు గర్భిణీలు చిన్న పిల్లలకు పునరవాస కేంద్రాలను ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు . నోరులేని గిరిజనుల కోసం వారి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని అప్పుడే ప్రజా పాలన ప్రభుత్వం గిరిజనుల పక్షపాతి ప్రభుత్వంగా మన్నన పొందుతారని శ్రీనివాస్ అన్నారు.

# దేశ చరిత్రలోనే రేషన్ లో సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం

## సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి, ఏప్రిల్ 02, (తెలంగాణ పత్రిక):దేశ చరిత్రలోనే రేషన్ లో సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం సత్తుపల్లి పట్టణంలో 23 వ వార్డులో, 5 వ నెంబర్ చౌకదుకాణం, శ్రీనివాస్ టాకీస్ రోడ్ లో రేషన్ సన్న బియ్యంను ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పేద, మధ్యతరగతి ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం అందించటం తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో ఎంతో సంతోషం గా వుందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మాత్రమే కాదు... ప్రజలు కష్టాలు తెలుసుకొని మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి బట్టి, తుమ్మల, పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి, మొన్న పామాయిల్ ఫ్యాక్టరి శంకుస్థాపన చేసుకున్నాం అన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మరియు సత్తుపల్లి ప్రభుత్వం ఆసుపత్రి మరియు కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం జరుగుతుంది అని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ గారడీ మాటలు, అబద్దపు మాటలు ప్రజలు ఎవరు నమ్మకండి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలు చూస్తూనే వున్నామన్నారు.. అర్హులు కు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. కార్పొరేషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ యువత కు ఆర్థిక సహాయం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. సన్న బియ్యం ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సందర్భంగా పేద, మధ్య తరగతి కుటుంబాల్లో సంతోషం చూస్తున్నామన్నారు. ప్రజలు గుండెల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలుస్తాయి అని ఎమ్మెల్యే తెలిపారు. తహశీల్దార్, ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ఎసియూఐ నాయకులు, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీతో

# పేదల నుండి హర్షాతిరేకాలు

## - జగన్నాధపురంలో రేవంత్ రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకంలో పాల్గొన్న కొత్వాల- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు.

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 2 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని చౌకదుకాణంలోలి జరుగుతున్నా సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని,కొత్వాల, పరిశీలించారు. సన్న బియ్యం పొందిన మహిళా లబ్ధిదారులతో,కొత్వాల, మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ల ఫ్లెక్సీకి,సన్న బియ్యం లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం, చేశారు. గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చే గొప్ప వరం అని,కొత్వాల, అన్నారు. ప్రజలందరూ సన్న బియ్యం పంపిణి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని,కొత్వాల, కోరారు. ఈ కార్యక్రమంలో,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ మాజీ డైరెక్టర్ చౌగాని పాపారావు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు వై,వెంకటేశ్వర్లు, గంధం నర్సింహారావు, భూక్యా గిరి ప్రసాద్ నాయక్,



కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, పిండి రామిరెడ్డి, తాళ్లూరి షణ్ముఖా చారి, అజ్మీరా రమేష్ నాయక్, ఉండేటి శాంతివర్ధన్, మాలోత్ చంద్రు, ధర్మపురి ప్రసాద్, ధర్మసోత్ బిచ్చా, బోడా లచ్చు, బూరుగడ్డ ఖాదర్ బాబు, సోని, అరుణ, భద్రమ్మ, మాలోత్ చెవిలో, మాలోత్ విజయ, ధర్మసోత్ వీరి, భూక్యా మంగమ్మ, %ాఖ% గొరిమియా, జల్లారపు రాములమ్మ, ఎనిగండ్ల నిర్మల, తదితరులుహాపాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ చలో సెక్రటేరియట్

# కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## -హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకోవాలి-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా

కొత్తగూడెం టౌన్ మార్చి 02( తెలంగాణ పత్రిక) కొత్తగూడెం పట్టణ కేంద్రంలో ఏ ఐ ఎస్ ఎఫ్ ముఖ్య కార్యకర్త సమావేశం శేషగిరి భవన్ లో నిర్వహించాడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె , ఫహీమ్ దాదా పాల్గొని మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సంబంధించిన 400 ఎకరాల భూమి వేళాన్ని నిలిపివేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం జరుగు చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చా రు అయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని నిలిపివేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చలో సెక్రెటరీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి అని పిలుపునిచ్చారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమించుకుని వేలం వేసేందుకు సిద్ధమైందని. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారుల దాహం తీర్చేందుకే భూముల అమ్మకానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుంది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూమిని ఎరగా చూపి ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు తాకట్టుపెట్టే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అయన అన్నారు యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా భూములనే కొల్లగొట్టేందుకు సిద్ధమైతే భవిష్యత్తులో యూనివర్సిటీలో ఉనికి ప్రమాదకరంగా మారుతుందని అన్నారు. ప్రభుత్వాల నుండి ఎదురయ్యే ప్రమాదకర పరిస్థితిలను గమనించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు భవిష్యత్తులో ప్రయోగశాలలకు అవసరమైన భూములు చేజారిపోతే భవిష్యత్ తరాల విద్యార్థులకు యూనివర్సిటీ ఉనికికి



ప్రమాదమని న్యాయబద్ధంగా భూముల రక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కి అక్రమ అరెస్టులకు పాల్పడుతుంది. కెసిఆర్ ను తల పించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది. ఇలాంటి నియంతృత్వ విధానాలను కొనసాగించి విద్యార్థులని అని కూడా చూడకుండా పోలీసులతో దుశ్చర్యాలను కొనసాగిస్తుంది. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టును అఖిల భారత విద్యార్థి సమైక్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి పోలీసులు వెనకకు వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. భూముల అమ్మకాన్ని విరమించుకోవాలి. లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వంశి హెచ్చరిస్తున్నామని అన్నారు కార్యక్రమంలో జిల్లా నాయకులు అజీత్,సృజన్, వంశీ,రణదీర్, వినయ్,గిరిప్రసాద్, నాగరాజు వెంకట్, విజయ్ కాంత్,తదితరులు పాల్గొన్నారు

## పేదలకు సన్నబియ్యం

# అందిస్తున్నది కేవలం కాంగ్రెస్ పార్టీనే

## - అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి - పినపాక శాసనసభ్యులు పాయం



పినపాక,, ఏప్రిల్ 2(తెలంగాణ పత్రిక) పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తోంది కేవలం తెలంగాణ రాష్ట్రమేనని, ఈ నిర్ణయం చరిత్రాత్మకమని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. పినపాక మండలం జగ్గారం గ్రామపంచాయతీ వెంకటేశ్వరపురం గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం అనేక మహత్తరమైన పథకాలను ప్రారంభించారని అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్నబియ్యాన్ని సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికి రేషన్ కార్డులలతోపాటు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి ఆలోచన చేయకపోవడం , మంచి పనులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై అనవసరంగా సోషల్ మీడియా రాద్ధాంతాలు చేస్తుందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతుబంధు, కౌలు రైతులకు సైతం ఆర్థిక సహాయం, ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ బండ పై సబ్సిడీ, ఇప్పుడు తాజాగా నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పేరుతో లోన్లు, ఇందిరమ్మ ఇల్లులు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. గతంలోనే తన హయాంలో అనేక రహదారులు ఏర్పాటు చేశామని, కొత్తగా మరికొన్ని రహదారులు ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. అనంతరం 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, ఎంపీడీవో సునీల్, తాసిల్దార్ అద్దంకి నరేష్, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి ఏఐటీయూసీ

కల్లూరు ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక)మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతిని కొనసాగించాలని జిల్లా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కల్లూరు లోని మండల పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రాజశేఖర్ అధ్యక్షతన సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందికి కనీస వేతనం 18,500 ఇవ్వాలని కారోబార్ ,బిల్ కలెక్టర్లను, గ్రామపంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని పంచాయతీ సిబ్బందికి గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలని, పంచాయతీ సిబ్బంది మరణించినచో ఆ కుటుంబానికి 10 లక్షలు చెల్లించాలని, మరియు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, పంచాయతీ సిబ్బందికి బీమా సౌకర్యం కల్పిస్తూ, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా



ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కంభంపాటి మహేష్, బానోత్ మంగీలాల్ ,జానపాటి మల్లేష్ ల,తోపాటు మండల ఏఐటీయూసీ నాయకులు దామాల దయాకర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజలపక్షాన చేసిన పోరాటాలవల్లే వందేళ్లు మనగలిగాం సిపిఐ వెంగళరావుకాలనీ సీపీఐ శాఖ మహాసభ విజయవంతం

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ: ప్రజలపక్షాన చేసిన పోరాటాలవల్లే వందేళ్లు సీపీఐ మసగాలుతుందని,సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, అన్నారు. మంగళవారం రాత్రి పట్టణ పరిధిలోని వెంగళరావుకాలనీ సీపీఐ శాఖ మహాసభ నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన ముత్యాల మాట్లాడుతూ కార్మికులు, శ్రామికులు ఉన్నంతకాలం ఎర్ర జెండా సజీవంగా ఉంటుందని తలిపారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిస్కారంకోసం, పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. వందేళ్లగా పేద ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ శతవసంతాలు వేడుకలు సందర్భంగా ఈ ఉత్సవాలను ప్రతి వార్డులో ఘనంగా నిర్వహించాలని, తద్వారా పట్టణంలో మరింత పార్టీ విస్తరణకు శతవసంతాల ఉత్సవాలు దోహదపడాలని పిలుపునిచ్చారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం వెంగళరావుకాలనీ సిపిఐ నూతన శాఖ కార్యదర్శిగా కుర్రు రమేష్ సహాయ కార్యదర్శులుగా



బాలాజీ, తులసీరామ్ తో పాటు 18 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో,సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, వైఎస్ గిరి, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, బస్తీ పెద్దలులి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ చేయాలి

## - 48 గంటల్లో ఆదాయ,కుల ధ్రువపత్రాలు ఇవ్వాలి తాసిల్దార్లకు ఆదేశాలు-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 2: పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి తో కలిసి సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా చౌకధర దుకాణాలలో తూకం సరిగా ఉండేలా చూడాలని చెప్పారు. మండలంలో ఖాళీగా ఉన్న అన్ని చౌక ధర దుకాణాల ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ను ఆదేశించారు.రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని , కొత్త రేషన్ కార్డులకు మీ -సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని, రేషన్ కార్డులో పేర్లను సైతం మీ- సేవ కేంద్రాలద్వారా చేర్చుకోవచ్చని చెప్పారు.చనిపోయిన వారి పేర్లను తామె స్వచ్ఛందంగా రతియం కార్డుల నుండి తొలగిస్తామని, పారదర్శకంగా నిర్వహించే ఈ ప్రక్రియకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ మేలుకలిగేలా సన్న బియ్యం కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని, దీనికి అందరూ సహకరించాలని అన్నారు.ఇందుకుగాను రైతులు సన్నదాన్యాన్ని ఎక్కువగా పండించాలని ,సన్న ధాన్యం ఉత్పాదన తక్కువ , నీటి వినియోగం ఎక్కువగా ఉన్నప్పటికీ రాష్ట్రప్రభుత్వం సన్నధాన్యానికి క్వింటాలుకు 2320 /- చెల్లిస్తూ.. 500/- రూపాయల బోనస్ సైతం ఇస్తున్నదని, మధ్యాహ్నం భోజన పథకం ,హాస్టల్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు అన్నింటికి సన్న బియ్యం సరఫరా చేయడంతో పాటు, ఇకపై చౌక ధర దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉన్నందున రైతులు సన్న ధాన్యం పండించాలని కోరారు.దర్తి ఆబా యోజన కింద గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, తిరుమలగిరి సాగర్లోని గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు.నిరుద్యోగులైన ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ ,ఈబిసి, ఓబీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం కింద 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14 వరకు పొడగించినట్లు కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆదాయ,కుల ధ్రువపత్రాలకు దరఖాస్తులు వస్తే 48 గంటల్లో ఇవ్వాలని తహసిల్దారును ఆదేశించారు.స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం పథకం చారిత్రక కార్యక్రమాన్ని అన్నారు. 40 ఏళ్లుగా దొడ్డు బియ్యాన్ని ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్నప్పటికీ వాటిని ఎవరు తినటం లేదని ,అవన్నీ రీసైక్లింగ్ అవుతున్నాయని, అలాంటిది తమ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషమని అన్నారు. ధనవంతులతో పాటు, బీదవారు సైతం సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు.తమ ప్రభుత్వం రైతులు, మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని ,ఇందులో భాగంగానే ఉచిత బస్సు, 500/- రూపాయలకే ఎల్పీజీ సిలిండర్, గృహ జ్యోతి, రైతులకు బోనస్, రైతు భరోసా వంటి పథకాలన్నింటిని అమలు చేయడం జరుగుతున్నదని, ఈ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని తెలిపారు. ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం తాము నిరంతరం



పనిచేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు తహసిల్దార్ కార్యాలయంలో తిరుమలగిరి సాగర్ మండలంలో చేపట్టిన భూమి రెగ్యులరైజేషన్ పైలట్ ప్రాజెక్ట్, ప్రభుత్వ సంస్థలకు భూమి కేటాయింపు ,వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు, తదితర అంశాలపై సమీక్షించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అర్హులకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎంఎల్ఏ కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,శాసన సభ్యులు చౌకధర దుకాణాన్ని ప్రారంభించి సన్న బియ్యాన్ని పంపిణీచేశారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తిరుమలగిరి సాగర్ స్పెషలాఫీసర్, ఏపీ డి శారద, మాజీ జెడ్పిటిసి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్ తదితరులు మాట్లాడారు. గృహనిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్,స్థానిక తహశీల్దార్ ఉన్నారు.

## బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ పై అవగాహన పెంచుకోవాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 02బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్ ) విధులు, నూతన ప్రమాణాలు,నాణ్యత నియంత్రణ చర్యలు,పరిశ్రమలకు ఇచ్చే సర్టిఫికెట్లు మరియు వినియోగదారులకు లభించే ప్రయోజనాలను తెలియజేయడానికి బీఐఎస్ చేపట్టిన అవగాహన కార్యక్రమం లో భాగంగా బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికారులను కలిసి బ్రోచర్లు అందజేయడం జరిగిందని క్యాట్కో రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య, జిల్లా బాధ్యులు కొడారి వెంకటేష్ లు తెలిపారు.బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) , ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం - మార్చి 15 -2025 తర్వాత మార్చి 16 నుండి ఏప్రియల్ 05 వరకు జిల్లా వ్యాప్తంగా జిల్లా అధికారులను కలిసి "క్వాలిటీ కనెక్ట్ క్యాంపేయిన్7.0" పై అవగాహన కల్పిస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల క్లబ్ లో సభ్యులు తోట సాయి ప్రణీత్ ,ఆకోజు విరాట్ లు పాల్గొన్నారు.

# ఈనెల ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు పొడిగింపు...

## - అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి...రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 02రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని ఏప్రిల్ 14 వరకు పొడగించినందున, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లాలోని అందరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవో లతో సమావేశము ఏర్పాటు చేసి రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయుటకు తగు సూచనలు జారీచేసినారు.నిరుద్యోగ ఎస్ సి,ఎస్ టి, బి సి,మైనారిటీ ,ఓ బి సి,ఈ బీసీ యువతకు అమలు పరుచబడు రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకుగానుహా ఏప్రిల్ 14 లోగా మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.జిల్లాలో రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు14000 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు. కార్యాలయంలో ప్రత్యేకించి రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని, హెల్ప్ డిస్క్ ను ఏర్పాటు చేయాలన్నారు.మాన్యువల్ దరఖాస్తులను స్వీకరించేందుకుగాను, అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు ఫారములను అందుబాటులో ఉంచాలన్నారు.అదేవిధంగా ఇప్పటివరకుహాహా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అన్ని దరఖాస్తుల ప్రింట్ కాపీలు తీసి ఉంచాలన్నారు.రాజీవ్ యువవికాసం కిందహా స్వయంహా ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకునే విధంగాహాఅన్ని గ్రామాలు,మండల,మున్సిపల్ కేంద్రాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు,అలాగే టామ్ టామ్ వేయించాలన్నారు.అధికారులందరు.ఈ పథకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అమలు చేయాలని,క్షేత్ర స్థాయి వరకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి పథకం విధి విధానాలను స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.యువత వారి కాళ్లపై వారు నిలబడి స్వయం ఉపాధి పొందెందుకు ఇది చక్కటి అవకాశం అని తెలిపారు.మంజూరి అనంతరం లబ్దిదారులకు దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పనులు



నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో వేగవంతంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి,భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద,జిల్లా శిశు సంక్షేమ అధికారి నరసింహ రావు,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, హౌసింగ్ పి.డి విజయ సింగ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీరాములు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కోదండరాముని 25వ వార్షికోత్సవం



నేరేడుచర్ల,తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2:నేరేడుచర్ల మండలం కందుల వారి గూడెం గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో 25వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అన్నం బొట్ల ఫణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా గణపతి పూజ స్వస్తివాచనం మంట పారాధన మూలవర్యులకు ఉత్సవ విగ్రహాలకు స్నప నాభిషేకం పట్టు వస్త్రాలతో పుష్పమాలలతో అలంకరణ గావించి అష్టోత్తర ధూప దీప నైవేద్యాలు సమర్పించి మంగళ నీరాజన మంత్రపుష్పాది కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.ఈ 25వ వార్షికోత్సవ సందర్భంగా ఖమ్మం వాస్తవ్యులు సుందరకాండ శ్రీనివాస్ చే హనుమాన్ చాలీసా దివ్య పారాయణం అత్యంత వైభవంగా భక్తజనులచే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బైరెడ్డి బక్కి రెడ్డి మాజీ సర్పంచ్ మలిగిరెడ్డి అలివేలు గ్ మలిగిరెడ్డి సందీప్ రెడ్డి బైరెడ్డి రవీందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి ఉపేంద్ర చారి గ్రామంలోని భక్తజనులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ



నేరేడుచర్ల,తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2:నేరేడుచర్ల మండలం కందుల వారి గూడెంలో మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఈ పథకం పేదల పాలిట ఒక వరంగా మారింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొనే కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## జగన్నాథ్ తండాలో రోడ్డుపై నిలిచిన డ్రైనేజీ నీళ్లు డ్రైనేజీ నీళ్లు పొలాలలోకి రాకుండా అడ్డుకట్ట

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2:మండలంలోని జగన్నాథ్ తండాలో డ్రైనేజీ నీళ్లు బయటకెళ్ళిపోకుండా అడ్డుకట్టలు వేయడంతో రోడ్డుపై మురికి నీళ్లు నిలిచి ఇబ్బందికరంగా ఉందని తండావాసులు రమావత్ సైదా, రమావత్ రవీందర్, శ్రీరాములు, వాలియా, బాలు శివ తదితరులు తెలిపారు. గతంలో డ్రైనేజీ మురికి నీళ్లు వరి పొలాలకు వెళ్ళటంతో ఇబ్బంది లేకుండా ఉండేదన్నారు. ప్రస్తుతం రైతులు తమ పొలాలలోనికి డ్రైనేజీ మురికి నీళ్లు రాకుండా అడ్డుకట్ట వేయటంతో ఇండ్ల ముందు సీసీ రోడ్డుపై మురికి నీళ్లు నిలువ ఉండి దుర్గంధం వస్తుందన్నారు. డ్రైనేజీ కాలువ నుండి మంచినీటి పైపులు వెళ్తున్నాయని, అవి పగిలి వాటిలోకి డ్రైనేజీ నీళ్లు వెళ్లే ప్రమాదం ఉందన్నారు. డ్రైనేజీ మురికి నీళ్లు తాగునీటి పైపుల్లో కలుస్తే అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని విచారం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు డ్రైనేజీ కాలువను తీసి మురికి నీళ్లు లేకుండా చూడాలని కోరారు.పంచాయతీ కార్యదర్శి వివరణ: ఈ విషయమై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా డ్రైనేజీ కాల్వ చివరి వరకు మంజూరు అయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు వివరించారు. గతంలో డ్రైనేజీ మురికి నీళ్లు వరి పొలాలకు వెళుతుంటే



అభ్యంతరం చెప్పలేదని, ఇప్పుడు డ్రైనేజీ నీళ్లు రాకుండా అడ్డుకట్ట వేస్తున్నారని చెప్పారు. ఈ విషయాన్ని ఎంపీడీవోకు తెలియపరచి,రైతులకు నచ్చ చెప్పిన వినటం లేదన్నారు. త్వరలో సమస్యను పరిష్కరిస్తామన్నారు.

## దేవాలయం పూజారులకు శ్రీ విశ్వావసు నామ పంచాంగాలను పంపిణి




వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 తెలంగాణ పత్రిక: విశ్వావసు నామ సంవత్సర నూతన పంచాంగమును శ్రీ ఓరుగంటి మనోహరశర్మ సిద్ధాంతి వారసత్వం వారు రచించిన పంచాంగాన్ని వనపర్తి జిల్లా ప్రజలు ఈ విశ్వావసు నామ సంవత్సరమంత సుఖశాంతులు కల్గించాలని, రాష్ట్రమంతా మంచి వర్షాలు కురిసి, పాడిపంటలతో సస్యశామలం కావాలని ఆకాంక్షిస్తూ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపీ ముద్రిచి ఇచ్చిన పంచాగలను శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు చేతుల మీదుగా శ్రీరంగనాయక స్వామి దేవాలయం శ్రీరంగపూర్, చింతల ఆంజనేయ స్వామి పాతపల్లి దేవాలయంలో పూజారులకు శ్రీ విశ్వావసు నామ పంచాంగాలను పంపిణి చేయడం జరిగిందని శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి ఘనంగా నివాళులు

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 తెలంగాణ పత్రిక: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక. సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల ముందు ఆయన విగ్రహాన్ని పెట్టి ముసుగు తొలగించకుండా ఉండటాన్ని నిరసిస్తూ, అక్కడే ఆయన వర్ధంతిని నిర్వహించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు. అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, వనపర్తి లో మహనీయుల విగ్రహాలపై అగ్రకులాల నాయకులచే రాజకీయ గ్రహణం ఏర్పడిందని, అందుకే బిసి మహనీయుల విగ్రహాల దగ్గర రాజకీయం చేయకుండా త్వరగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రారంభం చేయాలని కోరుతూ, గౌడ అన్నలపై గౌరవంతో వారి సూచనలతో అందరూ కలిసీ విగ్రహ ప్రారంభ చేసే విధంగా పదిహేను రోజుల్లో ఏదైనా తేదీ ప్రకటించాలని కోరుతూ ఒక విన్నపం చేస్తున్నాము. లేనియెడల మేమే ముందుకు వస్తామని 15 రోజుల్లో కార్యాచరణ చేస్తామని. ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు ఎస్సీ ఎస్టీ మార్నింగ్ మానిటరింగ్ మెంబర్ గంధం నాగరాజు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్తగొల్ల శంకర్, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, భాస్కర్, సత్యం సాగర్, శ్రీధర్ గౌడ్, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# స్కూళ్లలో ఏఐ టెక్నాలజీ



హైదరాబాద్, : సంచలన నిర్ణయాలతో పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకు న్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ప్రోత్సహించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్న రేవంత్ రెడ్డి.. ఆయా రంగాల్లో ఏఐ టెక్నాలజీని సమర్థవంతంగా వాడుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచిస్తు న్నారు. ఈ క్రమంలోనే.. పాఠశాల విద్యలో కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. విద్యార్థులకు పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించాలన్న లక్ష్యంతో.. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ఇన్షియేటివ్స్ టూల్స్‌ని పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ మెరుగుపర్చేందుకు ఏఐని వినియోగించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా.. బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తు న్న ఎక్ స్టెప్ ఫౌండేషన్‌ను రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డా. యోగితా రాణా నేతృత్వంలో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం సందర్శించింది. విద్యా రంగంలో డిజిటల్ పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యా ర్థుల్లో విద్యాపరమైన నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఎక్ స్టెప్- ఫౌండేషన్ అగ్రగామిగా ఉండటం గమనార్హం.ఈ ఫౌండేషన్ ఇప్పటికే గుజరాత్, కర్ణాటక, ఒడిశా, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పనిచేస్తోంది.విద్యారంగం లో చేపట్టాల్సిన పలు ఇన్షియేటివ్‌లపై ఎక్ స్టెప్ ఫౌండేషన్ ప్రతినిధు లతో తెలంగాణా విద్యా శాఖ ప్రతినిధి బృందం చర్చించింది. ప్రాథమిక విద్యా స్థాయిలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఆధారిత డిజిటల్ పద్ధతుల ద్వారా ప్రాథమిక స్థాయిలో రాయడం, చదవడం, సంఖ్యా పరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకునే అవకాశం ఉందని ఫౌండేషన్ ప్రతినిధులు వివరించారు. ఏఐ ఆధారిత టూల్స్, ప్లాట్‌ఫామ్స్ ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిగత స్థాయిలో విద్యా ప్రమాణాలు, అభ్యాస పద్ధతులను మరింతగా మెరుగుపర్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు.. పాఠశాలగదుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగిం చేందుకు ఉపాధ్యాయులకు డిజిటల్ పద్దతులపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించనున్నట్టు తెలిపారు.ఎక్ స్టెప్-ఫౌండేషన్‌ను సందర్శించిన రాష్ట్ర విద్యా శాఖ ప్రతినిధి బృందం.. 2024లో కేరళలో పర్యటించి.. అక్కడి ప్రభుత్వం విద్యా రంగంలో చేపట్టిన ఆధునిక పద్ధతులను పరిశీలించిన విషయం తెలిసిందే. కేరళ ప్రభుత్వం కూడా రాష్ట్ర పాఠశాల విద్యలో ఏఐ టెక్నాలజీని పూర్తిస్థాయిలో విని యోగించుకుని మెరుగైన విద్యా ప్రమాణాలను సాధించిందని అధికా రులు గుర్తించారు. దీంతో.. అక్కడ అమలు చేస్తన్న కొన్ని పద్ధతులను తెలంగాణలో కూడా ప్రవేశపెట్టాలని అధికారులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో.. ఎక్ స్టెప్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఈ ఏఐ ఆధారిత విద్యను ప్రవేశ పెట్టడానికి తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ప్రణాళికను రూపొందిస్తోంది. ఈ విధానం అమల్లోకి వస్తే.. ఇది విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్టవుతుంది

## ఆన్లైన్ మోసాలకు ప్రజలు దూరంగా ఉండాలి - ఎస్ ఐ షంషుద్దీన్

తెలంగాణ పత్రికకమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా చారకొండ మండల కేంద్రంలో బుధవారం ప్రజలకు ఎస్ఐ షంషుద్దీన్ అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు ఆధార్ కార్డు ,బ్యాంకు అకౌంట్ నెంబర్, ఏటీఎం , ఓటిపి తదితర వివరాలను అడిగితే చెప్పొద్దన్నారు. మొబైల్ యాప్ ద్వారా ఎలాంటి లోన్లను తీసుకోవద్దన్నారు. ప్రస్తుతం రోజురోజుకు ఆన్లైన్ మోసాలు పెరిగిపోతున్నాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగయ్య ,కానిస్టేబులు శేఖర్, సరిత, స్వప్న , జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## రౌడీ షీటర్ ను వెంబడించి పట్టుకున్న పోలీసులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:–2నగరానికి చెందిన ఓ రౌడీ షీటర్ ను నవీపేట్ పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే..నిజామాబాద్ నాగారంకు చెందిన సిద్ధు అలియాస్ మైమూద్ బేగ్ ను నవీపేట్, నిజామాబాద్ ఐదో టౌన్ పరిధిలో కార్లను తగలబెట్టిన కేసులో నిందితుడిగా ఉన్నాడు. సదరు వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తుండగా బోధన్ లో తప్పించుకునే ప్రయత్నం చేశాడు.కానీ ఎట్టకేలకు అక్బర్ నగర్ వద్ద కారుతో పరారీ అవుతూ కల్వర్టును ఢీ కొట్టి బోల్తా పడగా పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## అంబలి కేంద్రం ప్రారంభించిన పోల విట్టల్ రావు గుప్తా



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2.కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పోల రాఘవేంద్ర దీప్తి చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో అంబలి కేంద్రాన్ని పోల విట్టల్ రావు గుప్త ప్రారంభించారు.ఈ అంబలి కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా ఏప్రిల్ మాసంలో అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. వేసవికాలం ఉండడంతో ప్రయాణికులకు గ్రామ ప్రజల కోసం దాహం తీర్చుటకు అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎండలు అధికంగా ఉండటంతో అంబలిని త్రాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లర్గి గ్రామంలో అలరించిన కుస్తీ పోటీలు...



.తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :చిల్లర్గీ గ్రామంలో నిర్వహించిన కుస్తీ పోటీలు అలరించాయి పిట్లం మండలంలోని చిల్లర్గి గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం నిర్వహించారు. ప్రతి ఏటా ఉదయం రథోత్సవం అనంతరం కుస్తీ పోటీలు నిర్వహించడం ఆనవాయితీ. పోటీలలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మల్ల యోధులు తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచారు. మహారాష్ట్రలోని నాసిక్ చెందిన యోగేశ్వర్ పాటిల్ మొదటి బహుమతి మూడున్నర తులాల వెండి కడియం ద్వితీయ బహుమతి 2000 రూపాయలు నగదును అందజేశారు. ప్రతి ఏటా ఈ గ్రామంలో ఉగాది ఉత్సవాలను నిర్వహిస్తూ వస్తుంది. కాగా గ్రామంలో పండగ వాతావరణం కొనసాగుతుంది. జాతరకు వచ్చిన భక్తులకు చల్లటి మంచినీరు అందజేశారు . గ్రామంలో గాజుల దుకాణాలు తినుబండారాల దుకాణాలు వెలిశాయి. పరివారము పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సాయి నిఖిల్ గౌడ్ బాలయ్య శివకుమార్ హుస్సేన్ ఈశ్వర్ వినోద్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగ పాఠశాల విద్యార్థులకి ఒత్తిడి పెట్టిమరీ నేర్పడం అవివేకం

**- 4000 మందిలో ఒక్కరు ఇలా పుట్టే అవకాశం ఉంది-వాళ్ళపుట్టుకకి చాలామంది అపోహలకి వెళ్తున్నారు**

**- కానీ దానికి గల కారణాలను ఇప్పటివరకు ఏ అధ్యానం తేల్చలేకపోయింది**

**-మానసిక వైద్య నిపుణులు డా. రవితేజ**






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఏప్రిల్ 02:– బుధవారం రోజు స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి మానసిక దివ్యాంగుల పాఠశాలలో ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ పాల్గొని ప్రసంగించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టిజం అనేది ప్రతి 4,000 మంది పిల్లల్లో ఒకరికి వస్తుందని దీనిపై ఎన్నో అధ్యయనాలు జరిగినప్పటికీ ఆర్టిజం పిల్లలు ఏ కారణం వల్ల పుడతారో ఏ కారణాల వల్ల పుడతారో తెలవలేదని చాలామంది చాలా విధాలుగా అపోహలు పడతారని ప్రధానంగా ఆటిజం పిల్లలు అధికంగా ఫోన్ వాడడం వల్ల, జన్యుపరమైన లోపాల వల్ల తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు వచ్చే జాండీస్ వల్ల, పౌష్టికాహార లోపం వల్ల ఆటిజం పిల్లలు పుడతారని ప్రజలు అపోహబడుతారు కానీ వీరు ఏ కారణాల వల్ల పుడతారు అనేది ఇంతవరకు ఏ అధ్యయనం నిరూపించలేదు. ఆటిజం పిల్లల్లో కొంతమందికి నార్మల్ ఆక్టివ్ ఉంటుందని కానీ వారికి ఎలాంటి శిక్షణ ఇవ్వాలి తల్లిదండ్రులకు అవగాహన లేదని చాలా చాలామంది ప్రముఖ వ్యక్తులను చూసినట్లయితే ఆల్బర్ట్ ఐన్స్టీన్, స్టీవ్ జాబ్స్, ఎలాన్ మాస్క్, అబ్రహం లింకన్ లాంటి ప్రముఖ వ్యక్తులు ఆర్టిజం పారిన పడినప్పటికీ ఉన్నత శిఖరాలను చేరుకోగలిగారని కానీ ఇలాంటి పిల్లలకు ఎలాంటి శిక్షణ ఇచ్చినట్లయితే అభివృద్ధి చెందుతారో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని డాక్టర్ రవితేజ తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా వచ్చిన డాక్టర్ వికాస్ మానసిక వైద్య నిపుణులు మాట్లాడుతూ ఆర్టిజం పిల్లల ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్ల వారు నేర్చుకోగలుగుతారని వారిని ఎలాంటి ఒత్తిడికి గురి చేయరాదని ఆటిజం పిల్లలు చిన్న వయసులోనే అది నేర్చుకో ఇది నేర్చుకో అలా ఉండాలి ఇలా ఉండాలి అని ఒత్తిడికి గురి చేస్తారు ఈ ఒత్తిడి వల్ల వారు నేర్చుకోలేకపోతారని నార్మల్ పిల్లలు నేర్చుకున్నంత స్పీడ్ గా మీరు నేర్చుకోలేరని వీళ్ళకి రిలాక్స్ మూడ్ లోనే శిక్షణ ఇవ్వాలని తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్ధయ్య మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బాబా గౌడ్ మరియు స్నేహ సొసైటీ కార్యవర్గ సభ్యులు వీరేశం పాల్గొన్నారు. అంధ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానసిక దివ్యాంగులు వారి తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్ల నేపథ్యంలో...







నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:–2 ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలతో అధినేత కే.చంద్రశేఖర్ రావు బుధవారం ఎర్రవెల్లి నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కె. ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నేతలు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేష్ బిగాల గుప్త, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు అశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కత్తితో బెదిరించిన వ్యక్తి అరెస్ట్ రిమాండ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:–2వైన్ షాపునకువెళ్లి కత్తితో బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వో రఘుపతి తెలిపారు. గతనెల 31వ తేదీన బోధన్ రోడ్డులో ఉన్న దుర్గా వైన్స్ కు షేక్ అల్తాఫ్ అనే వ్యక్తి వెళ్లి మద్యం విక్రయిస్తున్న సతీశ్ రెడ్డి, నాగరాజును బెదిరించాడు.డబ్బులు ఇస్తారా? లేదా అంటూ వైన్ షాపు నిర్వాహకులతోపాటు అక్కడికి మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చిన వారిని కూడా అల్తాఫ్ కత్తితో బెదిరించాడు. పసునూరి విశ్వక్ కాంత్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు అల్తాఫ్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్ హెచ్ వో తెలిపారు.అల్తాఫ్ పై గతంలో ముత్యేడ్ పోలీస్ స్టేషన్ లో హత్యానేరం కేసు నమోదైందని, జైలుకు వెళ్లి వచ్చినా అతడి ప్రవర్తనలో మార్పు లేదని ఎస్ హెచ్ వో తెలిపారు.


## కోడిచర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- ఏఎంసీ చైర్మన్ గాక్వాడ్ హనుమంతు.**



పోతంగల్ తెలంగాణ పత్రిక 2 పోతంగల్ మండల కేంద్రంలోని కోడిచర్ల గ్రామంలో ఐకెపి గ్రామ సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం తరుపున యాసంగి సీజన్ కు ఐకేపీ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ఆదేశాలు జారీ చెయ్యడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. దళారులను నమ్మి ప్రైవేటు వ్యక్తులకు ధాన్యాన్ని విక్రయించరాదని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు పుప్పాల శంకర్ ఐకెపి ఎపిఎం బస్వంతరావు గ్రామ సంఘం అధ్యక్షురాలు పోషవ్వ, కార్యదర్శి బాలమణి, ఐకేపీ సిసిలు రమ,సాయిబాబా విట్టల్, రమేష్,సిఏ శిరీష. రైతులు పాల్గొన్నారు.

## ఎండాకాలం ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిందే




**- ప్రఖ్యాత న్యూరో సర్జన్ డాక్టర్ నరసింహ కట్టా**

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 2:భగభగ మండే సూర్యుడు తాపాన్ని తట్టుకోవాలంటే అందుకు తగిన కొన్ని జాగ్రత్తలు పట్టించాల్సిందే అంటున్నారు ప్రఖ్యాత న్యూరో సర్జన్ డాక్టర్:నరసింహ కట్టా (మనోరమ హాస్పిటల్).ఎండాకాలం కొన్ని వేళల్లో మాత్రమే బయటకు రావాలి ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో అవసరం అయితే తప్ప బయటకు రాగూడదు అని తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి సంగీత కు తెలిపారు పత్రిక ద్వారా ఎండల పై ప్రజల్లో ఉన్న తీవ్రమైన సందేహాలను నివృత్తి చేసారు.డాక్టర్ చెప్పిన సూచనలు విధంగా ఉన్నాయి.సాధారణంగా 40 డిగ్రీలు ఆపై ఉష్ణోగ్రతల వల్ల వడగాలులు వీస్తుంటాయి వీటివల్ల శరీరంపై స్వేదరంధ్రాలు మూసుకు పోయి శరీరంలోని వేడి, చెమట బయటికి రాకుండా ఉండిపోతుంది.దీంతో శరీరంలో వేడి తీవ్రమై మనిషి అస్వస్థతకు గురవడం,స్పృహ కోల్పోవడం జరుగుతుంది. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు కూడా పోయే ప్రమాదం లేకపోలేదు. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బ నుంచి తప్పించుకోవచ్చు. సాధ్యమైనంత వరకు ఎండ అధికంగా ఉండే సమయంలో బయటికి రావొద్దు.తప్పనిసరి పరిస్థితుల్లో బయటికి వస్తే శరీరంపై సూర్యకిరణాలు పడకుండా జాగ్రత్తపడాలి. ప్రతి అర్ధగంటకు ఒకసారి నీరు తాగాలి.నూనె పదార్థాలు, కొవ్వు పదార్థాలు తీసుకోకూడదు.వడదెబ్బకు గురైనవారిని,ఎండలో తిరిగి మూర్చపోయిన వారిని వెంటనే చల్లటి ప్రదేశానికి తరలించాలి.ముఖంపై మంచినీరు చల్లి, స్పృహ వచ్చిన తరువాత నెమ్మదిగా చల్లటి మంచినీరు తాగించాలి. ఐస్ ముక్కలతో చంకలు, గజ్జల్లో తుడవడం వల్ల శరీర ఉష్ణోగ్రత త్వరగా తగ్గుతుంది. వెంటనే దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించాలి.ఉప్పు,చక్కెర కలిపిన నీళ్లు,కొబ్బరినీళ్లు, పండ్లరసాలు తాగించాలి. ఎండలో వెళ్లేవారు ఓఆర్ఎస్ ప్యాకెట్లు లేదా మజ్జిగ,అంబలి వంటివి వెంట ఉంచుకోవడం మంచిది అన్నారు.

# సంక్షేమ పథకాల అమలే కాంగ్రెస్ లక్ష్యం..

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్**



కామారెడ్డిబీఏప్రిల్2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని కామారెడ్డిజిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం రూపొందించిన ప్రతిష్టాత్మక రాజీవ్ యువ వికాసం పథకానికి భారీ స్పందన లభిస్తోందని అయన అన్నారు రాష్ట్రంలో నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపొందించిన ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం 3 లక్షల రూపాయల వరకు రుణాలు మంజూరు చేయనుందని ఇందులో 60 శాతం నుంచి 80 శాతం వరకు రాయితీ లభిస్తుందన్నారు దాదాపు 5 లక్షల మందికి 6,000 కోట్ల మేర ఈ రుణాలను అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని అర్హులైన ప్రతి ఒక్కరు ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ అమలు చేయడం రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు అని అన్నారు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం హర్షణీయమన్నారు నిరుద్యోగ యువతకు ప్రోత్సాహకంగా రాజీవ్ వికాసం, పేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకు సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

# సన్న బియ్యం పథకాన్ని మున్సిపాలిటీ పరిధిలో ప్రారంభించిన కలెక్టర్

కామారెడ్డి, ఏప్రిల్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకమును కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం ప్రజా పంపిణీ దుకాణం 14 కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా పంపిణీ దుకాణం సందర్శించి సన్న బియ్యం పథకము ప్రారంభించారు మరియు బియ్యం యొక్క తూకమును నాణ్యతను పరిశీలించారు మరియు లబ్ధిదారులతో నేరుగా మాట్లాడగా వారు సన్నబియ్యము పంపిణీ గురించి తమ సంతృప్తిని తెలియజేశారు మరియు జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రజా పంపిణీ దుకాణాలలో అధికారులతో అనగా ఆర్డీవోలు జిల్లా పౌరసరఫరాల అధికారి. సహాయ పౌర సరఫరాల అధికారి తహసిల్దార్లు డిప్ టీ తహసిల్దారులు డిటిసిఎస్ మరియు ఆర్ఐలతో తనిఖీలు చేయించారు



అందులో భాగంగా లబ్ధిదారులు వారి యొక్క కుటుంబ సభ్యులు అందరూ కడుపునిండా తింటున్నామని వారి యొక్క సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# పౌర శాస్త్ర లెక్చరర్ శేషారావుకు సన్మానం

కామారెడ్డి, ఏప్రిల్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కిల్ల జూనియర్ కళాశాలలో ఇంటర్ పౌర శాస్త్ర మూల్యాంకనం ముగింపు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ కాలిక్, బుద్ధిరాజ్,జైపాల్ రెడ్డి ,మోహన్ రెడ్డి,నరేందర్,నర్సయ్య,నిజాం తదితర క్యాంపు అధికారులు హాజరయ్యారు.ఇట్టి కార్యక్రమంలో ఉగాది పురస్కారాన్ని పొందిన సీవీక్స్ లెక్చరర్ ఉమాశేషారావు ను నిజామాబాద్ జిల్లా అధికారి రవికుమార్పౌర శాస్త్ర అధ్యాపకులు సన్మానించి అభినందించారు



# బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన యోధుడు సర్దార్ పాపన్న

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, ఏప్రిల్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు కామారెడ్డికలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ వారు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అదనకలెక్టర్ విక్టర్ అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ హాజరు అయ్యారు. కలెక్టర్ సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. తరువాత గౌరవ కలెక్టర్ మాట్లాడుతూ. సర్వాయి పాపన్న వరంగల్ జిల్లాలో జన్మించడం జరిగినదని. భువన గిరి స్థానంగా ఎన్నో పోరాటాలు చేసి సమ సమాజ స్థాపన కోసం, బడుగు, బలహీన అభ్యున్నతికి పోరాటం చేసిన మహనీయుడు అని చెప్పడం జరినది. తరువాత గౌడ సంఘ ప్రతినిధులు మరియు ఇతర సంఘాల నాయకులు పూలు అర్పించి నివాళులు అర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ



వెల్ఫేర్ ఆఫీసర్ చక్రధర్నరేష్, పవన్, స్వప్న, సునీత, రాజేశ్వర్ మిగతా ఆఫీస్ సభ్యులు గౌడ సంఘ నాయకులు రాజాగౌడ్ తిరుమల గౌడ్, కల్లు గీత కార్మికులు. సంఘ నాయకులు మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ సహాయ ఆచార్యుడికి సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేత

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

కామారెడ్డి, ఏప్రిల్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)తెలంగాణ యూనివర్సిటీ సారంగాపూర్ లోని బి.ఎడ్ కళాశాలలో సహాయ ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ కు ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన బచ్చు శ్రీధర్ కుమార్ సహకారంతో ఆయుష్ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేసి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007 నుండి ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరుగుతుందని ఇప్పటివరకు 25 వేల యూనిట్ల రక్తాన్ని సకాలంలో అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సంవత్సర కాలంలోనే 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకొని దేశంలోనే



మొట్టమొదటిసారిగా ఈ ఘనతను సాధించడం జరిగిందని అన్నారు వైద్యరంగం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదాతలు ముందుకు వస్తేనే ప్రాణాలను కాపాడవచ్చునని సకాలంలో రక్తాన్ని అందజేసిన బచ్చు శ్రీధర్ కుమార్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కి పంపించాలని విజ్ఞప్తి చేశారు.

# బాధిత కుటుంబాలకు బియ్యం మరియు నగదు అందజేసిన మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 02తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి పడి మృతి చెందిన బంటు ఆనందంకి 50 కిలోల బియ్యం అందజేసిన మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్వాపూర్ గ్రామంలో కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడిపోవడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని నా వంతు సహాయంగా అందజేశానని తెలియజేశారు, అలాగే బస్వాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కనక లక్ష్మి లక్ష్మారెడ్డికి 2500, శ్రీనివాస్ రెడ్డికి 2500 చొప్పున నిరుపేద కుటుంబాలకు సహాయం అందజేయడం జరిగింది. అంత్యక్రియలు చేసుకొని పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం తక్షణం



సహాయం కింద 20 వేల రూపాలు అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కర్నె బాలయ్య, మాజీ సర్పంచ్ గుడిసెల నీరజ, శ్రీనివాస్ గౌడ్, గుడిసెల తిరుపతి, దేవయ్య, రామ్ రెడ్డి, చంద్రమౌళి ,సురేష్ మల్లయ్య, బాబు ,కనకయ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకంపై కాంగ్రెస్ నేతలకు పాలభిషేకం

**- పేదవారి ఆకలికి ఆత్మగౌరవ పోషకం సన్నబియ్యం పథకం**

**- బుడిగె శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు.**

హుజురాబాద్ ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం చౌక ధరల దుకాణం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి, కరీంనగర్ జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికీ, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు చిత్ర పటాలకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, పాలాభిషేకం చేసి పేద ప్రజల పక్షాన మరియు యూత్ కాంగ్రెస్ పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.నాయకులు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో వరి వేస్తే ఉరే అన్న దశ నుండి ఇతర దేశాలకు ధాన్యాన్ని ఎగుమతి చేసే విధంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, దండగ అన్న వ్యవసాయాన్ని పండుగ చేసుకునే విధంగా ఇచ్చిన మాట ప్రకారం, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ తో పాటుగా గిట్టుబాటు ధరను అందించడం జరిగిందనీ కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 17,263 రేషన్ షాపుల ద్వారా ప్రతి రేషన్ కార్డు లబ్ధి దారులను సన్న బియ్యాన్ని అందజేయడం జరిగిందన్నారు. పేద,



ధనిక అనే తారతమ్యాలు లేకుండా ప్రతి కుటుంబం సన్నబియ్యం తిని సంక్షేమంగా ఉండే విధంగా ఒక విప్లవాత్మక మార్పును తీసుకురావడం జరిగిందనీ, రానున్న రోజుల్లో గత 10 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న, 10 లక్షల పైచిలుకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోబీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, మహిళ నాయకురాలు కళావతి, స్వప్న నాయకులు రామూర్తి, రవి, సుమన్, కుమార్, మల్లయ్య, విష్ణు, సురేష్, దేవేంద్రచారి, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి అజయ్, గణేష్, భాను తదితరులు పాల్గొన్నారు.

# గుడేటి రెడ్డి యువజన సంఘం నూతన కార్యవర్గం

రాయికల్ ఏప్రిల్ 2 (తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని గుడేటిరెడ్డి యువజన సంఘం అధ్యక్షునిగా బద్దం సంజీవ్ రెడ్డి ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా వెల్మ లింబాద్రి,వెల్మ పెద్దిరెడ్డి, కోశాధికారిగా నోముల రాజేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గ, సంఘ సభ్యుల సహకారంతో సంఘం అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు అభినందించారు.



# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఏప్రిల్,02)లిరాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో ఈ రోజు తేదీ 2-4-2025 బుధవారం రోజున ఉదయం 11 గంటలకు శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది భక్తులు అధిక సంఖ్యలో వచ్చి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వికరించారు తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి స్వామి వారి కళ్యాణం తిలకించి తీర్థ ప్రసాదం అన్నప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమం లో వేణుగోపాల స్వామి భక్త బృందం గ్రామప్రజలు, హనుమాన్ భక్తులు, పాల్గొన్నారు.



# భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

మెట్టుపల్లి , ఏప్రిల్ , 02, ( తెలంగాణ పత్రిక )భారత ప్రధాని నరేంద్ర మోదీ తలపెట్టిన సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందుకు నరేంద్ర మోదీ చిత్రపటానికి రేషన్ పంపిణీ షాప్ వద్ద పాలాభిషేకం చేసిన బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు పాల్గొన్నారు. యాదగిరి బాబు మాట్లాడుతూ కరోనా సమయం నుంచి గత 6 సంవత్సరాలుగా దారిద్రరేఖకు దిగువన ఉన్న దేశ ప్రజలందరికీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉచితంగా రేషన్ సరుకులు పంపిణీ చేస్తు ఇప్పటినుంచి సన్న బియ్యాన్ని ఇవ్వడం గర్వించదగ్గ విషయమని పేద ప్రజలు ఈ సన్న బియ్యాన్ని తినాలని దృడనిశ్చయంతో ఈ పథకాన్ని అమలుపరిచినందుకు నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్,వడ్డేపల్లి శ్రీనివాస్, దొనికెలా నవీన్ గుంటుక సదాశివం, వెంకట్ రెడ్డి, ఇల్లెందుల కృష్ణమాచారి, కొలెపు శ్రీనివాస్, సుంకేటి విజయ్,తోకల సత్యనారాయణ,సుంకే అశోక్, కలిగోట శ్రీకాంత్, లోలఫ్ అనిల్, బొడ్ల ఆనంద్ దండికే నరసయ్య రమేష్





యాదవ్,భీమనాతి విజయ్, మొగిలిపాక రాజయ్య బిజెపి నాయకులు ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణి కార్యక్రమం





చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. ఏప్రిల్ 02.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో బుధవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేసి ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. త్వరలోనే ఇచ్చిన ప్రతి హామీని అమ్మలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టుతుందన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ ఓబీసీ సెల్ చందుర్తి మండలధ్యక్షులు పోతుగంటి రంజిత్ , గ్రామ శాఖ అధ్యక్షులు వుగిలే శ్రీనివాస్ , డీలర్ కొమ్ము రమేష్ , కాంగ్రెస్ నాయకులు సత్తి రెడ్డి , కోమటి రెడ్డి శ్రీనివాస్ , రవి ,పుల్లూరి జలంధర్ , బాణాల లక్ష్మా రెడ్డి మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొనడం జరిగింది .

## సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో ముగిసిన సిసి పనులు



గంగాధర ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలంగట్టుభూత్కూర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఆవరణలో సీసీ పనులు చేపించాలని ఆదే గ్రామానికి చెందిన కంకణాల సత్యనారాయణ రెడ్డి తండ్రి హారి రెడ్డి, మరియు బొమ్మాడి గోపాల్ రెడ్డి తండ్రి జగ్గారెడ్డి, లను ఆ గ్రామ పెద్దలు కోరగా వారి కోరిక మేరకు 70000 రూపాయల ఖర్చు తో పనులను పూర్తి బుధవారం చేసారు. ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి గారు వారిద్దరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంకణాల మల్లారెడ్డి, మల్కాపురం రాజేశం గౌడ్, ప్రవీణ్ రెడ్డి, పాలోజీ బుచ్చయ్య చారి, గుండ కనకయ్య, ఉప్పునీటి కనుకయ్య, పాలజీ మల్లేశం, బుర్ర అజయ్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెరువును పరిశీలించిన నీటిపారుదల శాఖ ఈఈ



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2 కథలాపూర్ మండలం గంభీర్ పూర్ గ్రామ శివారులోని కొచ్చెరువును నీటి పారుదల శాఖ ఈఈ అమరేందర్ రెడ్డి బుధవారం పరిశీలించారు గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు కొచ్చేరువు మత్తడి కొట్టుకపోయింది మత్తడి మరమ్మతుకు రూ. 20 లక్షలు మంజురైనట్లు అధికారులు తెలిపారు ఈ నిధులతో చేయాల్సిన పనులపై చర్చించారు ఆయన వెంట డి ఈ ప్రశాంత్, ఏ ఈ శ్రీనివాస్,రాజు,గంగాధర్,ధనుంజయ్ లు ఉ న్నారు

# సోలార్ విద్యుత్తును ప్రారంభించిన కిట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వొడితల ఇంద్రనీల్

**- మినరల్ వాటర్ ప్లాంట్ కు సోలార్ విద్యుత్తు ఏర్పాటు**

**- ఉన్నత్ భారత్ అభియాన్" పథకం కింద కేంద్ర ప్రభుత్వ సౌజన్యంతో ఏర్పాటు.**

హుజురాబాద్, ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రికహుజురాబాద్ మండలం సింగాపురం గ్రామంలోని బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లో ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్ కనెక్షన్ ను కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వొడితల ఇంద్రనీల్.. కిట్స్ డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం, ఐఐటి ఢిల్లీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉన్నత్ భారత్ అభియాన్ కార్యక్రమం కింద సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయడానికి కిట్స్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగం పంపిన ప్రతిపాదనల మేరకు రూ. లక్ష మంజూరయ్యాయి. సోలార్ విద్యుత్ ప్రారంభం అనంతరం కిట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంద్రనీల్ మాట్లాడుతూ.. సింగాపురం గ్రామంలో ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్న మినరల్ వాటర్ ప్లాంట్ కు సోలార్ విద్యుత్ ను అందించడం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామంలోని సింగాపురం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఎన్ఎస్ఎస్, ఎన్సిసి యూనిట్ల ద్వారా శ్రమదానం, అక్షరాస్యత, సామాజిక సమస్యలపై గ్రామస్తులకు అవగాహన వంటి



కార్యక్రమాలు నిర్వహిస్తోందని వివరించారు. సింగాపురం గ్రామ అభివృద్ధిలో తమ కళాశాల ఎప్పుడు ముందుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసేందుకు ఆర్థిక సహాయం అందించడం మంచి పరిణామమని అన్నారు. ఇందుకు కృషి చేసిన కిట్స్ ఎలక్ట్రికల్ విభాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సోలార్ ప్లాంటు ఏర్పాటు ద్వారా వాటర్ ప్లాంట్ కు విద్యుత్ భారం తగ్గుతుందని అన్నారు. భవిష్యత్తులో సోలార్ ద్వారా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతుందని, ఈ విషయమై ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయని, ప్రస్తుత కాలంలో సోలార్ విద్యుత్ వినియోగం కూడా పెరిగిందని అన్నారు. గ్రామాల్లోనూ నివాస గృహాలపై సోలార్ పలకలు ఏర్పాటు చేసుకుంటున్నారని



అన్నారు. ఇటీవలి కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం గణనీయంగా పెరిగిందని అన్నారు. చిన్న కుటీర పరిశ్రమలు కూడా సోలార్ విద్యుత్ను వినియోగించుకోవాలని అన్నారు. హైడల్, థర్మల్ విద్యుత్ కు సోలార్ విద్యుత్ ప్రత్యామ్నాయం అవుతోందని, ప్రభుత్వాలు కూడా సోలార్ విద్యుత్ ను ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్, ఎలక్ట్రికల్ విభాగ అధిపతి యోగేష్ పుండాలిక్, ప్రాజెక్ట్ ఇంజనీర్ మనోజ్, డా. ఏ కొమురయ్య, ఎం రాకేష్, విద్యార్థులు అభినాష్, సైనికి, వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ప్రభాకర్, రాజ్ కుమార్, ప్రశాంత్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పేదలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ

**- పేదల కండ్లలో ఆనందం చూడటమే మా ప్రభుత్వ లక్ష్యం**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి ముందుగా రిబ్బన్ కట్ చేసి చౌకాదారు దుకాణ సముదాయంలో ఉచిత సన్న బియ్యాన్ని పంపిణీ చెయడం జరిగిందిఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ మారుతి రెడ్డి పాల్గొన్నారు ఈసందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉగాది రంజాన్ పర్వదినం నుండి తెలంగాణా రాష్ట్రం మొత్తం రేషన్ కార్డులు కలిగి ఉన్న పేదలకు చౌకాధారుల దుకాణ సముదాయం లో సన్న బియ్యాన్ని ఉచితంగా ప్రతి నెల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను చిన్నచూపు చూసి రేషన్ షాపుల్లో వచ్చె నిత్యావసర సరుకులను



పేదలకు చెందకుండా చేసి కేవలం నాసిరకం దొడ్డు బియ్యం పంపిణీ చేయడం జరిగింది బిజేపి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ విషయంలో ఇప్పటి వరకు నయాపైసా తెలంగాణకు ఇచ్చింది ఏమి లేదు అన్నారు కాని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు రైతులకు మహిళలకు యువతకు పెద్దపీట వేస్తూ అన్ని రకాలుగా మౌళిక సదుపాయాలు కల్పించి రాష్ట్ర ప్రజలకు దేశంలొనె నెంబర్ వన్ గా నిలిచిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన మార్పు జరిగిందంటు ప్రజలు ఎంతో సంతోషంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తు అభినందిస్తున్నారు అంటూ సంతోషాన్ని వ్యక్తపరిచారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమిశెట్టి తిరుపతి, ఏఎంసి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, డైరెక్టర్లు భూక్య విఠల్, ఎడబోయిన ప్రభాకర్, యండి అజాం,గెరుగంటి రాజనర్స్, ఫాక్స్ డైరెక్టర్లు మల్యాల రాజ్వీర్, రాజేశ్వరరావు, రాగుల అంజిరెడ్డి, మండల యూత్ పార్టీ అధ్యక్షులు గంగి స్వామి, సోషల్ మీడియా (గౌరి) శంకర్, వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు కూడెల్లి లక్ష్మణ్, కాశ శ్రీనివాస్, మేడ భాస్కర్, ఓరుగంటి నర్సింలు, మోహన్ నాయక్ ,మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య పార్టీ సీనియర్ నాయకులు పి రాజ మల్లయ్య యాదవ్,ఎశాల వెంకటి బంగ్ల రాజు గౌడ్,జంగం రాజులు, దెశెట్టి రాజశేఖర్, లక్కం నాంపల్లి, బాబు, కుడెల్లి ప్రవీణ్, యండి హబీబ్, శనిగరం నర్సయ్య గుడికాడ బాలయ్య, గంద్యాడపు లింగం, శంకర్, ఎగదండి మహేష్, వినోద్, తోకల రవి, మరియు మండల స్థాయి రేషన్ షాపు డీలర్లు వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరైనారు.

# యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలి

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**-మంచాలలో డాక్యుమెంటేషన్ ఆఫీసు ప్రారంభం**


మంచాల ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక):-యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.బుధవారం మంచాల మండల కేంద్రంలో ఆరుట్ల గ్రామానికి చెందిన ఆడెపు బాలరాజు ఏర్పాటు చేసిన మనుశ్రీ డాక్యుమెంటేషన్ ఆఫీసును అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో యువత సమయాన్ని వృధా చేయకుండా ఆర్థికంగా ఎదగడానికి స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో




కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య,మార సురేష్,ఎన్నిదుల సురేష్,యూత్ కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి,రావుల నాగరాజు,బుడిగల పరమేష్,మాడపాకుల యాదగిరి,ఆడెపు వెంకటేష్,ఆడెపు నర్సింహా,కాసుల జంగయ్య,మాదం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ భవాని బోనాలలో పాల్గొన్నారు రవి కుమార్ యాదవ్...

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2,శ్రీశ్రీశ్రీ విజయదుర్గా భవాని అమ్మవారి వార్షిక బోనాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈరోజు లింగంపల్లి డివిజన్, ఆదర్శ నగర్ కాలనీ లోని శ్రీశ్రీశ్రీ విజయదుర్గా భవాని అమ్మవారి వార్షిక బోనాల మహోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు వార్షిక బోనాల మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందన్నారు, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు, ప్రజలకు ఎలాంటి



అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో గుణశేఖర్ ,సురేష్, సత్య కుమార్, అశోక్, మురళి, బాలకృష్ణ, రజినీకాంత్ ,శ్యామ్, రాజు, ఆనంద్, శివకుమార్ , మంజునాథ్, నరేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# యూనివర్శిటీ భూములను కాపాడాలి



**-సిపిఎం పోల్కంపల్లి గ్రామ కార్యదర్శి ఆమనగంటి నరసింహ**

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక):- హైదరాబాదు సెంట్రల్ యూనిర్సిటీ భూములను కాపాడాలి సిపిఎం పోల్కంపల్లి గ్రామ కార్యదర్శి ఆమనగంటి నరసింహ అన్నారు. హైదారాబాద్ సెంట్రల్ యూనిర్సిటీలో జరిగిన సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులకు నిరసమనగా ఇబ్రహీంపట్నం మండల పరదిలోని పోల్కంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భగా గ్రామ కార్యదర్శి ఆమనగంటి నరసింహ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని వేలం వెయ్యొద్దని,యునివర్సిటీ విద్యార్థులు,విద్యార్థి సంఘం నాయకులు నిర్వహిస్తున్న పోరాటానికి ప్రజాస్వామ్యవాదుల మద్దతు ఇచ్చి భావితరాల కోసం 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని రక్షించాలని అన్నారు. భూమిని వేలం విషయాన్ని వెంటనే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శులు పి. స్వామి,పి. యాదయ్య,ఎం. కరుణాకర్‌రెడ్డి,నాయకులుకే. ఇ స్తారి,పి. వెంకన్న,డి. బాలయ్య,కే. శ్రీనివాస్,పి. దనేశ్వర్,పులయ రాదయ్య,పి. నవీన్,కే. దానంజీ,ఎ. పాండు,సి హెచ్. యాదయ్య, డి. శివ,కావలి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సన్న బియ్యం పథకం వరం

**- కాంగ్రెస్ పార్టీ మాడుగుల మహిళ అధ్యక్షురాలు విజయ రెడ్డి**

కల్వకుర్తి/తెలంగాణ పత్రికఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సన్నబియ్యం పంపిణీని నల్లవారి పల్లి గ్రామపంచాయతీలో గ్రామ ప్రజల సమక్షంలో మాడుగుల మహిళా అధ్యక్షురాలు విజయ రెడ్డి చేతులమీదుగా అట్టహాసంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం పేదలకు వరం" అని అభివర్ణించారు. గ్రామ ప్రజలు అందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సన్నబియ్యం పంపిణీని అందించినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో నల్లవారి పల్లి గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ గుత్తి కృష్ణయ్య, రేషన్ డీలర్ గజ్జ



కృష్ణయ్య, ఇందిరమ్మ కమిటీ మెంబర్ మార్పాకుల వెంకటేష్ మరియు ఇటికాల వెంకటరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ మార్పాకుల వెంకట్ నారి ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ. మల్లేష్, గోరిగ మల్లయ్య, బొడ్డుపల్లి బలరాం, కుమ్మరి పాండయ్య, బాలగోని మల్లేష్, బాలగోని జంగయ్య, కానుగుల శ్రీను, మంగ మల్లేష్, నారోజు యాదయ్య, విజేందర్, సిద్ధగోని వెంకటయ్య, తుమ్మేటి వీరారెడ్డి, గౌని వెంకటయ్య, కామల్ల చెన్నయ్య, మార్పాకుల శ్రీశైలం తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ హర్షనీయం..

**- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకం.**
**- పేదలకు కడుపునిండా అన్నం పెట్టడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.**
**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండెల రాజేందర్ రెడ్డి**

కేశంపేట/ తెలంగాణ పత్రిక ప్రతినిధి(రాజమోని. రవీందర్ గౌడ్)కేశంపేట మండలంలోని లింగందన గ్రామంలో, సన్న బియ్యం పథకం ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ విధంగా వ్యాఖ్యానించారు. దేశ చరిత్రలోనే పేదలకు ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. నిరుపేదల సంక్షేమం, అభివృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని అన్నారు.రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం



పంపిణీ పథకాన్ని ప్రారంభించి ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలని లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తే ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కుటుంబంలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ద్వారా 6 కిలోల చొప్పున సన్న బియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హయాంలో షాద్ నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో సంక్షేమం, అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వందల కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, మండలాలకు బీటీ రోడ్లు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాబట్టి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి మంత్రి పదవి కల్పించాలని కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విన్డో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్, కేశంపేట మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగిళ్ల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బలరాం, కోల. గుమ్మడయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికారం కోసం పాపన్న గౌడ్ పోరాటం స్ఫూర్తిదాయకం



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక):- బడుగు,బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం నేతలు అన్నారు.పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను ఇబ్రహీంపట్నం గౌడ సంఘం అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం నాయకులు,ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్ల ఐలేష్ గౌడ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళలు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం కోసం పాపన్న గౌడ్ ఉద్యమించిన తీరు ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు.నాటి పాలకులను ఎదిరించి,సామాన్యులకు న్యాయం జరిగేలా పోరాటం చేసిన గొప్ప యోధుడని కొనియాడారు.ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని,పాపన్న బాటలో బహుజనులు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు జి శివ గౌడ్,మహేష్ గౌడ్,కిరణ్ గౌడ్,భాస్కర్ గౌడ్,రాఘువేంద్ర గౌడ్,భాను గౌడ్,శివ గౌడ్,సాయి గౌడ్ తదితరులు పాల్గొనారు.

# మొట్టమొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి ,బహుజన నాయకుడు సర్వాయి పాపన్న గౌడ్..

**- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళు లు అర్పించిన కుల సంఘ నాయకులు స్థానిక నేతలు..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 02. (తెలంగాణ పత్రిక)బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ ఎక్స్ రోడ్డు వద్ద గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఏంబిసీ చైర్మన్ జేరిపేటి జైపాల్ , కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ , దొడ్ల వెంకటేష్ గౌడ్ ,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి మరియు గౌడ సోదరులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాల వేసి ఘన నివాళులర్పించిన పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ,ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అసమానం. మొట్టమొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి ,బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పిస్తున్నాను అని ,ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని పీఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు. శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి రాజకీయ , సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండ ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న జీవితం అసమానం అని పీఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు.సామాన్యులనే సైనికులుగా మార్చి భువనగిరి కోటనే కాదు ఏకంగా గోల్కొండ కోటనే కొల్లగొట్టిన సర్వాయి పాపన్న జీవితం అందరికి ఆదర్శమని , భారత దేశాన్ని పాలించే మొఘల్ చక్రవర్తులు పాపన్న పై దాడి చేస్తే సమాన్యుల్లో స్ఫూర్తిని నింపి మొఘల్ సైన్యాన్ని ఓడించడే తప్ప పాపన్న ఎక్కడ లొంగలేదు అని చైర్మన్ గాంధీ అన్నారసమాజంలో జరిగే దురాగతాలను గమనించిహాగోల్కొండ కోటపైహాబడుగువారిహాజెండానుహాఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగాహాప్రస్థానంహాప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్లా సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరుహాఖిలాషాపూర్‌హాను హారాజధానిగాహాచేసుకొని, 1675 లో సర్వాయి



పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్లా సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 %-%12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం.పాపన్నహాఛత్రపతి శివాజీకిహాసమకాలికుడు. శివాజీహాముస్లింలహాపాలన అంతానికిహామహారాష్ట్రలోహావిలాగైతే పోరాడాడో, పాపన్న కూడాహాతెలంగాణాలోహామొఘల్ పాలన అంతానికి పోరాడారు. 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తిహాఔరంగజేబుహాసైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకుహాతాటికొండ,హావేములకొండలనుహాతన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు.ఒక సామాన్య వ్యక్తి శతృదుర్భేద్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనం.హాసర్వాయిపేటహాకోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు, మొగలాయి తొత్తులైన నిజాములు, కుట్రలు పన్ని సైన్యాన్ని బలహీనపర్చారు. 1700 - 1705 మధ్యకాలంలోహాఖిలాషాపురంలోహామరొక దుర్గం నిర్మించాడు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకుహాగోల్కొండ కోటనుహాస్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నే. అతని సామ్రాజ్యంహాతాటికొండ,హాకొలనుపాక,హాచేర్యాలహామొండిహాకరీంనగర్ జిల్లాహాలోనిహాహుస్నాబాద్,హాహుజూరాబాద్‌హావరకు విస్తరించింది. పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమెహాభువనగిరి కోటహాఫౌజ్దార్ (మిలిటరీ గవర్నర్) సోదరి.హాభువనగిరి



కోటనుహారాజధానిగా చేసుకొని అతను ముప్పై సంవత్సరాలు పరిపాలించాడు. జానపదహాకళాకారులుహాతరతరాలుగా 3, 4 వందల ఏండ్లు గడిచినా, జానపద కథలలో పాపన్న చరిత్ర ఇప్పటికీ స్థానికంగా పాడతారు. జానపద, భాషా శాస్త్రాన్ని అధ్యయనం చేసిన సందర్భంలోనే చాలా సాక్ష్యాలు సేకరించబడ్డాయి. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసు. అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతనుహాజమిందార్, సుబేదార్లపై తన గెరిల్లా సైన్యంతో దాడి చేయించేవాడు. పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులు చేసాడు. అతని రాజ్యంలో సామజిక న్యాయం పాటించేవాడు. తాటి కొండలో చెక్ డాం నిర్మించాడు. అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావునహాహుజురాబాద్‌హాలో ఎల్లమ్మ గుడి కట్టించాడు. అది రూపం మారినా నేటికీ అలానే ఉంది అని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లీలానంద గౌడ్, కోశాధికారి నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, గౌడ సంఘం ప్రముఖులు పి అశోక్ గౌడ్, యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, నిమ్మల ఆనంద్ గౌడ్, మూల అనిల్ గౌడ్, ఏకాంత్ గౌడ్, లింగం గౌడ్, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరేందర్ గౌడ్, పవన్ గౌడ్, సాయికుమార్ గౌడ్, జగన్ గౌడ్, గణేష్ గౌడ్ మరియు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,చాంద్ పాషా, జహీర్, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

# గుండెపోటు తో మృతి చెందిన ఉపాధ్యాయురాలు కు ఘన నివాళు లర్పించిన తోటి ఉపాధ్యాయులు



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2 దండేపల్లి దండేపల్లి మండలం వెలుగనూర్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన ఉపాధ్యాయురాలు రమాబిందు మేడం కు బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన నివాళు లర్పించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె చేసిన సేవలు కొనియాడుతూ ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రజని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు,,

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం



నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 02:- భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని డిసిసి అధ్యక్షులు కుచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ రూరల్ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలో మరియు లక్ష్మణచందా మండలం తిరిపెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి బాపూజీ చిత్రపటానికి మరియు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజ్యాంగాన్ని రక్షించుకుందామని గ్రామ ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కరపత్రాలను పంపిణీ చేశారు రాజ్యాంగ పీఠిక ప్రదర్శన చేపట్టారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంట వేణుగోపాల్ ,ఓడ్నాల రాజేశ్వర్,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి ,కార్యక్రమ మండల ఇంచార్జ్ నాయకులు బొజ్జారం పెటెల్,మాజీ ఎంపీపీ కొరిపెల్లి రామేశ్వర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కొంద్రు రాంరెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ గాండ్ల విలాస్ ,బందిశీల సాగర్ ,తదితరులు పాల్గొన్నారు.

# మార్సకోలా రాంజీ గోండ్ 167వ వర్ధంతి సభ-ఆదివాసీ గౌరవ ప్రదర్శన

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 02:- తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మరియు రాంజీ గోండ్ వర్ధంతి నిర్వహణ కమిటీ సహకారంతో మార్సకోలా రాంజీ గోండ్ 167వ వర్ధంతి సభ ఏప్రిల్ 9న నిర్మల్ జిల్లా కూరన్నపేట్ లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్తూపం వద్ద నుండి గిరిజన సంప్రదాయ డోల్ ప్రదర్శన మరియు నృత్య ప్రదర్శనలు నిర్వహించబడతాయన్నారు. అనంతరం బహిరంగ సభ జరగనుంది. ఈ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బండారు రవి కుమార్ హాజరవుతారు. జిల్లా అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, అనధికార ప్రతినిధులు కూడా పాల్గొననున్నారు. ఈ సభలో గిరిజనుల చారిత్రక పోరాట గాథలు, మార్సకోలా రాంజీ గోండ్ నాయకత్వం, ఆదివాసీ సమాజానికి ఆయన అందించిన స్ఫూర్తిదాయక ఉపదేశాలు చర్చించబడతాయి. ఈ సందర్భంగా రాంజీ గోండ్ వర్ధంతి నిర్వహణ కమిటీ అధ్యక్షులు తొడసం శంభు మాట్లాడుతూ, "గిరిజన సమాజాన్ని నేడు ఎదుర్కొంటున్న సవాళ్లకు మార్సకోలా రాంజీ గోండ్ పోరాట మార్గదర్శనం అందిస్తుందన్నారు. ఆయన ఆశయాలను గుర్తుచేసుకునేందుకు, గిరిజన ఐక్యతను ప్రదర్శించేందుకు ఈ వేదికగా మారాలి" అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు, రాంజీ గోండ్ వర్ధంతి



నిర్వహణ కమిటీ సభ్యులు తొడసం శంభు, సోయం సూర్యబాన్, ఉయ్యాక భీంరావ్, ఆత్రం అర్జున్, వేలాది గణేష్, కుడిమేత విజయ దుర్వ నాగోరావు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి లో వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో రైతులకు సాగు సలహాలు

**-చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్**

చెన్నూర్ /ఏప్రిల్ 02(తెలంగాణ పత్రిక): మందమర్రి మండలంలోని అన్నదాతలకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తాగు సలహాలు మెలకువలు అందించడం జరుగుతుందని రైతులు అధికారుల సలహాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ కోరారు.మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదిక ఆవరణలో బుదవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. వివిధ రకాల పంటల సాగులో రైతులు విరివిగా సాంకేతిక పరమైన సలహాలు కేవలం వ్యవసాయ అధికారుల నుండి మాత్రమే పొందాలని అన్నారు. పంటల సస్యరక్షణ చర్యల్లో సలహాలు, సూచనలు అందించడానికి వ్యవసాయ శాఖ అధికారులు అన్ని వేళలా అందుబాటులో ఉంటారని, రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన రైతు బంధు, రైతు బీమా, రైతు రుణమాఫీ వంటి పథకాలతో పాటు ప్రతి సీజన్ లో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా అమలు చేయబడే డిజిటల్ పంటల నమోదుకు రైతులు సహకరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం లబ్ది పొందుటలో ఏవైనా ఇబ్బందులు ఉంటే మండల పరిధిలోని అధికారులను సంప్రదించాలని, పంట మార్పిడికి రైతులు సహకరించాలని సూచించారు. పంట మార్పిడి ద్వారా భూసారం కాపాడుకోవడమే కాకుండా చీడ పీడలకు ఆవాసం కాకుండా పంటలను కాపాడుకోవచ్చని, ఆహార




ధాన్యాల కొరతను అధిగ మించవచ్చని తెలిపారు. తర్వాత ఆయిల్ పామ్ పంటప్రయోజనాల గురించి అడవి పందుల బారి నుండి పంటలను కాపాడుకొను విధానాల పైన, అడవి పందుల యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనకరాజు లతో పాటు రైతులు ఐలయ్య, రాజిరెడ్డి, లింగారెడ్డి, గోలెం మల్లేష్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

## - సన్నబియ్యం సరఫరా ఒక చారిత్రాత్మకం- సమర సింహా రెడ్డి

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 02:- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్డుదారులకు సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. రేషన్ కార్డుల్లో లబ్దిదారుల సంఖ్యను బట్టి ఆరేసి కిలోల చొప్పున డీలర్లు ఇచ్చారు. ఇన్నాళ్ళు ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని ఆనాసక్తిగా తీసుకున్న రేషన్ కార్డ్ దారులు సన్నబియ్యాన్ని మురిపెంగా అందుకున్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరుతుందని అన్నారు. అలాగే బుధవారం నిర్మల్ మండలం వెంకటాపూర్ గ్రామంలోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యంలో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు ఉంటాయని, వీటి ద్వారా రక్తహీనత, జీర్ణ సమస్యలు రావని చెప్పారు. లబ్దిదారులు రేషన్ బియ్యాన్ని దళారులకు విక్రయించొద్దని సూచించారు. ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుకు 6 కిలోల చొప్పున బియ్యం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ




సన్నబియ్యం పంపిణి కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరి సమర సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ గుజ్జుల లక్ష్మి-నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్ల రాజ రెడ్డి, రేషన్ డీలర్ కోరిపెల్లి శేఖర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ పురడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వలేకనే ప్రతిపక్షాల రాద్ధాంతం..





## - బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-ఏప్రిల్ 02:-రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం విజయవంతం కావడం, ప్రజల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెప్పు పొందడం, పేదలు మూడు పూటలా సన్న బియ్యం తినడం చూసి ఓర్వలేకనే బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు అనవసర రాద్దాంతం చేస్తున్నాయని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి తెలిపారు. పట్నాపూర్, పోచ్చెర,కౌఠ-బి, గ్రామాలలోని పలు రేషన్ షాపులలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తూ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు చేయని పనిని 16 నెలల్లో పేదవాడి ఆకలికి పోషకాహారాలు కలిగిన సన్నబియ్యాన్ని అందిస్తుంటే ప్రతిపక్షాల రాద్ధాంతం అనవసరమని, కేంద్ర ప్రభుత్వానికి నిజంగా పేద ప్రజల పైన చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 90 లక్షల పైచిలుకు రేషన్ కార్డులకు పూర్తి ఉచితంగా సన్నబియ్యాన్ని కేంద్రమే కొనుగోలు చేసి పంపాలని, గతంలో మాదిరిగా ఉప్పు, పప్పు, నూనె, చింతపండు, కారం, గోధుమలు, ఇతర ఆహార వస్తువులు రేషన్ షాపులలో కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేయాలని బిజెపి నేతలు పార్లమెంట్లో అడగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇచ్చెడి రాజశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల ఉపాధ్యక్షులు రహీముద్దీన్, యువజన కాంగ్రెస్ నాయకులు సుఖేష్ రెడ్డి, షేక్ అబూద్, గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బతుకుభారాన్ని అర్ధం చేసుకుని న్యాయబద్ధంగా కలిగే ప్రయోజనాలను అందించాలి





## - శ్రీనిధి రుణ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కలెక్టర్ ముట్టడి
## -నిర్మల్ జిల్లా వి.వో.ఏ ల సంఘం అధ్యక్షులు- నాగుల ప్రభాకర్

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 02:- బుధవారం నిర్మల్ జిల్లా కమిటీ పిలుపుమేరకు వివోఏల సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి రాష్ట్ర జే.ఏ.సీ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న 500 మంది వివోఏ లకు పైనే పాల్గొని నిరసన కార్యక్రమాన్ని తెలియజేసారు. అందులోనే కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా వివోఏల సమస్యలపై శ్రీనిధి ఇన్సెంటివ్ సమస్యలపై కలెక్టర్, పీడీ, ఆర్.ఎం కి నిరసన తెలుపుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు పీ.డి విజయలక్ష్మి లు వివోఏల సమక్షంలో మాట్లాడుతూ వారి డిమాండ్లను కలెక్టర్ ఆఫీస్ ద్వారా సర్ప్ సీ.ఈ.ఓ కి సీ.ఎం.ఓ ద్వారా సీ.ఎం కి సమాచారాన్ని అందిస్తామని జిల్లా స్థాయిలో పరి పరిష్కారం అయ్యే సమస్యలను జిల్లా స్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సమస్యలు పరిష్కరించకుంటే త్వరలోనే రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాల కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిస్తామని వి.వో.ఏ ల జేఏసీ హెచ్చరించారు. శ్రీనిధి ఇన్సెంటివ్ లను వెంటనే చెల్లించాలని కోరారు. శ్రీనిధి నుండి గౌరవ వేతనాలు 10000 చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన వివోఏ లను శ్రీనిధి మేనేజర్లుగా సీసీ లుగా తీసుకోవాలి. వివోఏ ల గౌరవ వేతనాన్ని పనికి తగ్గ వేతనం 26,000 కేటాయించాలని. దాంతో పాటు టాబు నెట్వర్క్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, భోజన్న, స్వప్న, సంగీత, సంపత్, రజిత సునీత, లావణ్య, రాజు ,విక్రం అనిల్, రాష్ట్ర కమిటీ నాయకులు, శరత్ కుమార్, పవన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా....!! షీ టీం ఉందిగా....!!

## - ఇలాంటి వేధింపులా.. 8712659953 కి కాల్ చేయండి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి- ఏప్రిల్ 02 :-మహిళలు, విద్యార్థినులకు ఉద్యోగస్థలాల్లో, కళాశాలల్లో ఎలాంటి సమస్యలున్నా, వేధింపులకు గురైనా జిల్లా షీ టీం బృందాలను సంప్రదించాలని ఎస్ పి అఖిల్ మహాజన్ సూచించారు. షీ టీం బృందాలను సంప్రదించడానికి 24 గంటలు పని చేసేలా ఒక మొబైల్ నెంబర్ 8712659953 ను ఏర్పాటుచేశామన్నారు. జిల్లాలో గత నెలల్లో 34 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఫిర్యాదులు అందిన వాటిలో 3 కేసులు, మావల పీఎస్లో ఒక (అఫ్.ఐ.ఆర్ ))నమోదు చేసినట్లు చెప్పారు.



# ధర్మం కోసం చేస్తున్న రథయాత్ర ను అందరం కలిసి విజయవంతం చేద్దాం

## - ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు అగ్గిమల్ల గణేష్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి- ఏప్రిల్ 02 :- రాష్ట్రంలో బీసీ,ఎస్సి, ఎస్టీ మైనార్టీ,అగ్రవర్ణ పేదల రాజ్య స్థాపనకై డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టే 1 లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గి మల్ల గణేష్ అన్నారు. బుధవారం తలమడు గు మండలంలోని పలుగ్రామాల్లో పర్యటించారు. అనంతరం మండల కేంద్రంలో కర పాత్రలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14 ఆదిలాబాద్ డైట్ మైదానంలో బహిరంగ సభ ఉంటుంది. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అగ్రకులాల పేదలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో 90 శాతం గల యస్సి బీసీ ఎస్టీ పిడిత ప్రజల రాజ్యాధికారం కోసం ప్రజలను చైతన్య పరుస్తూ తమ సొంత కళ్ల పై తమ రాజ్యం సాదించుకోవడానికే ఈ మా భూమి రథయాత్ర ను డియస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ ప్రారంభించడం జరుగుతుంది అని జనాభా ప్రతిపదికన న్యాయం చెయ్యకుండా ప్రజలను మోసం చేస్తున్న ఈ పార్టీలను ప్రజల ముందు ఎండగట్టెందుకే ఈ రథయాత్ర అని మహనీయులు కలలు కన్న రాజ్యం సాధించుకొనుటకు అన్ని సబ్బండా వర్గాల ప్రజలు భాగస్వామ్యం అయ్యి కలసి మా భూమి రథయాత్ర విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ధర్మ సమాజ పార్టీ తలమడుగు మండల అధ్యక్షులు నవీన్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి గంగన్న, శ్రీనివాస్, విను కుమార్, గోవర్ధన్, మధుకర్, వినీల్, తదితరులు పాల్గొన్నారు



# మిత్రుని కూతురు వివాహానికి అర్థిక సహాయం

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2 దండేపల్లి దండేపల్లి ఉన్నత పాఠశాలలో2001-2002 లో పదవ తరగతి చదివిన బాబులాల్ కూతురు వివాహానికి అతనితో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు అతని స్వగ్రామమైన లింగాపూర్ మండలం దాంపూర్ లో రూ.50 వేల అర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ తమతో చదువుకున్న మిత్రుని కూతురు వివాహానికి తమకు తోచిన విధంగా సహాయం చేయాలని సంకల్పంతో ఈ అర్థిక సహాయం అందించినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టేకుమట్ల రత్నాకర్, మూల కమలాకర్, ఏంబడి వెంకటేష్, ముల్కల మురళీ, మోటపలుకులు నాగేష్, బచ్చల సుభాష్ , సింగతిసుమన్, రమేష్ గౌడ్, స్వామి దాస్, మహేందర్ సురేష్ పాల్గొన్నారు.,,



# మందమర్రి నాలుగో వార్డులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

మందమర్రి టౌన్ ఏప్రిల్ 02 (తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్న పథకాన్ని ఈనెల 1 వ తేదీన ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవం ప్రజలందరికీ సంతోషకరం విషయం గా భావించి చెన్నూరు నియోజకవర్గం మందమరి పట్టణం 4 వార్డు (ప్రణీత కాలనీ) లో రేషన్ షాపు వద్ద సన్నబియ్యం కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రజలకి సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సుతుకు సుదర్శన్, మాయ తిరుపతి యాదవ్ రావడం జరిగింది ఈ విషయం మీద ప్రజలు తమ భావాన్ని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి కి మరియు చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి వారి సంతోషాన్ని వ్యక్తం చేసి కొనడానికి కూడా సరిగ్గా డబ్బులు సరిపోని కాలంలో సన్న బియ్యం అందించడం ద్వారా వారికి ప్రభుత్వం ప్రజల పట్ల చూపిస్తున్నటువంటి అభిమానాన్ని వారు సంతోషపడుతున్నామని వారి మాటల్లో చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓరగంటి సురేందర్, భీమవరపు సదానందం, బోయిని రాజిరెడ్డి, బుల్లి శెట్టి రాజయ్య, మంచి పట్ల రమణ, మహిళా కార్యకర్తలు ఫాతిమా బేగం, ఇందు, రజిత నాయక్ ఇతరులు కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.





# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2 దండేపల్లి దండేపల్లి మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి పురస్కరించుకొని బడుగు,బలహీనవర్గాలను ఏకంచేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో,ఆయుధసంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి,బడుగు బలహీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి వేడుకలను దండేపల్లి మండల గౌడ సంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి గౌడ సంఘం మండల అధ్యక్షుడు బండి రవి గౌడ్ పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు పుల్ల లక్ష్మీ నారాయణ గౌడ్, ఉపాధ్యక్షుడు పోడేటి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బోమ్మగోని రమేష్ గౌడ్, దండేపల్లి గ్రామ అధ్యక్షుడు తాళ్ళ కుమారస్వామి గౌడ్, గౌరవ సలహాదారుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మాజీ సర్పంచ్ గాజుల లక్ష్మీ నారాయణ గౌడ్, నాయకులు గాజుల సత్యగౌడ్,తిరుపతి గౌడ్, చంద్రగౌడ్,మల్లగౌడ్ పాల్గొన్నారు.

# బిజెపి నాయకులను హౌస్ అరెస్ట్,..






శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 2,హైదరాబాద్ , గచ్చిబౌలి లోని 400 ఎకరాల %ఎజఖ% భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టడంతో, నేడు ఆ ప్రాంతాన్ని సందర్శించదానికి వెళ్లనున్న బిజెపి రాష్ట్ర నాయకులు , శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు,అరెస్టుపై తీవ్రంగా ఖండిస్తూ బీజేపీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి , కాంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ రవి కుమార్ యాదవ్ , రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ శ్రీనివాస్ రెడ్డి ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి మరియు శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ నాయకులతో కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వ , సీఎం రేవంత్ రెడ్డి %ఎజఖ% లోని 400 ఎకరాలను తిరిగి యూనివర్సిటీ కి ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు పోరెడ్డి బుచ్చిరెడ్డి , మారం వెంకట్ , ఆళ్ళ వరప్రసాద్ , చందానగర్డివిజన్ బీజేపీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి , హాఫీజ్ పెట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ,బీజేపీ నాయకులు మల్లేష్ గౌడ్ , నవీన్ రెడ్డి , అచ్యుత్ రెడ్డి , శ్రీనివాస్ యాదవ్ , తిలక్ , కిరణ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.